25-3Pg1exHMNWJQE.qxd:25-3Pg1exHMNWJQE.qxd 25/03/26 11:51 PM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అనంతపురం

fb.com/vaartha Digital

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-3-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 53 పేజీలు: 08+4 వెల: 6.50

కాలుష్య దేశాల్లో పాక్ -1
ఆరో స్థానంలో భారత్ 5లో

50 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వు ఇంధనం సిద్ధం: ప్రధాని

యుద్ధ విరమణకు పాక్ ఆర్మీ చీఫ్ మధ్యవర్తిత్వం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇతర ఉన్నతాధికారులతో మునీర్ చర్చలు

అమెరికా నిలిపివేసినా మేం దాడులు ఆపం: ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

యుద్ధ చట్టాలను ఉల్లంఘించిన ఇరాన్: హ్యూమన్ రైట్స్ వాచ్

5

# హార్ముజ్‌ను తక్షణమే తెరవాలి..

## యుద్ధానికి భారత్ వ్యతిరేకం

### శాంతియుత చర్చలతోనే పరిష్కారం

మూడు దేశాలు చర్చల ద్వారానే విభేదాలు పరిష్కరించుకోవాలి

ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ



**న్యూఢిల్లీ, మార్చి 24:** పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలిబ్రేక్ పడిన తర్వాత తొలిసారిగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని మోడీతో టెలిఫోన్‌లో >>2



## మతం మారితే ఎస్సీ హోదా కట్

రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవు..

సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ఎపి హైకోర్టు తీర్పునకు సమర్థన

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన వారు క్రైస్తవం, ఇస్లాం వంటి ఇతర మతాల్లోకి మారితే, వారికి రాజ్యాంగబద్ధంగా లభించే కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని సుప్రీంకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన వారి ఎస్సీ హోదాకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో పలు విషయాలు ప్రస్తావించింది. క్రిస్టియన్ మతంలోకి మారాక ఎస్సీ హోదా ఉండదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాల్లోకి మారితే ఎస్సీ హోదా వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఈ వ్యవహా >>2

# ఇంటింటికి సురక్షిత నీరు

హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా ప్రతిపల్లెకు, ప్రతి ఇంటికి పరిశుభ్రజలం

డ్వాక్రా సభ్యులకు నీటి నాణ్యత పరీక్ష బాధ్యత

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మధ్య కుదిరిన ఎంఒయు, కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటిని నిరంతరాయంగా అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ 2.0కింద 2028నాటికి రాష్ట్రంలోని ప్రతిఇంటికీ తాగునీటి కుళాయి లక్ష్యాన్ని సాకారం చేస్తామని ఆయన వెల్లడించారు. మంగళవారం జల్‌జీవన్ మిషన్ 2.0పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఢిల్లీలో కుదిరిన ఎంఒయు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థ ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించి 2025 సెప్టెంబర్‌లోనే సమగ్ర విధానాన్ని ప్రకటించినట్టు గుర్తు చేశారు. తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ బాధ్యతను పంచాయతీలకు అప్పగించామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జల్ జీవన్ మిషన్ అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. జల్ జీవన్ మిషన్ 2028 వరకు కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి కేంద్రం సహకరించాలని ఈ సందర్భంగా సీఆర్ పాటిల్‌ను సీఎం కోరారు.అందుకు ఆయన సుముఖతను వ్యక్తం చేసారు.వర్చువల్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమం మొదటి దశలో 16 కోట్ల మంది గృహాలకు కుళాయిలు ఇవ్వడం అభినందనీయమన్నారు.ప్రాజెక్టులో జరిగిన కొన్ని లోపాలను సవరించి నిర్వహణ చేపడుతున్నారంటే సంతోషమన్నారు. మరో 3కోట్ల ఇళ్లకు సురక్షితమైన మంచి నీటిని అందించాల్సి ఉంది. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు డ్వాక్రా మహిళల సేవల్ని వినియోగించుకోవాలనుకుంటున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా వివిధ ప్రాంతాల్లో 9కోట్ల మంది మహిళలకు దూరం నుంచి నీరు తెచ్చుకునే కష్టాలు తప్పుతాయన్నారు.జేజెఎం 2.0 ద్వారా ఏపీలో ప్రతీ ఇంటికి కుళాయి అనే లక్ష్యం నెరవేరుతుందని ఆశిస్తున్నానన్నారు.ఈ విషయంలో కేంద్ర సహకారం మరువలేనిదన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే ప్రతీ ఇంటికీ సురక్షిత మంచి నీరు చేరటం ముఖ్యంఅన్నారు.సాగు కోసం కూడా రైతులకు >>2



మంగళవారం న్యూఢిల్లీలో జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఎంఒయు కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు



## జూన్‌లోగా 'వెలిగొండ' పనులు పూర్తి

మంత్రి నిమ్మల

**విజయవాడ, మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత కీలకమైన ఇరిగేషన్ రంగానికి సంబంధించి పనులు శరవేగంతో పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు అందివ్వాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోందని జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. అందులో భాగంగానే ప్రతి పనికి, ప్రతి ప్రాజెక్టుకి గడువు నిర్దేశించుకున్నా మన్నారు. ఆలోపు పనులు పూర్తి చేయాలని లక్ష్యాలు విధించామన్నారు. ఇందుకు సర్వహంగులు ఒడ్డుతున్నామన్నారు. ఇదే విషయాన్ని ప్రజలకు కూడా పదే,పదే చెబుతున్నామని ఆయన చెప్పారు. అయితే ఆచరించాల్సిన అధికార యంత్రాంగం, మంగళవారం >>2



మంగళవారం డిజిపి సహా పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమైన సిఎం చంద్రబాబు

## అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చండి

ప్రమాద ఘటనలు, కుట్ర కోణంపై తక్షణమే నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాయపూడి వద్ద అగ్ని ప్రమాద ఘటనపై ఆయన అసహనం వ్యక్తం చేసారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలు నిజంగా ప్రమాదాలా, లేక దాని వెనుక కుట్ర కోణం ఉందా అనేది వెలికి తీయాలని సిఎం వ్యాఖ్యానించారు. వరుస ఘటనలు, అవి జరుగుతున్న తీరు చూస్తుంటే కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందన్నారు. ఆ దిశగా మరింత లోతుగా అన్నికోణాల్లోనూ విచారణ జరపాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు, ఇప్పుడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని కుట్రకోణం ఉందా అనే విషయం కూడా విశ్లేషించి వాస్తవాలు బయటకు తీయాలన్నారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద నిర్మాణ సంస్థకు >>2

# రాష్ట్రంలో 150 ఆయుష్ కేంద్రాలు

రెండు నెలల్లో ప్రారంభానికి సిద్ధం

కూటమి ప్రభుత్వ చొరవతో ప్రాచీన వైద్య విధానం: మంత్రి సత్యకుమార్



**విజయవాడ.మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పూర్తిగా నిరక్ష్యానికి గురైన భారతీయ ప్రాచీన వైద్య సేవల్ని ప్రజలకు చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో అందులో భాగంగానే 150 ఆయుష్ ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను ప్రారంభించామని వివరించారు. రూ.44 కోట్లతో చేపట్టే ఈ భవనాల నిర్మాణాలు, ఆధునీకీకరణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. రెండు నెలల్లోగా పూర్తి చేసి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయుష్ (ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి) చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా ఒకేసారి భారీ ఎత్తున మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఉపక్రమించింది. నేషనల్ ఆయుష్ మిషన్ (వితిలీ) 202526 వార్షిక ప్రణాళికలో భాగంగా మొత్తం 150 ఆయుష్ కేంద్రాల నూతన భవన నిర్మాణాలు మరియు ఆధునీకీకరణ పనులకు ఆయుష్ శాఖ నిధులు మంజూరు చేసింది. కొన్ని ఆయుష్ ఆరోగ్య కేంద్రాలు శిధిలావస్థకు చేరుకోగా, మరి కొన్ని అరకొర సౌకర్యాలతో ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయి. ప్రాచీన వైద్య విధానాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిరక్ష్యం చేయడంతో ఈ దుస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఆయుష్ వైద్యశాలల రూపురేఖలు మారనున్నాయి. ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణాలు, ఆధునీకీకరణ పనులు జరుగుతున్నాయి. 90 ఆయుష్ కేంద్రాలకు ఆధునీకీకరణ పనులు చేపట్టగా, 60 ప్రభుత్వాసుపత్రుల్లో నూతనంగా ఆయుష్ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పిహెచ్‌సిలు)26, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో(సిహెచ్‌సిలు) 26, జిల్లా ఆసుపత్రుల్లో 8 ఆయుష్ ఆరోగ్యకేంద్రాల్ని నూతనంగా నిర్మిస్తున్నారు. 50శాతం మేర పనులు పూర్తి కాగా రెండు నెలల్లోగా మిగతా >>2

## విద్యుత్ సంస్థల రుణాలు తీరేలా ప్రణాళిక

ఆవిష్కరణల కోసం ఇంక్యుబేషన్ ఫండ్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గించే అంశంపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇప్పటికే ఈ దిశగా చేపడుతున్న చర్యలను మరింత ముమ్మరం చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టే విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్ కు రూ. 4కు తగ్గించటంతో పాటు ప్రజలపై భారం వేయకుండా విద్యుత్ సంస్థల రుణాలు తీర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో జరిగిన విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం కీలక సూచనలు చేశారు. 2028-29 నాటికి విద్యుత్ కొనుగోళ్ల ఖర్చును తగ్గించేందుకు చేపట్టిన ప్రణాళికలను విద్యుత్ శాఖ అధికారులు సీఎం చంద్రబాబు ముందుంచారు. విద్యుత్ రంగంలోని వివిధ విభాగాల ద్వారా సంస్కరణలు చేపడితే మొత్తంగా యూనిట్ కు రూ.1.32 చొప్పున విద్యుత్ కొనుగోలు భారాన్ని తగ్గించవచ్చని సీఎంకు వివరించారు. 202829 నాటికి యూనిట్ కొనుగోలు ధరను రూ.4.10కు తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. రూ.4కు ఈ కొనుగోలు ధరను తగ్గించేలా చూడాలని సీఎం ఆదేశించారు. నూతన టెక్నాలజీని, ఇన్నోవేషన్లను వినియోగించుకుని విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. విద్యుత్ సంస్థల సమర్థ నిర్వహణతో 202526 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.339 కోట్ల మేర ఆదా చేశామని, ఈ తరహా పొదుపు చర్యలను మరింతగా తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి >>2



## కృష్ణపై మరో భారీ బ్రిడ్జి

అమరావతికి రైలు మార్గంలో ముందడుగు

రూ.565.83 కోట్లతో నిర్మాణం

**రాజంపేట, మార్చి24 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి రైల్వే కనెక్టివిటీ ప్రాజెక్టులో అతిముఖ్యమైన పనుల నిర్మాణానికి ముందడుగు పడింది. ఎర్రుపాలెంనుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు నిర్మించే కొత్త రైలుమార్గంలో కృష్ణానదిపై >>2

# ఆర్డీటి రెన్యువల్ ఘనత మంత్రి లోకేష్‌దే



సంస్థ విదేశీ నిధుల సమీకరణ గతంలో నిలిపేసిన కేంద్రం

లోకేష్ దృష్టికి తీసుకెళ్లగానే సమస్యకు పరిష్కారమైందంటూ హర్షం

ఆర్డీటి భూములపై గతంలో వైసిపి కన్ను

గత ప్రభుత్వ కుట్రపై ఆనాడే ఉద్యమించిన టిడిపి : మంత్రి సవిత

**సచివాలయం,మార్చి 24,ప్రభాతవార్త :** అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఏ)ను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించడంపై రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు.ఈ ఘనత ముమ్మాటికి సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ దే నని కొనియాడారు.వారికి రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఆర్డీటీ భూములు కొట్టేయాలని చూస్తే,ఆనాటి ప్రతిపక్షంలో ఉన్న తాము ఆ సంస్థకు అండగా నిలిచా మన్నారు. ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఏను కేంద్రం నిలిపివేసిన జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ కేంద్రాన్ని ఒప్పించి కూటమి ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఏను పునరుద్దరించిందన్నారు.మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రాయలసీమ గడ్డపై >>2

## లిక్కర్ కేసు అనిల్ చోక్రాకు బెయిల్

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంచలన సృష్టించిన లిక్కరు స్కామ్‌లో కీలక నిందితుల్లో ఒకడైన అనిల్ చోక్రాకు బెయిల్ లభించింది.ఈ కేసులో చోక్రాకు విజయవాడ ఏసీబీ కోర్టు షరతుల కూడిన బెయిల్ మంజూరు చేసింది.చోక్రా ప్రస్తుతం సబ్‌జైలు రిమాండ్‌లో ఉన్నారు. గతంలో అతని పలు మార్లు ఈ కేసులో బెయిల్‌కు ప్రయత్నించి విఫల మయ్యాడు.అనిల్ చోక్రాను వెంటనే జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

25-3Pg2exHMNWJQE.qxd:25-3Pg2exHMNWJQE.qxd 25/03/26 11:54 PM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో పోలింగ్ జరిగే రాష్ట్రాల డిజిపి, చీఫ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించిన సిఇసి జ్ఞానేష్‌కుమార్, ఇతర సభ్యులు

## విద్యుత్ సంస్థల రుణాలు తీరేలా ప్రణాళిక

>> చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను తెచ్చాం. దీని ఫలితాలు ప్రజలకు అందుతున్నాయి. ప్రజలకు మేలు చేయడానికి రిస్క్ తీసుకుని మరీ విద్యుత్ సంస్కరణలు అమలు చేశాం. ఎనర్జీ ఆడిటింగ్ అనే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే దేశంలో తొలిసారిగా చేపట్టాం. ఇప్పుడు విద్యుత్ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పడుతున్నాయి. రాబోయే రోజుల్లో ఎనర్జీ రంగం గేమ్ ఛేంజర్ కానుంది. తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తి వంటి అంశాలపై ప్రపంచ దేశాలు మొగ్గు చూపుతున్నాయి. వీటిని రాష్ట్ర ప్రభుత్వం అందిపుచ్చుకుంది కాబట్టే కీలకమైన పరిశ్రమలు ఏపీకి వచ్చాయి. గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలి. వ్యవసాయ పంపు సెట్లకు పీఎం కుసుమ్ పథకం వినియోగించుకునేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. సోలార్ విద్యుత్ ఉత్పత్తి విషయంలో దక్షి ణ భారత దేశంలో ఏపీనే ముందు వరుసలో ఉంది. దేశంలోనే మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. వీటితో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం వంటి వాటిని ఇంటిగ్రేట్ చేసుకోవాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయండి:** ఎనర్జీ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండండి. ఇతర దేశాల్లో విద్యుత్ రంగంలో జరుగుతున్న పరిణామాల్ని అధ్యయనం చేయండి. టెక్నాలజీని అందిపుచ్చుకునేలా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. విద్యుత్ రంగంలోని టెక్నాలజీలను.. ఇన్నోవేషన్లను ప్రోత్సహించేలా ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలి. విద్యుత్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించాలి. మంచి ఆలోచనలతో వచ్చే స్టార్టప్ కంపెనీలకు అవసరమైన మేరకు మార్జిన్ మనీ సమకూర్చేలా విద్యుత్ సంస్థలు చర్యలు తీసుకోవాలి. దీని కోసం ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ ఫండ్ ఏర్పాటు చేసి స్టార్టప్ కంపెనీలకు ఆర్థికంగా చేయూత అందించాలి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే విద్యుత్ రంగంలో ఏపీ చాలా ముందుంది. ఇతర రాష్ట్రాలకు సంస్థలకు కన్సల్టెన్సీ సేవలు అందించేలా ఏపీ విద్యుత్ సంస్థలు ఎదగాలి. విద్యుత్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. విద్యుత్ సంస్థలకు అప్పులు పెను భారంగా మారాయి. ఛార్జీలు పెంచకుండా...విద్యుత్ సంస్థలకు ఉన్న అప్పులను తీర్చేలా ప్రణాళికలు రూపొందించండి. భూగర్భజలాలు పెంచుకుని విద్యుత్ ఆదా చేస్తున్నాం. ఇప్పటికే ట్రూ అప్ భారాన్ని ప్రజలపై వేయకుండా చర్యలు తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీల్లో 13 పైసల మేర ట్రూడౌన్ చేశాం. కొనుగోలు భారాన్ని కూడా తగ్గించగలిగితే.. ప్రజలకు మరింత మేలు చేయవచ్చు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైసిపి ఉద్యమం వల్లే ఆర్డిటీకి అనుమతి: జగన్

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి ప్రజా సంఘాల ఆధ్వర్యాన ప్రజలు ఉద్యమం చేయబట్టే ఆర్‌డిటికి అనుమతి వచ్చిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ పేర్కొన్నారు. దీనికి ప్రధాని మోడీ, అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, పర్యావరణం, సామాజికాభివృద్ధిలో ఆర్‌డిటి సేవలు కొనసాగించడం ద్వారా పేదల అభ్యున్నతికి ఈ అనుమతులు మేలు చేస్తాయని తెలిపారు. అయితే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడటం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు. నిజంగా ఆయన కృషి చేసి ఉంటే 2025 ఏప్రిల్ 21న నిలిచిపోయిన అనుమతుల రెన్యువల్‌కు ఏడాదికాలం ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. ఆర్‌డిటికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ పెద్దఎత్తున ఉద్యమించామని వైసిపి నేత,మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ అన్నారు. రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో వైసిపి ఆధ్వర్యాన పెద్దయెత్తున ఆందోళనలు చేపట్టామని మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎంపి తలారి రంగయ్య తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. బైక్‌ర్యాలీలు, నిరసనలు, పోస్టుకార్డుల ఉద్యమంతో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అనుమతులు తేవడానికి ఏడాది కాలం ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. ఎంపిలతో కలిసి ఈ నెల 16న ఆర్‌డిటిపై కేంద్రమంత్రి అమిత్‌షాకు వినతిపత్రం ఇచ్చామని, దీనివల్ల ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించారని వారు తెలిపారు.

## గ్రామీణాభివృద్ధి ట్రస్టుకు తొలగిన అడ్డంకులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లోని వేలాది పల్లెలో గ్రామీణాభివృద్ధి ట్రస్టు (ఆర్డీటీ) పేదలకు వివిధ రకాల సేవలు అందిస్తోందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి వస్తున్న నిధులను నిలిపివేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయంతో ఈ సంస్థ సేవలకు అంతరాయం కలిగిందని ప్రస్తావించారు. పేదల కోసం అద్భుతమైన సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధుల అంశంలో ఉన్న సమస్య పరిష్కరించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలను వివరించి, ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేయగా ఆయన చూపిన ప్రత్యేక చొరవతో నేడు అడ్డంకులు తొలగిపోయాయని తెలిపారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద నిధుల సేకరణకు ఆర్డీటీని కేంద్రం అనుమతించడం ద్వారా నిధుల రాకకు మార్గం సుగమం అయ్యిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతున్న లక్షలాది మంది పేద ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చేశారు. ఆపై చివరకు ఆర్డీటీ మతమార్పిడిలకు పాల్పడలేదని కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రజాప్రతినిధులు చెప్పడంతో సమస్య సమసిపోయింది.

## హార్ముజ్‌ను తక్షణమే తెరవాలి

>> సంభాషించారు. హార్ముజ్ జలసంధిని తెరవాల్సిన అనివార్య అత్యవసర పరిస్థితి అలుముకుందని, ప్రపంచదేశాలకునిరాఘాటంగా రవాణాకు హార్ముజ్ జలసంధిని తక్షణమే తెరిపించాల్సిన అవసరం ఎంతో ఉందని ఇరు పురునేతలు అభిప్రాయపడ్డారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సంభాషణలో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపైనే సింహభాగం చర్చ జరిగింది. ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం మొదలయిన తర్వాత తొలిసారిగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంభాషణ జరిగింది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత, ఇంధన భద్రత కీలక అంశాలుగా చర్చలు జరిగినట్టు మోదీ తన సోషల్‌మీడియాలో ట్వీట్ చేసే. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియోగోర్ సైతం ట్రంప్ తరఫున ట్వీట్ చేసారు. భారత్ ఎల్లవేళలా ఉద్రిక్తతలు తగ్గించి శాంతి నెలకొల్పాలన్న లక్ష్యానికి మద్దతిస్తుందని, అలాగే హార్ముజ్ జలసంధిని తిరిగి పునరుద్ధరించాలనే కోరుకుంటున్నట్టు మోదీ ట్వీట్‌లో వెల్లడించారు. అంతేకాకుండాప్రపంచదేశాలకు హార్ముజ్‌ను తెరువవేయాల్సిన అవసరం ఉందన్నారు. మధ్య ప్రాచ్య దేశాలనుంచి గ్యాస్,చమురు కొనుగోళ్లలో అత్యధికశాతం కొంటున్న భారత్ ఇప్పుడు ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ వారిమధ్య కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఏర్పడింది. భారత్ ఎప్పుడూ శాంతిమార్గాన్ని అనుసరిస్తుందని, యుద్ధం మానవాళి ప్రయోజనాలకు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని ప్రధానిమోడీ స్పష్టం చేసారు. మూడుదేశాలు చర్చలద్వారానే విభేదాలు పరిష్కరించుకోవాలని, ఆదిశగానే ముందుకువెళ్లాలని ట్రంప్‌నకు ప్రధానిసూచించినట్లు సమాచారం. యుద్ధానికి బ్రేక్‌ప్రకటించిన సమయానికి ముందే హార్ముజ్‌జలసంధిని తెరవకపోతే తాము ఇరాన్‌లోని అన్ని విద్యుత్‌కేంద్రాలను ధ్వంసంచేస్తామని 48 గంటల్లోపు తెరవాలని గడువు విధించిన సంగతి తెలిసిందే. ప్రపంచ దేశాల చమురుసరఫరాకు అత్యంత కీలకంగా పనిచేస్తోంది హార్ముజ్ జలసంధి మాత్రమేనని ఇరువురునేతలు అభిప్రాయపడ్డారు. పర్షియన్ గల్ఫ్, గల్ఫ్‌ఆఫ్ ఒమన్ లమధ్య అత్యంతకీలకమైన హార్ముజ్‌జలసంధి తక్షణమే తెరవాల్సిన అవసరం ఉందని ఇరువురునేతలు పేర్కొన్నారు. ముందురోజే ప్రధానిమోదీ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ఫోన్‌లో చర్చలుజరిపారు. అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని, సంక్షిప్త మౌలికవసరాలను కాపాడుకోవాలని సూచించారు. ఈద్, నౌరజ్ శుభ కాంక్షలు తెలిపిన తర్వాత పశ్చిమాసియాలో శాంతి సుస్థిరత, సామరస్య వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు. మధ్యప్రాచ్యంలో కీలక వనరులపై దాడులుచేయడాన్ని కూడా మోదీ ఖండించారు. ఇరాన్‌తో చర్చలకు ఇస్లామాబాద్ వేదిక అవుతోందని, పాక్ ఆర్మీఛీఫ్ ఆసిమ్‌మునీర్ మధ్యవర్తిత్వంతో ఇరాన్‌సమస్యకు పరిష్కారం లభించనున్నదన్న వార్తలు వెలువడిన నేపథ్యంలో ట్రంప్ మోదీలమధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణ అంతర్జాతీయంగా చర్చనీయాంశం అయింది. అయితే ఎలాంటి చర్చలు లేవని, బెదిరింపులు మా దేశాన్ని అంగీకరించేలా యుద్ధవిరమణ సాధ్యం అవు తుందని ఇరాన్ స్పష్టంచేసింది. భవిష్యత్తులో దాడులుచేయ కూడదని, ప్రస్తుత యుద్ధంలో జరిగిననష్టానికి పరిహారం చెల్లించాలన్న ప్రధాన షరతులు విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్, మోడీలమధ్య జరిగిన టెలిఫోన్ సం భాషణ ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఆర్డీటి రెన్యువల్ ఘనత మంత్రి లోకేష్‌దే

>> సేవఅనే పదానికి ఆర్డీటి మారుపేరుగా నిలిచిందన్నారు. 60ఏళ్ళ నుంచి ఆ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు,బలహీల వర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తూ,సామాజిక సేవలు అందిస్తుందన్నారు. స్పెయిన్ నుంచి వచ్చిన విన్సెంట్ ఫెర్రర్, ఆన్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారన్నారు. ఆర్డీటి సంస్థను స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. ఇళ్ళులేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారని, మరికొందరు పేదలకు వ్యవసాయం కోసం భూములిచ్చారని, ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ అస్పత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌లో వెళ్ళాల్సిన అవసరం తప్పిందన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్డీటీ వంటి సేవా సంస్థలు కూడా రాజకీయ కక్షతో వేధించిందని మంత్రి సవిత మండిపడ్డారు. దీంతో ఎందరో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇదే సమయంలో ఆర్డీటీ నిధుల సమీకరణలో కీలకమైన విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్)ను కేంద్రం నిలిపేసిందన్నారు. ఇదే విషయమై తనతోపాటు టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు..సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షాను ఒప్పించి, ఆర్డీటి సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ పునరుద్దరించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ ఘనత ముమ్మాటికి మంత్రి నారా లోకేష్ దేనని మంత్రి సవిత కొనియాడారు.

ఆర్డీటీ సంస్థ భూములను సైతం కొట్టేయడానికి ఆనాటి వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని మంత్రి సవిత మండిపడ్డారు. అనంతపురం నగర శివార్లలోని రుద్రంపేట సర్వే నం 106లో ఉన్న 4.20ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని గత ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంగా ఉన్న తమ పార్టీ తీవ్రస్థాయిలో ఉద్యమించిందన్నారు. అదే సమయంలో ఆ భూములపై ఆర్డీటి కూడా కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకుందన్నారు. మంత్రి నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో ఆనాటి వైసీపీ ప్రభుత్వ అన్యాయాన్ని స్వయంగా చూశారన్నారు. ఆ నాడే ఆయన మాటిచ్చారని, కూటమి ప్రభుత్వం రాగానే ఆర్డీటీ ఆస్తులను కాపాడతామని, సంస్థ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఆర్డీటీ సంస్థ విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఏ)ను పునరుద్ధరణకు కృషి చేశారన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజల తరుపున సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.


మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి పాటిల్ సమక్షంలో జేజేఎం 2.0పై కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున అధికారులు ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

## ఎపికి మంచినీటి సమస్య లేకుండా
# కేంద్రం నుంచి పూర్తి సహకారం
### జల్‌జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంచినీటి సమస్య లేకుండా కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తెలిపారు. జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. దిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఒప్పందంపై సంతకాలు చేసారు.

పల్లెల్లో ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో జేజేఎం 2.0 ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ ద్వారా సీఎం చంద్రబాబు, వర్చువల్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. 2028 డిసెంబర్ నాటికి "హర్ ఘర్ జల్ సాకారం చేసేలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఎంఓయూ చేసుకున్నాయి. జేజేఎంను 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర నిర్ణయం తీసుకుంది. సేవల అందజేత, ప్రజల భాగస్వామ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. జల్ జీవన్ మిషన్ కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతీ ఇంటికి సురక్షిత, స్థిరమైన తాగు నీటిని అందించాలనేది తమ లక్ష్యమని సీఎం చెప్పారు. ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటని, పవన్ కల్యాణ్ కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు.

## అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చండి

>> చెందిన పైపులు గత రాత్రి దగ్ధం అయిన ఘటనపై సచివాలయంలోని తన చాంబర్‌లో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ కుమార్ లడ్హాలతో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమద ఘటన గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏ సమయంలో ప్రమాదం జరిగింది, ఎన్నింటికి అగ్నిప్రమాదంపై ఫైరింజన్‌కు కాల్ వచ్చింది అనే విషయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ప్రమాద స్థలంలో అంత త్వరగా మంటలు వ్యాపించడానికి కారణాలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ద్వారా ఘటనకు కారణాలను కనిపెట్టాలని సిఎం సూచించారు.

సిసి కెమేరాలు పెట్టాలి.. పెట్రోలింగ్ పెంచాలి: రాజధానిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కోట్ల విలువైన సామగ్రి రాజధాని ప్రాంతంలో నిల్వచేసి పెట్టారు. పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో జరుగుతున్న ఘటన వల్ల అనవసరమైన అడ్డంకులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజధాని ప్రాంతంలో, పనులు జరుగతున్న దగ్గర అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలి. ప్రతి నిర్మాణ సంస్థ తమ సామగ్రి నిల్వ చేసుకునే యార్డులో సిసి కెమేరాలు తప్పక ఏర్పాటు చేయాలి. అదే విధంగా సామగ్రి నిల్వ కేంద్రాల వద్ద వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. డ్రోన్ కెమేరాలు ద్వారా ఆయా ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలి. తమ సామగ్రి ఉన్న యార్డుల వద్ద తగిన భద్రత ఏర్పాటు చేసుకోవడంతో పాటు, భద్రతా చర్యలు చేపట్టడంపై కూడా నిర్మాణ సంస్థలు దృష్టి పెట్టాలి. అలాగే అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలి. వారి రాకపోకలను కూడా గమనించాలి. అనుమానితులు ఉంటే ప్రశ్నించాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. వరుస ఘటనలో అలజడి సృష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నట్టు తేలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

## రాష్ట్రంలో 150 ఆయుష్ కేంద్రాలు

>> పనులు పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటు లోకి తీసుకొస్తారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ మార్గదర్శకాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల బ్రాండింగ్ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలతో భవనాల్ని నిర్మిస్తున్నారు. ఆధునీకీ కరణ పనులు, నూతన భవన నిర్మాణాలు అందు బాటులోకొస్తే పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటవుతాయి. మెడికల్ ఆఫీసర్‌కు ఒక రూము, ఫార్మసీకి ఒక రూము, రిసెప్షన్ కు ఒక రూము, టాయిలెట్స్ వంటి సౌకర్యాల్ని కల్పిస్తున్నారు. జిల్లా ఆసుపత్రుల ప్రాంగణాల్లో నిర్మించే ఒక్కో ఆయుష్ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ. 50 లక్షలు చొప్పున వెచ్చిస్తారు. ఏలూరు, మచిలీపట్నం, ఒంగోలు, చిత్తూరు, కడప, కర్నూలు, నంద్యాల జిల్లా ఆసుపత్రుల్లో నూతనంగా ఆయుష్ ఆరోగ్య కేంద్రాల్ని నిర్మిస్తున్నారని మంత్రి తన ప్రకటనలో వివరించారు.

## కృష్ణపై మరో భారీ బ్రిడ్జి

>> 565.23కోట్ల అంచనా వ్యయంతో భారీ వంతెనతో పాటు ఇతర పనులు చేపట్టేందుకు కేంద్ర రైల్వే బోర్డు పచ్చ జెండా ఊపింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే నిర్మాణం విభాగం మంగళవారం ఈ పనులు చేపట్టేందుకు టెండర్ నోటిఫికేషన్ ప్రకటించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అమరావతి రైల్వే ప్రాజెక్టుకు 2245కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 57 కిలోమీటర్ల ఈ నూతన రైల్వేలైన్ లో మొదట కృష్ణా నదిపై ఈపీసీ పద్ధతిలో బ్రిడ్జి నెంబర్ 57ను 5361.0మీటర్ల పరిమాణంలో స్పాన్ నిర్మిస్తారు. నిర్మాణంలో భాగంగా వెల్ ఫౌండేషన్, సూపర్ స్ట్రక్చర్ ట్రైప్ నిర్మిస్తారు. స్టేషన్ భవనం కూడా నిర్మిస్తారు. చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కుక్యాంప్ ఆఫీస్‌కొత్తపల్లి వద్ద చేపడతారు. ఎర్రుపాలెం నుండి 1033 మీటర్లు, 533 మీటర్లు నంబూరు వరకు ఎర్త్ వర్క్ కూడా చేప డతారు. ఎరుపాలెం నంబూరు మధ్య అమరావతి మీదుగా చేపట్టే ఈ పనుల్లో భాగంగా అమరావతి పరిటాల రైల్వే స్టేషన్ల మధ్య కొత్త బ్రాడ్‌గేజ్‌లైన్ మార్గంలో మైనర్, మేజర్ బ్రిడ్జిల నిర్మాణం పనులను కూడా గుంటూరు డివిజన్లో చేపడతారని దక్షిణమధ్య రైల్వే నిర్మాణ విభాగం పేర్కొంది. 565.83 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ పనులను 33నెలల్లో పూర్తిచేయాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. కేంద్ర రైల్వేబోర్డునుంచి ఈ నెల 10న క్లియరెన్స్ లభించింది. టెండర్ ప్రక్రియ రెండునెలల పాటు చేపడుతోంది. టెండర్లను మే 15న తెరిచి గుత్తేదారును ఖరారు చేస్తారు.

## జూన్‌లోగా 'వెలిగొండ' పనులు పూర్తి

>> ఆయన వెలిగొండ ప్రాజెక్ట్, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై ఇరిగేషన్ శాఖ అధికారులతో, ఏజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్ లైనింగ్ పనుల విషయంలో టైం షెడ్యూల్ కి అనుగుణంగా పనులు జరగకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతివారం సమీక్ష జరుపుతుంటే ఎప్పటికప్పుడు మెరుగుపరచుకుంటాం అనడంలో అర్థం లేదన్నారు. జాప్యానికి కారకులైన వారు, అమరావతి వచ్చి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది అన్నారు. ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు. వెలిగొండ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతిపై అధికారులను గణాంకాలు అడిగి తెలుసుకున్నారు. పోలవరం, హంద్రీనీవా ప్రాజెక్టుల తర్వాత అధిక ప్రాధాన్యత పోలవరం ఎడమ ప్రధాన కాలువ, వెలిగొండ ప్రాజెక్టులదే అని ఆయన అన్నారు. సీజన్ మొదలయ్యే లోగా గోదావరి జలాలను అనకాపల్లి వరకు తీసుకెళ్ళేలా పోలవరం ఎడమ ప్రధానకాలువ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. హైవేల క్రాసింగ్ ల దగ్గర వంతెనల నిర్మాణలు వేగంగా పూర్తి చేయాలన్నారు. వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై రిపోర్టు ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఇవ్వాలన్న సంగతి మంత్రి నిమ్మల గుర్తు చేశారు. త్వరలోనే నిర్వాసితుల ఖాతాల్లో పునరావాస పరిహారం అందించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. జూన్ నాటికి నల్లమల సాగర్ ను నింపేలా వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారన్నారు. ఈ సమావేశం లో ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్‌ఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మతం మారితే ఎస్సీ హోదా కట్

>> రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. మత మార్పిడి తర్వాత కూడా పాత కుల హోదాను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్సీ హోదా అనేది కేవలం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలకు చెందిన వారికే వర్తిస్తుందని ధర్మాసనం గుర్తు చేసింది. చారిత్రకంగా ఎదుర్కొన్న సామాజిక వెనుకబాటుతనం, అంటరానితనం వంటి తీవ్రమైన వివక్ష ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఒక వ్యక్తి వేరే మతంలోకి మారినప్పుడు, అతను ఆ మతంలోని సామాజిక నిర్మాణంలోకి వెళతాడని, పాత కులంతో ముడిపడిన వివక్షకు గురయ్యే అవకాశం ఉండదని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు నేపథ్యంలో, ఇకపై మత మార్పిడి చేసుకున్న ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో జనరల్ కేటగిరీ కిందనే పరిగణించబడతారు. వారికి ప్రత్యేక రిజర్వేషన్ ప్రయోజనాలు లభించవు. చట్ట ప్రకారం మతం మారడం అంటే, ఆ వ్యక్తి తన పూర్వపు కుల మూలాలను వదులుకున్నట్లేనని కోర్టు తేల్చి చెప్పింది. ఈ తీర్పు రిజర్వేషన్ల అమలుపై భవిష్యత్తులో గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనివల్ల రిజర్వేషన్ల దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని కొందరు భావిస్తుండగా, మతం మారినంత మాత్రాన వ్యక్తుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో మార్పు రాదని, వారికి రిజర్వేషన్లు కొనసాగించాలనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

గుంటూరుజిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై దాడికి సంబంధించి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో సుప్రీం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. ఫిర్యాదుదారుడు దశాబ్ద కాలంగా పాస్టర్‌గా ఉంటున్నారని, ఘటన జరిగిన సమయంలోనూ ప్రార్థనలు చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదని, కాబట్టి అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేసే హక్కు ఉండదని పేర్కొంది. ఫిర్యాదుదారుడికి తహశీల్దార్ ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ, మత మార్పిడి తర్వాత ఆ రక్షణ పొందేందుకు అర్హత ఉండదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడిం చింది. క్రైస్తవ మతంలోకి మారి, ఆ ఆచారాలను పాటిస్తున్న వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యుడిగా కొనసాగలేరని స్పష్టం చేసింది.

రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్, 1950 ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. క్రైస్తవ మతం లోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం కింద రక్షణ లభించదని సర్వోన్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది.

## ఇంటింటికి సురక్షిత నీరు

>> రెండు సార్లు నీరందితే వారు కూడా సంతోషంగా ఉంటారు. జేజేఎం 2.0పై త్వరలో ఏపీలో జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ మీటింగ్ ఏర్పాటు చేస్తే ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశించుకుందామన్నారు. పీఎం జన్ మన్, పీఎం జన్ భాగీదారీ మిషన్‌లో భాగంగానూ సురక్షిత నీటిని మారుమూల ప్రాంతాలకు అందించేం దుకు నిధులు వినియోగిం చుకోవాలని పాటిల్ కోరినట్లుగానే కార్యచరణ చేపడతామని సీఎం చంద్రబాబు తెలిపారు. జల్ జీవన్ మిషన్ సాకారం అయ్యేందుకు కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి అని ఈ సందర్భంగా సీఎంకు కేంద్రమంత్రి పాటిల్ చెప్పారు. ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ కార్యాలయంలో జేజేఎం 2.0 పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. తాజా ఎంఒయుతో మౌలిక సదుపాయాలకల్పన, పంచాయతీల ఆధ్వర్యంలో కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం కానుంది. 2028 డిసెంబర్ నాటికి "హర్ ఘర్ జల్ సాకారం చేయాలనేది లక్ష్యం. ఢిల్లీలో ఎంఒయూ కార్యక్రమానికి కేంద్ర జల్ శక్తి కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు హాజరుకాగా, అమరావతి నుంచి వర్చు వల్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో రూమ్ నెంబర్ 11
## కేటాయింపుపై వైసిపి అభ్యంతరం

**విజయవాడ మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్‌లో వైసిపికి మొదటి అంతస్తులోని 11 వ నెంబర్ రూమ్‌ను స్పీకర్ ఓంబిర్లా కేటాయించారు. దీనిపై పార్టీ ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూమ్ వెంటనే మార్చాలని స్పీకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు స్పీకర్ 12వ రూమ్ కేటాయించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా కేవలం 11 సీట్లు సాధించింది.

ఈ నేపథ్యంలోనే వైసిపి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మొదటి అంతస్తులో 9వ నెంబర్ రూమ్‌ను తెలుగుదేశం పార్టీకి కేటాయించారు. స్పీకర్ కార్యాలయం, పాత భవనం నుంచి పార్టీ ఆఫీసులను ఖాళీ చేయించి కొత్త భవనంలో రూమ్‌లు కేటాయిస్తోంది.

## వారం - వర్జ్యం

25-03-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
సప్తమి మ.1.52
మృగశిర సా.5.35
వర్జ్యం : రా.1.34-రా.3.05
దు. ఉ.11.48-మ.12.37
శుభసమయం: ఉ.6.30-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** మౌనమే సమాధానంగా ఓర్పుకోవడం మంచిది. ఆర్థిక సర్దుబాట్లు సమర్థవంతంగా చేయగలుగుతారు. నూతన విద్యావకాశాలు కలవు.

**వృషభం:** ఎదురుదాడికి సమయం కాదు. జమా ఖర్చులు పరిశీలించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** సంతాన క్షేమం మానసిక ఆనందాన్ని కలిగిస్తుంది. వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి.

**కర్కాటకం :** మీ మంచితనమే మీకు శ్రీరామరక్ష అవుతుంది. దేవాలయాలను సందర్శిస్తారు. సోదరుల కలయిక.

**సింహం:** అడిగినదే తడవుగా అందరికీ సహాయంచేస్తారు. అయినా మీపట్ల ఇతరులు స్నేహభావం చూపకపోవడం ఆశ్చర్యం కలుగుతుంది.

**కన్య :** ఆధ్యాత్మికత పట్ల శ్రద్ధ కనబరుస్తారు. జీవిత భాగస్వామి సలహాలు పాటిస్తారు. ఋణాలు తీరుస్తారు. వాహనసౌఖ్యం.

**తుల :** కార్యక్రమాలకు పదే పదే విఘ్నాలు కలగడం, అధిక శ్రమ సూచిస్తున్నాయి. ప్రమాదాలు పొంచి ఉండే అవకాశాలు ఉన్నాయి.

**వృశ్చికం:** మనోధైర్యంతో ముందుకు సాగుతారు. మీకంటూ ప్రత్యేకమైన గుర్తింపు కోసం విఫలయత్నం చేస్తారు.

**ధనుస్సు:** ఆర్థిక బలం చేకూర్చే వాగ్దానాలు, ఒప్పందాలు కలిపిస్తాయి. దీర్ఘకాలిక కోర్టు కేసుల నుండి బయట పడతారు.

**మకరం:** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**కుంభం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వ్యాపారంలో రొటేషన్లు బాగుంటాయి. శుభవార్తలు.

**మీనం :** శుభకార్యాలు చర్చలు యత్నాలు కలిసివస్తాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. గృహం కొనుగోలు యత్నాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మాట ఇచ్చాం.. మార్పు తెచ్చాం ఉత్తరాంధ్ర.. ఇక ఉక్కు ఆంధ్ర



అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతి రంగంలో, ప్రతి ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నామని ఏపీ చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మకమైన ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశామన్నారు. 21 నెలల క్రితం కష్టాలు, కాల్పనేతలు, కేసులతో అభద్రత, భయం, మానసిక క్షోభతో అల్లాడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఇప్పుడు ఆనందం వ్యక్తమవుతుందన్నారు..నేడు అభివృద్ధి, అవకాశాలు, ఆకాంక్షలతో అన్ని చోట్లా సంతోషాన్ని పంచుతున్నామన్నారు. భవిష్యత్ పై భరోసాను తీసుకువచ్చాం. ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి....ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా పరిశ్రమ ఉత్తరాంధ్ర భవిష్యత్తు నూతన దిక్సూచి అవుతుంది. రూ.1.36 లక్ష కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏర్పాటు అవుతున్న ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రను ఉక్కు ఆంధ్రాగా మారుస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉక్కు రంగంలో ఏపీ దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటుంది. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే 21 నెలల్లో ఇంత పెద్ద ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ప్లాంట్‌కు అవసరమైన ముడి ఖనిజం సరఫరా నుంచి అనుమతుల వరకు కేంద్రం వేగవంతమైన, సానుకూల నిర్ణయాలతో ప్రతి దశలోనూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. డబుల్ ఇంజన్ సర్కారు ప్రగతికి నిదర్శనం వల్లనే ఈ ప్రాంతంలో ఒక స్టీల్ సిటీ నిర్మితమవుతోంది. యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి. వచ్చే మూడేళ్లలోనే ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో, అన్ని విధాలా అభివృద్ధి ఫలాలు అందుతాయి. ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ఇంక ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు తెలుపుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోందని దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ ప్రాజెక్టును 2 దశల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ రోజు స్టీల్‌ప్లాంట్‌కే కాదు స్టీల్ సిటీకి పునాది వేశామని అన్నారు. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుందని ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని వెల్లడించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నామని అలాగే ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూ సేకరణ చేశామని సీఎం తెలిపారు. దేశంలోనే పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానమని ఇక్కడ ఉన్నన్ని వనరులు ఎక్కడా లేవని సీఎం చెప్పారు. అద్భుత విజయాలకు పెట్టుబడిదారులు ఏపీని కేంద్రంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా చేస్తామని ఇంక విశాఖ, అమరావతి, తిరుపతిని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తామని వివరించారు. రేర్ ఎర్త్ మినరల్స్ హబ్‌గా విశాఖ తయారవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. భారతదేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు అంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.



రాయపూడి దగ్గర దగ్ధమవుతున్న కేబుల్ లైన్ పైపులు

## అమరావతిలో మరో భారీ అగ్నిప్రమాదం

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిలో మరో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.వరుసగా ఒకే తరహా అగ్ని ప్రమాదం జరుగడం ఇది మూడవ పర్యాయం,. సోమవారం రాత్రి బాగా పొద్దు పోయిన తరువాత అంటే రమారమీ అర్ధరాత్రి సమయంలో తుళ్లూరు మండలం రాయపూడి వద్ద భారీగా మంటలు ఎగసిపడ్డాయి. రాజధాని పనుల కోసం మేఘా ఇంజినీరింగ్ సంస్థ నిల్వ ఉంచిన పైపులకు నిప్పంటుకోవడంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయి. దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే మూడు అగ్నిమాపక శకటాలు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. అయితే, కొన్ని రోజుల క్రితమే వెలగపూడి సమీపంలో ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన కోట్ల విలువైన పైపులు ఇలాగే అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ దర్యాప్తు పూర్తికాకముందే ఇప్పుడు అదే తరహాలో మరో ప్రమాదం జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. వరుస ఘటనల నేపథ్యంలో ఇవి ప్రమాదవశాత్తు జరుగుతున్నాయా లేక రాజధాని పనులను అడ్డుకునేందుకు జరుగుతున్న కుట్రలా అనే కోణంలో చర్చ మొదలైంది. కాంట్రాక్టు సంస్థల నిర్లక్ష్యం కూడా ఒక కారణమై ఉండవచ్చనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజా ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టిన అధికారులు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరగలేదని నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి, ఫోరెన్సిక్ బృందాల సహాయంతో ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు ముమ్మరం చేశారు.

## ఏప్రిల్‌లో గృహ నిర్మాణ లబ్ధిదారుల తుది జాబితా : మంత్రి కొలను పార్థసారధి

**విజయవాడ మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 కోసం వచ్చిన దరఖాస్తుల్లో 6.50 లక్షల మందిని అర్హులుగా నిర్ధారించినట్లు రాష్ట్రగృహ నిర్మాణ, సమాచార–పౌరసంబంధాల శాఖ మంత్రి కె.పార్థసారథి తెలిపారు.వారి జాబితా కేంద్ర ప్రభుత్వానికి పంపామన్నారు.ఈ నివేదికకు వచ్చే నెలలో ఆమోదం లభించే అవకాశం ఉందని ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీజీఎస్ సమీక్ష నిర్వహించిన అనంతరం సచివాలయంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ప్రజల నుంచి వచ్చిన 10 లక్షల దరఖాస్తుల్ని కేంద్ర నిబంధనల మేరకు వడపోసి, అర్హులను గుర్తించి కేంద్రానికి నివేదిక పంపాం. పీఎంఏవై 2.0 కి సంబంధించి రాష్ట్రం పంపిన జాబితాపై కేంద్రం మళ్లీ వివిధ మార్గాల్లో పరిశీలించిన తర్వాతే లబ్ధిదారులను ఖరారు చేస్తుంది. ఎంపికైన లబ్ధిదారులను ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నాం. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం పేదలు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. వంట గ్యాస్ కొరతపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యుద్ధం ఇప్పట్లో ముగిస్తే పరిస్థితి కనిపించనందున రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాలో ప్రజలకు అసౌకర్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇండక్షన్ స్టవ్‌లు ,పైప్డ్ గ్యాస్ వినియోగం పెరిగేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ఇండక్షన్ స్టవ్‌ల ఉత్పత్తి పెంచాలని కంపెనీలకు సూచిస్తున్నాం. పైప్డ్ గ్యాస్ సరఫరాకు 24 గంటల్లో అనుమతులిచ్చేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాం. సిలిండర్ గ్యాస్‌తో పోల్చితే పైప్డ్ గ్యాస్ ధర కూడా తక్కువ. ప్రాథమిక సమాచారం ప్రకారం అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 9981 హెక్టార్లలో వ్యవసాయ, 1381 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నష్టాలపై ఈ నెల 26వ తేదీ నాటికి వ్యవసాయాధికారులు నివేదికలు రూపొందించింది 29 వరకు రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలి. ఈ నెల 31 నాటికి కలెక్టర్లు తుది జాబితాలు ప్రభుత్వానికి పంపాలి.

## రాష్ట్రంలో రానున్న 5 రోజులు మిశ్రమ వాతావరణం

**విజయవాడ మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు మిశ్రమ వాతావరణం ఉండబోతోందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో ద్రోణి బలహీనపడినప్పటికీ, సముద్రం నుంచి వస్తున్న తేమగాలుల ప్రభావం వల్ల రాబోయే ఐదు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. అయితే ఇదే సమయంలో పగటి ఉష్ణోగ్రతలు కూడా పెరగనుండటం గమనార్హం. సముద్రం నుంచి వీస్తున్న తేమగాలుల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా ఉత్తర, దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమలోని ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని వాతావరణ శాఖ సీనియర్ అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. మొదటి మూడు రోజులు గాలి వేగం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్లు ఉండగా, నాలుగో రోజు తర్వాత ఈదురుగాళ్ల ఉధృతి పెరిగి గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వర్ష సూచన ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎండల తీవ్రత తగ్గదని ఐఎండీ స్పష్టం చేసింది. రాబోయే ఐదు రోజుల్లో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా క్యూములో నింబస్ మేఘాల ప్రభావం ఉన్న చోట వాతావరణంలో వేగంగా మార్పులు వస్తాయని , అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇవి విస్తారంగా కురిసే వర్షాలు కానప్పటికీ ఈదురుగాలుల వల్ల మామిడి వంటి పంటలకు నష్టం జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రజలు ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎత్తైన చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడకూడదని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని హెచ్చరించారు. ఈ వర్షాలు సాధారణంగా గంట లేదా రెండు గంటల పాటు మాత్రమే ఉండి తర్వాత తగ్గుతాయని తెలిపారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ మిశ్రమ వాతావరణం మరో ఐదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు వాతావరణ శాఖ ఇచ్చే సూచనలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## వైసిపి నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తన కంపెనీకి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ ఆయన సతీమణి పేరిట దాఖలు చేసిన పిటిషన్‌ను, ఏపీ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. గత ప్రభుత్వ కాలంలో పి.ఎల్.ఆర్ కంపెనీ ద్వారా చేపట్టిన రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లులను వెంటనే చెల్లించేలా ఆదేశించాలని సుప్రీంకోర్టును పెద్దిరెడ్డి ఆశ్రయించారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు నేరుగా జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, ఈ అంశంపై ముందుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది.దీనిపై పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు ఇప్పటికే ఏపీ హైకోర్టులో 12 కేసులు దాఖలు చేసినట్లు సుప్రీంకోర్టుకు వివరించారు. అయినప్పటికీ, హైకోర్టు పరిధిలోనే ఈ అంశం పరిష్కారం కావాలని ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు సూచనల మేరకు పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులోనే కొనసాగనుంది.

## ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త .. ప్రభుత్వ లక్ష్యం

### - ఎంఎస్ఎంఇ బ్యాంకు రుణాలు డబుల్: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మార్చి 24,ప్రభాతవార్త :** ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పంతోనే ఎంఎస్ఎంఈ పనిచేస్తుందని రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75తాళ్ళూరులో ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు నిర్వహించారు.పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ ద్వారా అనేక పథకాలు రాయితీలతో గ్రామాల్లో అమలవుతున్నాయని వీటిని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధితో ఎదగాలన్నారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ ద్వారా 35శాతం రాయితీతో అమలయ్యే పథకాలను కూడా ఉపయోగించుకొని యువత ముందుకు దూసుకెళ్లాలన్నారు.రూ.300కోట్లతో సీఎంఈపి పథకం అమలవుతుందని మంత్రి తెలిపారు.వచ్చే ఏడాది 5లక్షల మంది డ్వాక్రా సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం లక్ష్యంగా నిర్ణయించామన్నారు.పెద్ద పరిశ్రమల్లో కోటి పెట్టుబడి పెడితే ఒక్కరికే ఉపాధి అని...చిన్న పరిశ్రమల్లో కోటితో 10మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.ప్రతి మండలంలో రూ.3 - 4కోట్లతో చిన్న తరహా పరిశ్రమలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తున్నామని రైతులు పండించే పంటలతో స్థానికంగానే ఉత్పత్తులను చేసుకునేలా మెషినరీ సౌకర్యాల ఏర్పాటు ఉంటుందని మంత్రి తెలిపారు.ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగాల కల్పనే మంత్రి నారా లోకేష్ అమరావతి,విశాఖను ఐటికి కేరాఫ్ నగరాలుగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారని మంత్రి కొనియాడారు.1995లో జన్మభూమితో గ్రామాలను చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో. గ్రామాలను కూడా పారిశ్రామికంగా తీర్చిదిద్దుతున్నారన్నారు.

## అమరావతిపై కుట్రలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### - హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షి ంచేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. సోమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

## జనసేనకు మెరుగుపడిన అవకాశాలు

### విజయవాడ సమావేశంలో పార్టీ ప్రతినిధులతో డి.సిఎం పవన్



విజయవాడలో పార్టీ ప్రతినిధుల సమావేశంలో జనసేనాని, డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యచరణకు జనసేన పూర్తి స్థాయిలో మద్దతుగా నిలవాల్సి ఉందని జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు..పార్టీ తీసుకున్న ఈ స్టాండ్ వలనే ప్రజల్లో మనం అత్యంత విశ్వసనీయతను పొందగలిగామన్నారు.నియోజకవర్గాల పునర్విభజనతో జనసేనకు అవకాశాలు మరింతగా పెరుగుతాయని డీసీఎం అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. అలానే నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించారు. దేశవ్యాప్తంగా 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను పవన్ స్వాగతించారు. 2024 ఎన్నికల్లో అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపటం కోసం సీట్ల విషయంలో రాజీపడాల్సి వచ్చిందని తెలిపారు. అమరావతి అభివృద్ధిలోను,విశాఖ పారిశ్రామీకరణ,ఉత్తరాంధ్ర. కోస్తా ఆధునీక సాంకేతికత. వైద్య విద్యా సదుపాయాల విషయంలో పార్టీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలన్నారు. గత ఎన్నికల్లో కూటమి కోసం అప్పుడు తగ్గినా ఈసారి నియోజకవర్గాల పునర్విభజన రూపంలో మంచి అవకాశం ఉంటుందని పార్టీ ఎమ్మెల్యేలతో చెప్పినట్లు తెలిసింది.పార్టీ అంతర్గత అంశాల గోప్యతపై పార్టీ ప్రజాప్రతినిధులు క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు.పార్టీకి ఇబ్బంది కలిగించే అంశాల్లో ప్రజాప్రతినిధులు తలదూర్చడం సరికాదన్నారు.ఈ విషయంలో పార్టీ చాలా క్రమశిక్షణతో ఉంటుందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సమస్యల గురించి చర్చించారు. అక్కడ కూటమి పార్టీల నేతలతో సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. జనసేన పార్టీ బలోపేతం కోసం జిల్లా, మండల స్థాయి కమిటీల విషయంపై సమావేశంలో చర్చించారు. అదే విధంగా సభ్యత్వ నమోదుపైన పవన్ కల్యాణ్ సమీక్షి ంచారు. సభ్యత్వ నమోదు బాగా జరిగిందని గతేడాది కంటే సభ్యులు పెరిగారని పవన్ అన్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీలో 15 లక్షల మేర సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ నమోదు గడువును మరికొన్ని రోజులు పెంచడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తో పాటు ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ 85వ రోజు ప్రజాదర్బార్.ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరణ!

**విజయవాడ మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 85వ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించేందుకు వివిధ జిల్లాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్ వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలో కేబుల్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఏపీ ఫైబర్ నెట్లో కాలం తీరిన బాక్స్ లకు 59 రూపాయల రెంటల్‌ను తొలగించాలని ఏపీ కేబుల్ ఆపరేటర్స్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమస్యను సంబంధిత మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి లోకేష్ వారికి హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం అనుమర్లపూడితో తన 0.81 ఎకరాల భూమిని ఆన్‌లైన్లో నమోదుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ముత్తే సాంబశివరావు కోరారు. రాష్ట్రంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని, న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తీసుకురావా లని ఏలూరుకు చెందిన నిమ్మల జ్యోతి కుమార్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. విజయవాడ మొగల్రాజపురంలోని తమ ఖాళీ స్థలానికి సంబంధించి వేరొక వ్యక్తి పేరుపై అక్రమంగా ఇంటి పన్ను విధించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు సదరు పన్నును రద్దుచేసిన న్యాయం చేయాలని గూడపాటి కోటేశ్వరరరావు కోరారు. ఆయా వినతుల ను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ
ప్రకటన

లేఖ సంఖ్య: 06/డి.సి.పి.యు-శిశుగృహ/ తేదీ: 20.03.2026



అనాథ అయిన హరి చరణ్ సాయి (అబ్బాయి) శ్రీ సత్య సాయి జిల్లా, పుట్టపర్తి, శిశుగృహ నందు సంరక్షణ కొరకై ఉంచడమైనది. కావున సంబంధిత తల్లిదండ్రులు లేదా రక్త సంబంధీకులు ఈ అబ్బాయిని తీసుకొనుటకు తగిన ఆధారాలతో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు దిగువ సంతకందారుని సంప్రదించవలెను. అట్లు లేనిచో ఈ అబ్బాయిని అనాథగా ప్రకటించి దత్తత నియమ నిబంధనలు-2022 మరియు బాలల న్యాయ చట్టం-2015 ప్రకారం దత్తతకు ఇవ్వబడును.

సం/-.జిల్లా మహిళా & శిశు సంక్షేమ & సాధికారత అధికారిణి, శ్రీ సత్యసాయిజిల్లా (పుట్టపర్తి).

DIPR.NO. 19440/CL/ADVT/1/1/2022-23 తేదీ: 24.03.2026

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Project Office, Rayapudi, Amaravati - 522237 (A.P.)

NIT No. 129/MAU61-ADMN0IS(APWS)/2/2026-IS Dt. 24.03.2026

E PROCUREMENT TENDER NOTICE

Name of Work: "RFP for Selection of Agency to Design, Develop, Host, Deploy and Web and Mobile platform for HRMS and AI-powered Attendance Management of APCRDA for the period of 3 years". The bid can be downloaded on AP e-procurement portal from 25.03.2026 to 09.04.2026 up to 14.00 Hrs. Due date for submission of Bid is 09.04.2026 up to 15.00 Hrs. Technical bid opening 09.04.2026 @ 16.00 Hrs.
For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Rayapudi

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001(CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ఏప్రిల్ 01, 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు, క్రింద ఇవ్వబడిన పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలి.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేదీ మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 21660000188048 & 22660000736976, యండ్లూరి చిన్నయ్య, యండ్లూరి నవమ్మ | 30-సెప్టెంబర్-24 రూ.9,54,683/-, రూపాయలు తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఆరువందల ఎనభై మూడు మాత్రమే 13-సెప్టెంబర్-24 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా -కునిపాలెం @ క్యామిరపాలెం గ్రామ పంచాయతీ, క్యామిరపాలెం గ్రామం, సర్వే నం. 220/1-మొత్తం విస్తీర్ణం 0-25 సెంట్లు - ఇందులో 0-05 సెంట్ల స్థలం ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది: 0-05 సెంట్లు లేదా 242 చదరపు గజాలు లేదా 203.28 చదరపు మీటర్ల స్థలం, అన్ని సౌలభ్య హక్కులతో సహా. తూర్పు: పంచాయతీ రహదారి, పడమర: యెండ్లూరి విమలమ్మ గారి మిగిలిన భూమి, ఉత్తరం: ఇదే సర్వే నంబరులో యెండ్లూరి విమలమ్మ గారిదే యెండ్లూరి యాకోబు గారికి కేటాయించబడిన స్థలం, దక్షిణం: ఇదే సర్వే నంబరులో యెండ్లూరి విమలమ్మ గారి మిగిలిన స్థలం. | | |
| (Loan A/C No.) 22630000059040, కండ్లగుంట బాల కోటయ్య, కండ్లగుంట సుమతి | 21-జనవరి-25 రూ.9,91,737/-, రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఏడు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - సింగరాయకొండ ఎస్.డి. కొండపి రెవెన్యూ మండలం -పెదకండ్లగుంట గ్రామ పంచాయతీ, వార్డు నం. 3, పెదకండ్లగుంట గ్రామకంఠం, సర్వే నం. 202-మొత్తం 26-00 ఎకరాల విస్తీర్ణం గల భూమి; ఇందులో 0-80 ఎకరాల భూమి దేవాదాయ ఆస్తికి చెందినవి-వెబ్ ల్యాండ్ ప్రకారం గ్రామకంఠం ఉపవిభజన సర్వే నం. 202/1బి - ఇంటి నం. 3-51, అసెస్మెంట్ నం. 864-ఇల్లు మరియు స్థలం, దీనికి గల సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 105.55 చదరపు గజాలు లేదా 88.66 చదరపు మీటర్ల స్థలం ఉంది; ఇందులో అన్ని అమరికలు మరియు సౌలభ్య హక్కులతో కూడిన 810 చదరపు అడుగుల RCC భవనం ఉంది. తూర్పు: కారెద్ల ప్రమీల గారి ఇల్లు - ఈ వైపు 20 అడుగులు; పడమర: రహదారి - ఈ వైపు 20 అడుగులు; ఉత్తరం: కోట మాలకొండయ్య గారి ఇంటి స్థలం - ఈ వైపు 48 అడుగులు; దక్షిణం : తనికొండ శ్రీను గారి ఇల్లు-ఈ వైపు 47 అడుగులు. | | |
| (Loan A/C No.) 23630000033917, బుదవతి అనిల్ కుమార్, గోరెంట్ల అలేఖ్య | 04-ఏప్రిల్-25 రూ.9,93,000/-, రూపాయలు తొమ్మిది లక్షల తొంభై మూడు వేలు మాత్రమే 26-మార్చి-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ SD, కొండపి రెవెన్యూ మండలం, కొండపి గ్రామ పంచాయతీ, వార్డు నెం: 2, కొండపి గ్రామం, సర్వే నెం. 115, 117, ఉప విభాగ సర్వే నెం. 115/1, 117/1. మొత్తం విస్తీర్ణం 21.03 ఎకరాలు 03 సెంట్లు. ఇందులో, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం మరియు శ్రీ అనంత కోదండరామ స్వామి ఆలయాలకు సంబంధించిన 0-95¼ సెంట్ల స్థలాన్ని ఎండోమెంట్ కమిషన్ వారి ఉత్తర్వులు నెం. M2/9576/2016, తేదీ 04-06-2016 ప్రకారం మినహాయించగా, మిగిలిన విస్తీర్ణం 20-07¾ సెంట్లు. ఈ మిగిలిన విస్తీర్ణంలో, డోర్ నెం. 2-46 గల 117 చదరపు గజాల స్థలంలో, 972 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన RCC భవనం ఉంది. ఈ ఆస్తికి సంబంధించిన సరిహద్దుల వివరాలు: 117 చదరపు గజాలు లేదా 98.28 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం, అందులో 972 చదరపు అడుగుల RCC ఇల్లు మరియు 200 అడుగుల కాంపౌండ్ గోడ ఉన్నాయి; ఇవి అన్ని రకాల అమరికలు మరియు సౌలభ్య హక్కులతో సహా తాకట్టు పెట్టబడినాయి. తూర్పు: కొర్రపాటి వేసంతరావు గారి స్థలం (ఈ వైపు 35 అడుగులు); పడమర: బుదవతి రంగారావు గారి స్థలం కొంతమేర, బుదవతి కొండపనాయుడు గారి స్థలం కొంతమేర ఈ వైపు 35 అడుగులు; ఉత్తరం: రాకపోకల కొరకు మార్గం ఈ వైపు 30 అడుగులు; దక్షిణం: అరిశెట్ల హరినారాయణ గారి ఇంటి స్థలం ఈ వైపు 30 అడుగులు. | | |
| (Loan A/C No.) 23660001582335, కప్పల శ్రీమోను, కప్పల అరుణ | 29-ఏప్రిల్-25 రూ.6,48,903/-, రూపాయలు ఆరు లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల మూడు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఆర్.డి. కందుకూరు ఎస్.డి. పొన్నలూరు మండలం, కోటపాడు గ్రామ పంచాయతీ పరిధి, తల్లూరివారిపాలెం, కోటపాడు గ్రామకంఠం, సర్వే నం. 95/4. మొత్తం విస్తీర్ణం 3 ఎకరాల 22 సెంట్లు గల స్థలంలో ఉన్న ఆస్తి ఇది. ఈ స్థలం యొక్క సరిహద్దుల లోపల, రాకపోకల మరియు ఇతర హక్కులన్నింటితో సహా 1250 చదరపు అడుగులు లేదా 17.26 గదులు లేదా 138.8/9 చదరపు గజాలు విస్తీర్ణం గల స్థలం ఉంది. తూర్పు: పంచాయతీ రహదారి ఈ వైపు 25 అడుగులు; పడమర: కాలువ ఈ వైపు 25 అడుగులు; ఉత్తరం: బిరుదుల వేమయ్య గారి ఇల్లు ఈ వైపు 50 అడుగులు; దక్షిణం: కప్పల చిన్నకొండయ్య గారి ఇల్లు ఈ వైపు 50 అడుగులు. | | |
| (Loan A/C No.) 23660002016275, మంద మాల్యాద్రి, మంద సారమ్మ | 06-ఆగస్టు-25 రూ.6,48,141/-, రూపాయలు ఆరు లక్షల నలభై ఎనిమిది వేల ఒక వందల నలభై ఒక్కటి మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, మార్కాపురం రోడ్డు, కందుకూరు (SD), పొన్నలూరు మండలం, కోటపాడు గ్రామ పంచాయతీ పరిధి, కల్లూరివారిపాలెం, కోటపాడు గ్రామకంఠం, సర్వే నం. 203/3. మొత్తం విస్తీర్ణం 210.22 చదరపు గజాలు గల ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల, అన్ని రాకపోకల మరియు సౌలభ్య హక్కులతో కూడిన 210.22 చదరపు గజాల స్థలం. తూర్పు: రహదారి, పడమర: రహదారి, ఉత్తరం: ఉమరి సామెల్ గారి స్థలం, దక్షిణం: మట్టెం లింగయ్య గారి ఇల్లు. | | |
| (Loan A/C No.) 22630000069081, కె.లావణ్య, ఎం. ఇత్తి రాజులు | 27-మార్చి-25 రూ.9,77,203/-, రూపాయలు తొమ్మిది లక్షల డెబ్భై ఏడు వేల రెండు వందల మూడు మాత్రమే 26-మార్చి-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఉప జిల్లా బంగారుపాలెం మండలం కె.ఎం. కంట్రిగ గ్రామ పంచాయతీ 169 రాగిమణిపెంట గ్రామ ఖాతాలు సర్కార్ పుంజ సర్వే నెం 378/3డి ఇల్లు ఖాళీగా ఉన్న స్థలంలో ఎక 0.05 సెంట్ల భూమి విస్తీర్ణం ఈ ప్రదేశానికి తూర్పు నుండి పశ్చిమాన 22 అడుగులు లేదా 6.60 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 51 అడుగులు లేదా 15.30 కొలతలు 1122 చదరపు అడుగులు లేదా 125 చదరపు గజాల స్థలం, తూర్పు: ఎమ్ రాజేంద్ర ఇల్లు, పశ్చిమం: జి చిన్నరాజులు ఖాళీ స్థలం, ఉత్తరం: రాజా వీధి, దక్షిణం : సి రుపిరేసువులు వ్యవసాయ భూమి | | |
| (Loan A/C No.) 23660002168838, బి.బుజ్జి, బి.పెరుమాల్ | 08-జూలై-25 రూ.6,50,547/-, రూపాయలు ఆరు లక్షల యాభై వేల ఐదు వందల నలభై ఏడు మాత్రమే 08-జూలై-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఈ క్రింద వివరించిన స్థిరాస్తి మొత్తం (బి.బుజ్జి గారికి అనుకూలంగా నమోదు చేయబడిన సవరణ దస్తావేజు, పత్ర సంఖ్య 3175/2023, తేదీ 08.11.2023 ప్రకారం). చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఉపజిల్లా - బంగారుపాలెం మండలం రాగిమానుపెంట గ్రామ పంచాయతీ - రాగిమానుపెంట గ్రామ ఖాతాలు - రాగిమానుపెంట గ్రామ కంఠం, సర్వే నం. 25/6డి ఇంటి నం. 4-49. దీని కొలతలు తూర్పు నుండి పడమర 29 అడుగులు లేదా 8.85 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 24 అడుగులు లేదా 7.32 మీటర్లు గా ఉంది; మొత్తం 696 చదరపు అడుగులు లేదా 77.33 చదరపు గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. ఈ స్థలంలో తూర్పు నుండి పడమర 19 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 24 అడుగులు కొలతలతో, 456 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC ఇల్లు, మరియు అందులోని ఇతర నిర్మాణాలు, అమరికలు మొదలైన వాటితో సహా. సరిహద్దులు: తూర్పు వీధి; పడమర -లక్ష్మయ్య గారి ఇల్లు; ఉత్తరం - P. మునెమ్మ గారి ఇల్లు; దక్షిణం: సందు. | | |
| (Loan A/C No.) 24630000007905, టి.రాజేష్, శెట్టి శిరీష్ | 06-సెప్టెంబర్-25 రూ.9,73,919/-, రూపాయలు తొమ్మిది లక్షల డెబ్భై మూడు వేల తొమ్మిది వందల పందొమ్మిది మాత్రమే 02-సెప్టెంబర్-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, బంగారుపాలెం ఉప జిల్లా, బంగారుపాలెం మండలం, సెట్టేరి గ్రామ పంచాయతీ, సెట్టేరి గ్రామ ఖాతాలు, మజారా సెట్టేరి గ్రామ కంఠం, సర్వే నెం. 43. తూర్పు నుండి పడమరకు 74 అడుగులు లేదా 22.56 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 19 అడుగులు లేదా 5.79 మీటర్ల కొలతలతో, 1406 చదరపు అడుగులు లేదా 156.22 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం.తూర్పు: దారి, పడమర: టి. రంగయ్య గారి ఇల్లు మరియు సందుదారి, ఉత్తరం: సందు దారి, దక్షిణం: టి. సుబ్రహ్మణ్యం గారి ఖాళీ స్థలం. | | |
| (Loan A/C No.) 22630000057213, పుష్ప పి, ఎం.దామోదరం | 06-ఆగస్టు-25 రూ.6,80,189/-, రూపాయలు ఆరు లక్షల ఎనభై వేల ఒక వంద ఎనభై తొమ్మిది మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి పాకాల ఉప జిల్లా, పుత్తలపట్టు మండలం, తేనెపల్లి గ్రామ పంచాయతీ, తేనెపల్లి గ్రామం, హ్యామ్లెట్ బి.జి. మిటూరు, గ్రామ కంఠంసర్వే నం. 1171. ఈ స్థలంలో నిర్మించిన RCC భవనం, ఇంటి నం. 8-35. దీని సరిహద్దులు: తూర్పు నుండి పడమర 33.5 అడుగులు లేదా 10.21 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 65.40 అడుగులు లేదా 19.93 మీటర్లు; మొత్తం స్థల విస్తీర్ణం 2190.9 చదరపు అడుగులు లేదా 243.43 చదరపు గజాలు. ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం కొలతలు: తూర్పుపడమర 20 అడుగులు లేదా 6.09 మీటర్లు, ఉత్తరందక్షిణం 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; భవన విస్తీర్ణం 800 చదరపు అడుగులు. ఆ భవనంలో అమర్చిన విద్యుత్ పరికరాలు మరియు ఇతర అన్ని ఫిక్చర్లు, ఫిట్టింగ్‌లు కూడా ఈ ఆస్తిలో భాగంగా ఉంటాయి. సరిహద్దులు: తూర్పు -టి. జయరామ స్థలం, పడమర - కె. చెంగల్రాయులు స్థలం, ఉత్తరం - టి. చెంగల్రాయులు స్థలం, దక్షిణం: రాజా వీధి. | | |
| (Loan A/C No.) 22660000691379, గొద్దలి ప్రకాష్, గొద్దలి జ్యోతి | 27-ఆగస్టు-25 రూ.5,15,468/-, రూపాయలు ఐదు లక్షల పదిహేను వేల నాలుగు వందల అరవై ఎనిమిది మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: "గృహ ఆస్తి H.No. 11-1-564 (దక్షిణ భాగం), అసెస్మెంట్ నం. 1001025750. ఇది అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, 11వ వార్డు పరిధిలో, అనంతపురం పట్టణం మరియు జిల్లాలో, అనంతపురం ఉపరిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపురం జిల్లా పరిధిలో ఈ క్రింది వివరాలతో నెలకొని ఉంది: ప్లాట్ నం. 123, H.No. 11-1-564 (దక్షిణ భాగం), అసెస్మెంట్ నం. 1001025750, సర్వే నం. 265-2A2 పైకి, విస్తీర్ణం 46 చదరపు గజాలు. తూర్పు-పడమర దిశలో 36 అడుగులు లేదా 10.98 మీటర్లు, ఉత్తర-దక్షిణ దిశలో 11 1/2 అడుగులు లేదా 3.50 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 46 చదరపు గజాలు. సరిహద్దులు: తూర్పు - రహదారి; పడమర - H.No. 11-1-561; ఉత్తరం - గొద్దలి రామాంజనేయులు గారికి చెందిన అదే H.No. 11-1-564 యొక్క మిగిలిన భాగం; దక్షిణం: ప్లాట్ నం. 124లో ఉన్న H.No. 11- | | |
| (Loan A/C No.) 23660000258513, షేక్ సికిందర్, తంగం రవి | 28-మే-25 రూ.12,29,941/-, రూపాయలు పన్నెండు లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై ఒక్కటి మాత్రమే 27-మే-25 నాటికి | 18-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తాకట్టు ఆస్తి వివరగృహ ఆస్తి, ఇంటి నెం. 4-361, కురుగుంట గ్రామ పంచాయతీ, కురుగుంట గ్రామ పొలం, అనంతపురం గ్రామీణ మండలం, అనంతపురం జిల్లా, అనంతపురం RD మరియు SRD పరిధిలో, కురుగుంట గ్రామ పొలం హద్దుల లోపల, ఈ క్రింది వివరాలతో కూడిన ఆస్తి: స్వభావం: ప్రభుత్వ స్థలం సర్వే నెం. 92, ప్లాట్ నెం. 399, విస్తీర్ణం: 88.0694 చదరపు గజాలు / 239.4900 చదరపు అడుగులు ఇంటి నెం. 4 361. కొలతలు: తూర్పు-పడమర 31.1 అడుగులు లేదా 9.48 మీటర్లు; ఉత్తరం-దక్షిణం 25.6 అడుగులు లేదా 7.80 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 88.0694 చదరపు గజాలు. హద్దులు: తూర్పున - ప్లాట్ నెం. 398, పడమరన - ప్లాట్ నెం. 400, ఉత్తరాన -ప్లాట్ నెం. 384, దక్షిణాన - రహదారి. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) నిబంధన 8తో చదవబడే అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8(6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డారు".

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు చేయరాదని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-

తేదీ: 24.03.2026 ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

వార్త

పాఠకుల తక్కువ సమయం తీసుకుని ఎక్కువ విజ్ఞానం అందించే రచయిత ప్రతిభావంతుడు.

- సి.సి.కోల్టన్

# 'ఆనందం' కొంచెమే!

ఆనందపరవశం అంటే శరీరంలోని నవనాడులు ఉత్తేజపడి సంతోషదాయక భావనలు వెల్లివిరిస్తే ఆ జీవితానికి అంతకంటే కావాల్సిందేముంది. అందుకే మానవాళిలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండే రోజు కోసం, క్షణం కోసం తపన పడుతుండటం సహజం. ఇదే సూత్రాన్ని అన్నిదేశాలకు వర్తింపచేస్తూ ఐక్యరాజ్యసమితి సంవత్సరానికి ప్రత్యేకించి ఒక రోజును దానికోసమే కేటాయించింది. అంటే ఏదో పండుగ రోజులలో ఉండేటట్లు అన్ని రోజులూ నిత్య వసంతం కావాలనుకోవడం ఎవరికైనా తప్పదు. కానీ ఏదో ఐక్యరాజ్య సమితి చెప్పింది కదా అని ఆ ఒక్కరోజుకే సంతోషం పరిమితం అంటే అది జరగని పని. ఏరోజున ఎవరు ఆనందంగా ఉంటారో, ఎవరు కష్టాలు ఎదుర్కుంటారో చెప్పలేం. అది సాధ్యమయ్యే పని కూడా కాదు. అందుకే ఏడాది పొడుగునా ఆ దేశ కాల మాన పరిస్థితుల రీత్యా ఆనంద జీవితం గడుపుతున్నారో లేదో వివిధ మార్గదర్శకాలకు, ప్రామాణికాలకు లోబడి ప్రశాంతంగా, సంతోషంగా ఉంటున్నారో లేదో పరిగణనలోకి తీసుకుని ఆయా దేశాలకు ర్యాంకులను ఇవ్వడం ఆనవాయితీ. ఈసారి కూడా ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి పరిష్కారాల నెట్‌వర్క్ ఈ ర్యాంకుల జాబితాను విడుదల చేసింది. అందులో తాజాగా ప్రపంచంలో ఫిన్లాండ్ ఎప్పటిలానే అత్యంత సంతోషకరమైన దేశంగా రాజిల్లింది. వరుసగా తొమ్మిదోసారి ఈ దేశం అగ్రస్థానంలో నిలబడింది. భారత్ 116వ స్థానంలోకి చేరుకుంది. గత ఏడాది ఎంపికలో భారత్ 118వ స్థానంలో ఉండేది. 2024లో పొందిన ర్యాంకు 118 కన్నా కాస్త మెరుగైన స్థితిలోనే ఉంది. అంటే ఇప్పుడు రెండు స్థానాలకు ఎగబాకిందని చెప్పుకోవాలి. ఈ నెల20న అంతర్జాతీయ ఆనంద దినోత్సవం సందర్భంగా ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని వెల్‌బీయింగ్ రీసెర్చ్ సెంటర్ ఇటీవల వార్షిక నివేదిక వివిధ దేశాల స్థాయిల గురించి వివరించింది. ఫిన్లాండ్‌కే ఈ ఘనత దక్కిందని చూస్తే మంచి విశ్లేషణలు అందుబాటులోకి వచ్చాయి. యువతపై ముఖ్యంగా పశ్చిమ ఐరోపా, పాశ్చాత్య దేశాల్లోని బాలికలపై సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం ఆందోళనకరంగా ఉందని నొక్కి చెప్పింది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్లలో 25 ఏళ్లలోపు వారి జీవన విధానం అస్థిరంగా ఉందని, సామాజిక మాధ్యమాల్లో గంటల తరబడి గడపడమే ఈధోరణికి కారణమని వెల్లడించింది. నివేదిక ప్రకారం నార్డిక్ దేశాలైన డెన్మార్క్, ఐస్ల్యాండ్, స్వీడన్, నార్వేలు కూడా మొదటి 10 దేశాల్లో స్థానం సంపాదించాయి. 2023లో 23వ స్థానంలో ఉన్న కోస్టారికా ఈ ఏడాది నాలుగో స్థానానికి ఎగబాకింది. ఈ దేశ ప్రజల సామాజిక జీవిత ప్రమాణాలు, వాటి నాణ్యత, ప్రస్తుత స్థిరత్వంతోనే అత్యంత సంతోషకర జాబితాలో స్థానం సంపాదించాయని వెల్ బీయింగ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ జాన్ ఇమాన్యుయేల్ పేర్కొన్నారు. అమెరికా ఈ జాబితాలో 23వ స్థానాన్ని పొందింది. కెనడా 25, బ్రిటన్ 23వ స్థానాల్లో నిలిచాయి. సంక్షోభం ఎదుర్కొంటున్న అఫ్ఘానిస్థాన్ ఈ ఏడాది కూడా అత్యంత అసంతృప్తికర దేశంగా నిలిచింది. తర్వాతి స్థానాల్లో ఆఫ్రికాలోని సియెర్రా లియోన్, మలావి ఉన్నాయి. అత్యంత సంతోషకర దేశాల జాబితాలోని భారత్‌లో అవినీతి, దాతృత్వం, స్వేచ్ఛ, తలసరి ఆదాయం, ఆరోగ్యకర జీవనం వంటి విభాగాల వారీగా విడివిడిగా చూసినప్పుడు ఈ ఏడాది స్థాయిలు చాలా మెరుగయ్యాయి. సంతోషకర దేశాల జాబితాలో నేపాల్ 99వ స్థానంలో, పాకిస్థాన్ 104వ స్థానంలో ఉండటం గమనార్హం. సంతోషానికి ప్రాధాన్యతనివ్వని జీవి అంటూ ఈ భూమ్మీద ఏదీ ఉండదు. జీవితాన్ని సంతోషపరంగా నందనవనం చేసుకోగలిగినవారే ధన్యత నొందిన వారిలో జమ. అలాగే ప్రజా శ్రేయస్సు కోసం ప్రపంచ దేశాలను చైతన్యపరచడమే ప్రధాన ఉద్దేశం. తొలి రోజుల్లో సుఖమయ జీవితమే పరమానందం అనే భావనను కలుగ చేసిన దేశం ఏదైనా ఉందంటే అది భూటాన్. ఈదినోత్సవం ప్రాముఖ్యతను ప్రజల్లో ఇలాంటి భావనను చైతన్యపరిచేలా ప్రభుత్వాలు, సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు అందరూ భాగస్వాములు కావాలని ఐక్యరాజ్యసమితి పిలుపుతో జనం సంఘటితమైనారని చెబుతున్నారు. సంతోషానికి సంబంధించి, భారత్ కంటే మన పొరుగు దేశాలైన శ్రీలంక, పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లో కూడా ప్రజలు మనకంటే సంతోషంగా జీవిస్తున్నట్లు రిపోర్ట్ పేర్కొంది. ఫిన్‌ల్యాండ్, డెన్మార్క్, స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్, నెథర్లాండ్స్ దేశాలు వరుసగా టాప్ 5లో ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా ఉన్న దేశంలో అసమానతలు, పేదరికం కూడా ఎక్కువే. 161 దేశాలలో మన దేశం అసమానతల సూచీలో 123లో ఉండటం ఇందుకు నిదర్శనం. ధనిక పేదల మధ్య ఎంత వ్యత్యాసం ఉందో తెలుస్తుంది. మనిషి ఎంత సంతోషంగా ఉన్నా, కొన్నికొన్ని సందర్భాలలోఆనందానికి దూరంగా ఉన్న విషయాలు కూడా తలెత్తుతాయి. ఉరుకుల పరుగుల జీవితంలో సగటు నిత్యం పనిలో డబ్బు సంపాదనలో నిమగ్నంకావడం ఒకటైతే సంతోషంగా కుటుంబంతో గడపకపోవడం మరొకటి ఇటీవలఎక్కువైంది. అందుకే కాలగతిలో ప్రతి నిముషం విలువైనదే. మనకున్న కాలాన్ని వ్యర్థం చేసుకోవడమంటే అదికూడా ఒక తప్పిదమే అనుకోవాలి. అందుకే. ప్రతిక్షణాన్ని ఆనందమయం చేసుకునేందుకు ప్రయత్నించాలి. మనతోపాటు మన చుట్టూ పక్కల వారు కూడా ఆనందంగా ఉండడం అవసరమేమో! పేదరిక నిర్మూలన, అసమానతల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ అంశాల ప్రాతిపదికగా ముందుకు సాగితే సమాజం మొత్తం సంతోషదాయకమే!

ప్రపంచపు నైతిక స్పృహను సమీకరించుకోగలిగితే, గొప్ప సైన్యానికి మించిన శక్తి మనకి లభిస్తుంది.



ఉడ్రోవిల్సన్

ఇంద్రియ పరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగతెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.



రమణ మహర్షి

## ప్రజావాక్కు



### రైతన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి

దేశంలోఉన్న అందరూ వ్యక్తులలో అత్యంత ఆరోగ్యవంతంగా ఉండే వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం రైతన్న మాత్రమే. తాను నిరంతరం ప్రతి రోజు రకరకాల పనులు చేయడం వలన శరీరం లోని అన్ని భాగాలకు పని చేయడం కల్పించడం వల్లఆరోగ్యకరంగా ఉంటాడు. మిగతా వ్యక్తులు ఏదోఒక అనారోగ్యసమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ఒక గిట్టుబాటు ధర రైతన్నకు అనుకూలంగా ఉంటే ఇక రైతురాజు అయినట్టే. ఆ గిట్టుబాటు ధర వస్తుందో లేదో చూడాలి మరి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిదాదాపు రెండుసంవత్సరాలు దాటిన నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. ఉద్యోగ నోటిఫికేషన్ మాటనే చెప్పుటలేదు. ఉద్యోగాలు ఇస్తుందని నిరుద్యోగులు పుస్తకాలతో కుస్తీపడుతున్నారు. ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతూ ఆత్మహత్యలు చేసుకుంటూ నిరాశ నిస్పృహలోకి వెళ్తున్నారు. నోటిఫికేషన్ ఇవ్వాలని పోరాడిన వారిపై అక్రమకేసులు పెడుతున్నారు. నిరుద్యోగ యువతను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని గమనించాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రలు ఇచ్చి డెబ్బై వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారు.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### భూమి కబ్జాలను ఆపాలి

రెవిన్యూ కార్యాలయంలో ప్రతి భూమి సర్వేనంబర్, విస్తీర్ణం, మ్యాపులు ఉండాలి. ప్రభుత్వం ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన కాలనీ వివరాలు అన్ని ఉండాలి. కానీ వరంగల్ జిల్లాలో భూమి కబ్జాలు, అక్రమ నిర్మాణాలు ఎక్కువగాజరుగుతున్నాయి. రెవిన్యూఅధికారులు ప్రభుత్వ భూమిని కబ్జాలు చేసిన వారిని, అక్రమ నిర్మాణం చేసిన వారిని పట్టించుకోవడం లేదు. రెవిన్యూ అధికారులు రికార్డులులేవు అంటున్నారు. భూమికబ్జాలకురాజకీయ జోక్యం తోడుగా ఉంటుంది. అధికారులు రికార్డులులేవు అని సాకులు చెప్పి రోజులు నెలలు సంవత్సరాలు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనితో భూమి కబ్జాలు ఎక్కువ అవుతున్నాయి.

-కదురు శ్రీనివాస్, వరంగల్

### ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం

డిజిటల్ యుగంలో సమాచార సాంకేతికత ప్రజల జీవితంలో కీలక భాగంగా మారింది. బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ కొనుగోళ్లు, డిజిటల్ చెల్లింపులు వంటి కార్యకలాపాలు రోజువారీ జీవితంలో సాధారణమయ్యాయి. అయితే ఈ సౌకర్యాలతో పాటు సైబర్ మోసాల సమస్య కూడా దేశవ్యాప్తంగా వేగంగా పెరుగుతోంది. మోసగాళ్లుతప్పుడుసందేశాలు, నకిలీ వెబ్‌సైట్లు, పెట్టుబడివాగ్దానాలు, తప్పుడు కాల్‌లద్వారా ప్రజలను మోసం చేసి భారీ మొత్తాలను దోచుకుంటున్నారు. ఇటీవలి కాలంలో బ్యాంకుఖాతా వివరాలు అడగడం, తప్పుడు లింకులు పంపించడం, పెట్టుబడుల పేరుతో అధిక లాభాల ప్రలోభాలు చూపించడం వంటి పద్ధతులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తెలియకపోవడం లేదా అప్రమత్తత లేకపోవడం వల్ల చాలామంది ఈ మోసాలకు బలవుతున్నారు. ఫలితంగా వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కూరగాయల ఉత్పత్తి చేపట్టాలి

ఆస్తులసృష్టిని ఆధారంగా చేసుకొని ఇక ఉపాధిహామీ పనులు ఉండబోతున్నాయి. ఇది ఒక విధంగా మంచిదే అయితే తీరు మారుతున్న లేదారూపుమారుతున్న ఉపాధిలో ఏమి ఉండాలన్నదే అసలు ప్రశ్న. ఇంకొకవైపు వాటర్ షెడ్ కలగొలుపుగా ఉపాధి పనులు ఉండనున్న నేపథ్యంలో తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఫారం పొండ్ల పైన దృష్టిసారించాలి. దీనివల్ల ప్రజలకు అదనపు ఆదాయం సమాకురడంతో పాటు ఉపరితల నీటి మట్టం కూడా పెరిగే అవకాశం ఉంది. కావున నీటి కుంటాలతో పాటు కూరగాయ పందిల్లు కూడా అవకాశం కల్పిస్తే తెలంగాణ లాంటి రాష్ట్రాలు కూరగాయల ఉత్పత్తి హబ్‌లుగా మారే అవకాశం ఉంది.

- భారత అవినాష్, జనగాం

### చెత్తతో విద్యుత్ ఉత్పత్తి

తమిళనాడు ప్రభుత్వం ఆరాష్ట్రంలో పేరుకుపోతున్న లక్షల టన్నుల చెత్తను తగలబెట్టకుండా దానినిశాస్త్రీయ పద్ధతులను ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సంకల్పించిందని వార్తల్లో చదవడం జరిగింది. ఇటువంటి పద్ధతి మరీ కొత్త విషయం కాకపోయినా ఈదశగా ప్రయత్నాలు చేయడం లేదు. మన తెలుగురాష్ట్రాలు తమ అధికారులను తమిళనాడుకు పంపి వారు తీసుకున్న సాంకేతికతను తెలుసుకుని మన వాళ్ళు కూడా విద్యుతుత్పత్తి చేస్తే కరెంటు కొరత తగ్గుతుంది.

- ఎన్. లక్ష్మి, సికింద్రాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ప్రమాదాన్ని పసిగట్టే సాంకేతికత అవసరం

*ప్రమాదం జరిగినప్పుడు పరిహారం ప్రకటించడం వల్ల ప్రయోజనం లేదు. భవన నిర్మాణ చట్టాలను శాస్త్రీయంగా సవరించాలి. కేవలం స్థలవిస్తీర్ణాన్ని బట్టి కాకుండా శాస్త్ర, సాంకేతికతను ఆపాదించాలి. గాలి ప్రసరణకు అనుగుణంగా సమూలంగా సవరించాలి. ప్రతి కాలనీలో గాలి ప్రసరణకు అడ్డుపడని కారిడార్లను వదిలేలా చట్టపరమైన, పటిష్టమైన విధానాలను తీసుకురావాలి. గాలి ప్రసరణకు ప్రాధాన్యతనిస్తూ జోనింగ్ నిబంధనలను కఠినతరం చేయాలి. పటిష్టమైన ఫైర్‌సేఫ్టీ ఆడిట్‌లను నిరంతరం నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇలాంటి విషాదాలను శాశ్వతంగా నివారించగలం. పౌరులలో కూడా భద్రత పట్ల అవగాహన పెరగాలి. మూలాల్లో ఈ మార్పులు రానంతవరకు, ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్స్‌గ్రేషియాలు ప్రకటించడం మినహా మనం చేయగలిగింది ఏమీ ఉండదు.*

డి జె మోహన రావు

దేశ రాజధాని ఢిల్లీలోని పాలం ప్రాంతంలో మార్చి పద్దెనిమిదవ తేదీన జరిగిన అగ్నిప్రమాదం కేవలం ఒక ప్రమాదం మాత్రమే కాదు, అది మన వ్యవస్థాగత లోపాలకు సజీవ సాక్ష్యం. సాధ్ నగర్ మార్కెట్‌లోని ఒక ఐదు అంతస్తుల భవనంలో తెల్లవారుజామున చెలరేగిన మంటలు ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మందిని బలితీసుకోవడం అత్యంత విషాదకరం. అభం శుభం తెలియని ముగ్గురు పసిపిల్లలతో సహా ఆ కుటుంబం నిద్రలోనే అగ్నికి ఆహుతి కావడం ప్రతి ఒక్కరినీ కలచివేసింది. ఈ అగ్నిప్రమాదం నాగరిక సమాజం తలదించుకునేలా చేసింది. అగ్నిప్రమాదం కేవలం ఒక యాదృచ్ఛిక ఘటన కాదు, అది ఆధునిక నగరీకరణ సృష్టిస్తున్న ప్రమాదాలకు ఒక సజీవ సాక్ష్యం. మన వ్యవస్థాగత లోపాలను తీవ్రంగా ప్రశ్నిస్తోంది. గ్రౌండ్ ఫ్లోర్‌లోని దుస్తులు, కాస్మెటిక్స్ దుకాణంలో మొదలైన ఒక చిన్న నిప్పు రవ్వ, క్షణాల్లో పైఅంతస్తులకు వ్యాపించి ఆ నివాసాన్ని మృత్యుకుహరంగా మార్చింది. ఈ ఘటనను కేవలం అగ్నిమాపక శాఖ వైఫల్యంగానో, షార్ట్ సర్క్యూట్‌గానో కొట్టిపారేయలేము. దీని వెనుక అత్యంత సంక్లిష్టమైన రసాయన, భౌతిక, ఆర్థిక, పర్యావరణ కారణాలు విశ్లేషిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఒకప్పుడు దుకాణాలలో చెక్కతో, ఇనుముతో తయారు చేసిన వస్తువులు ఉండేవి. ఒక వేళ అగ్నిప్రమాదం జరిగినా అవి నెమ్మదిగా కాలేవి. కానీ నేటి వాణిజ్య సముదాయాలు పూర్తిగా పెట్రోకెమికల్ ఉత్పత్తులతో నిండి ఉంటున్నాయి. పాలం ఘటనలో కిందిఅంతస్తులో ఉన్న పాలిమర్ వస్త్రాలు, పర్ఫ్యూమ్ బాటిళ్లలో ఉండే ఏరోసాల్స్, ఇతర సింథటిక్ రసాయనాలు మంటలకు విపరీతమైన ఇంధనాన్ని అందించాయి. గాలి చొరబడని మూసి ఉన్న భవనాల్లో ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా వందల డిగ్రీలకు చేరినప్పుడు 'ఫ్లాష్ ఓవర్' అనే శాస్త్రీయ ప్రక్రియ జరుగుతుంది. అంటే, ఆ గదిలోని వస్తువులన్నీ ఒకేసారి అంటుకుని పేలిపోతాయి. దీనికితోడు భవనానికి సరైన వెంటిలేషన్ లేకపోవడం వల్ల, ఆ భవనం ఒక పొగగొట్టంలా మారి, కింది నుంచి ఆక్సిజన్‌ను లాక్కుంటూ మంటలను, దట్టమైన విష వాయువులను వేగంగా పై అంతస్తులకు చేరవేసింది. ఈభౌతిక శాస్త్ర సూత్రాలకు, మన నగరాలలోని ఆర్థిక అసమానతలు తోడవడం వల్లే ప్రాణనష్టం ఊహించని స్థాయిలో ఉంటోంది. కింది అంతస్తుల్లో అత్యంత ప్రమాదకరమైన వ్యాపారాలు చేస్తూ, పై అంతస్తుల్లో నివాసం ఉండటం అనేది ఎవరూ ఇష్టపడి చేసే పని కాదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఆకాశాన్ని అంటుతున్న రియల్ ఎస్టేట్ ధరలు, అద్దెల కారణంగా చిన్న వ్యాపారులు తమ ఉపాధికి, నివాసానికి వేర్వేరు చోట్ల వెచ్చించలేకపోతున్నారు. ఎక్కడైతే వారి జీవనాధారం ఉందో, కచ్చితంగా అక్కడే నివాసం ఉండటం వారికి ఆర్థికంగా ఒక అనివార్యత. మున్సిపల్ చట్టాలు, జోనింగ్ నిబంధనలు ఈ క్షేత్ర స్థాయి ఆర్థిక వాస్తవాలను పట్టించుకోకుండా, కేవలం కాగితాల మీద కఠిన నిబంధనలు రాయడం వల్లే అవిఎప్పటికీ సరిగ్గా అమలు కావడం లేదు. దీనికితోడు సంబంధింత అధికారుల అవినీతి కారణంగా, కనీస భద్రతా ప్రమాణాలు లేని ఇరుకైన భవనాలకు



సైతం సులభంగా వాణిజ్య అనుమతులు లభిస్తున్నాయి. పర్యావరణం, నగరాల నిర్మాణం కూడా ఈ ప్రమాదాల తీవ్రతను, సహాయక చర్యలకు అడ్డంకులను పెంచుతున్నాయి. కాంక్రీట్ అడవులుగా మారుతున్న నగరాల్లో 'అర్బన్ హీట్ ఐలాండ్' ప్రభావం వల్ల భవనాలు ఎప్పుడూ వేడెక్కి ఉంటున్నాయి. దీనికి తోడు భవనాల మధ్యగాలి ఆడే ఖాళీ స్థలం లేకపోవడం వల్ల, మంటలు వచ్చినప్పుడు ఆ వీధులన్నీ గాలిని లాక్కునే పొగగొట్టాల్లా పనిచేసి మంటలను మరింత ఎగదోస్తున్నాయి. ఆ ఇరుకైన గల్లీల్లో కనీసం గాలి ఆడే అవకాశం కూడా ఉండదు. సరిగ్గా ఇలాంటి ఇరుకైన వీధులే సహాయక చర్యలకు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. పాలం ఘటనలో భారీ ఫైర్ ఇంజన్లు, హైడ్రాలిక్ యంత్రాలు ఆ ఇరుకు సందుల్లోకి సకాలంలో వెళ్లలేకపోవడం వల్లే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. కనీసం మంటల నుంచి తప్పించుకోవడానికి ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లాంటి ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం వల్ల ఆ కుటుంబం లోపలే చిక్కుకుపోయి ఊపిరాడక ప్రాణాలు విడిచింది. ఇవన్నీ ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనలో మనం ఎంత వెనుకబడి ఉన్నామో స్పష్టం చేస్తున్నాయి. ఈ సవాళ్లను అధిగమించడానికి పాత పద్ధతులు ఇక ఏమాత్రం పనిచేయవు. ఆధునిక సాంకేతికతను, పటిష్టమైన విధానాలను జోడించి వినూత్న పరిష్కారాలు కనుగొనాలి. ఇరుకైన వీధుల్లోకి ఫైర్ ఇంజన్లు వెళ్లలేవు అనేది దశాబ్దాలుగా వింటున్న పాత సాకు. ఈ సవాలును జయించడానికి మనం ఆధునిక సాంకేతికతను వాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. వీధుల్లో ట్రాఫిక్ లేదా ఇరుకు మార్గాలు అడ్డంకిగా మారినప్పుడు, ఆకాశ మార్గం ద్వారా మంటలను అదుపులోకితెచ్చే డ్రోన్ వ్యవస్థలను నగరాల్లో తప్పనిసరి చేయాలి. అత్యవసర సహాయం అందించే 'ఫైర్ ఫైటింగ్ డ్రోన్లను', చిన్న సైజులో ఉండే 'మినీ ఫైర్ టెండర్లను' ప్రతి మార్కెట్ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకురావాలి. డ్రోన్ల ద్వారా పై అంతస్తుల్లో ఉన్న మంటలను అత్యంత సులభంగా అదుపు చేయవచ్చు. దట్టమైన వాణిజ్య ప్రాంతాల్లో థర్మల్ ఇమేజింగ్ కెమెరాలతో ఏ ఇళ్లలో పరిమితికి మించి వేడి ఉత్పన్నం అవుతుందో ముందుగానే పసిగట్టే ప్రిడిక్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థలను మున్సిపల్ కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించాలి. మంటలు అంటుకున్నాక నీళ్లు చల్లడం కన్నా, ముందే ప్రమాదాన్ని పసిగట్టే సాంకేతికత మనకు చాలా అవసరం. అలాగే, వాణిజ్య సముదాయాల్లో థర్మల్ ఇమేజింగ్ సెన్సార్లను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్మోక్ డిటెక్టర్లను అమర్చి, వాటిని నేరుగా అగ్నిమాపక కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించాలి. దీన్ని అరికట్టాలంటే నగరాల నిర్మాణ చట్టాలను పర్యావరణ అనుకూలంగా మార్చాలి. కేవలం ప్రమాదం జరిగినప్పుడు పరిహారం ప్రకటించడం వల్ల ప్రయోజనం లేదు. భవన నిర్మాణ చట్టాలను శాస్త్రీయంగా సవరించాలి. కేవలం స్థలవిస్తీర్ణాన్ని బట్టి కాకుండా శాస్త్ర, సాంకేతికతను ఆపాదించాలి. గాలి ప్రసరణకు అనుగుణంగా సమూలంగా సవరించాలి. ప్రతి కాలనీలో గాలి ప్రసరణకు అడ్డుపడని కారిడార్లను వదిలేలా చట్టపరమైన, పటిష్టమైన విధానాలను తీసుకురావాలి. గాలి ప్రసరణకు ప్రాధాన్యతనిస్తూ జోనింగ్ నిబంధనలను కఠినతరం చేయాలి. పటిష్టమైన ఫైర్‌సేఫ్టీ ఆడిట్‌లను నిరంతరం నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలుతీసుకోవడంద్వారా మాత్రమే ఇలాంటి విషాదాలను శాశ్వతంగా నివారించగలం. పౌరులలో కూడా భద్రత పట్ల అవగాహన పెరగాలి. మూలాల్లో ఈ మార్పులు రానంతవరకు, ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్స్‌గ్రేషియాలు ప్రకటించడం మినహా మనం చేయగలిగింది ఏమీ ఉండదు. ●

# ఒత్తిడి తగ్గించాలంటే పరీక్షలే తీసేయాలా?

తిప్పర్తి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి బోర్డు పరీక్షలను కొనసాగించాలా లేదా అన్న చర్చ ఇటీవల విద్యా రంగంలో వేడెక్కిన అంశంగా మారింది. విద్యార్థులపై మానసిక ఒత్తిడిని తగ్గించాలన్న ఉద్దేశంతో కొందరు బోర్డు పరీక్షలను రద్దు చేయాలని సూచిస్తుండగా, మరికొందరు ఇది విద్యా ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని సమగ్రంగా విశ్లేషించడం అవసరం. 10వ తరగతి బోర్డు పరీక్షలు భారత విద్యావ్యవస్థలో ఒక కీలక మైలురాయిగా భావించబడతాయి. విద్యార్థి విద్యా ప్రయాణంలో ఇది మొదటి ప్రధాన పరీక్ష. ఈ పరీక్ష ద్వారా విద్యార్థి తన విద్యా స్థాయిని అంచనా వేసుకోవడమే కాకుండా, భవిష్యత్తు విద్యా దిశను నిర్ణయించుకునే అవకాశం పొందుతాడు. బోర్డు పరీక్షలు ఉండటం వల్ల విద్యార్థుల్లో ఒక విధమైన బాధ్యతాభావం, క్రమశిక్షణ పెరుగుతాయి. లక్ష్యాన్ని చేరుకోవాలనే తపన వారికి కష్టపడి చదవడానికి ప్రేరణగా నిలుస్తుంది. అయితే, బోర్డు పరీక్షలపై ఉన్న ఒత్తిడి కూడా చిన్న విషయంకాదు. చాలా మంది విద్యార్థులు ఈ పరీక్షల కారణంగా మానసికంగా ఆందోళనకు గురవుతున్నారు. కొన్నిసార్లు ఈ ఒత్తిడి వారి ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో పరీక్షలను రద్దు చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించవచ్చని కొందరు భావిస్తున్నారు. అంతేకాకుండా, నిరంతర మూల్యాంకన విధానాల ద్వారా విద్యార్థి సామర్థ్యాన్ని సమగ్రంగా అంచనా వేయవచ్చని వాదిస్తున్నారు. కానీ, బోర్డు పరీక్షలను పూర్తిగా రద్దు చేయడం అనేది సరికాని నిర్ణయంగా భావించవచ్చు. ఎందుకంటే, పరీక్షలు లేకపోతే విద్యార్థుల్లో చదువుపై ఉన్న శ్రద్ధ తగ్గే అవకాశం ఉంది. ఒక స్పష్టమైన లక్ష్యం లేకపోతే చాలా మంది విద్యార్థులు నిర్లక్ష్యంగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యపట్ల అవగాహన తక్కువగా ఉన్న చోట్ల, బోర్డు పరీక్షలు ఒక ప్రధాన ప్రేరణగా పనిచేస్తాయి. అవి



లేకపోతే విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కోల్పోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా, బోర్డు పరీక్షలు విద్యార్థుల మధ్య పోటీ భావనను పెంచుతాయి. ఈ పోటీ భావన వల్లవారు తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నిస్తారు. పరీక్షలు లేకుండాపోతే ఈ పోటీ తగ్గిపోవచ్చు. దీని వల్ల విద్యా ప్రమాణాలు క్రమంగా పడిపోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఉపాధ్యాయుల దృష్టిలో కూడా బోర్డు పరీక్షలు ఒక నియంత్రణ సాధనంగా పని చేస్తాయి. పరీక్షలు ఉండటం వల్ల వారు సిలబస్‌ను సమయానికి పూర్తి చేయడానికి కృషి చేస్తారు. విద్యార్థులను కూడా సమర్థంగా సిద్ధం చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తారు. పరీక్షలు లేకుండా పోతే ఈ క్రమశిక్షణలో లోపం వచ్చే అవకాశం ఉంది. అయితే, దీనికి ప్రత్యామ్నాయాలు లేవనుకోవడం కూడా సరికాదు. పరీక్షల ఒత్తిడిని తగ్గించడానికి బోర్డు పరీక్షల రూపాన్ని మార్చడం ఒక మంచి పరిష్కారంగా ఉండవచ్చు. ఉదాహరణకు, ఒక్కసారి జరిగే భారీ పరీక్షకు బదులుగా, సెమిస్టర్ విధానం లేదా బహుళ చిన్న పరీక్షల ద్వారా విద్యార్థుల పనితీరునుఅంచనా వేయవచ్చు. అలాగే, ప్రాజెక్టులు, ప్రాక్టికల్స్, ప్రెజెంటేషన్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయవచ్చు. ఇక మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పాఠశాలల్లో కౌన్సెలింగ్ సదుపాయాలను పెంచడం అవసరం. విద్యార్థులకు ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్పించడం కూడా ముఖ్యం. పరీక్షల వల్ల కలిగే భయాన్ని తగ్గించడంద్వారా వారు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలుగుతారు. సారాంశంగా చెప్పాలంటే, 10వ తరగతి బోర్డు పరీక్షలను పూర్తిగా రద్దుచేయడం కంటే, వాటిని సమర్థవంతంగా పునర్నిర్మించడం సమంజసం. విద్యార్థుల్లో భయం తగ్గిస్తూ, చదువుపై ఆసక్తి పెంచేవిధంగా వ్యవస్థను రూపుదిద్దాలి. విద్యా ప్రమాణాలు నిలబెట్టడం, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడడం ఈరెండింటి మధ్య సమతౌల్యం సాధించడం ప్రభుత్వానికి, విద్యావేత్తలకు పెద్ద సవాల్. సరైన నిర్ణయం తీసుకుంటేనే భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్య అందించగలుగుతాం. ●

# అప్పుల ఊబిలోకి జారిపోతున్నామా?

ఇస్కా రాజేష్ బాబు

సామాన్యులే కాకుండా ప్రభుత్వాలు సైతం అప్పులు లేనిదే ముందుకు వెళ్లలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ అప్పులు ప్రపంచ దేశా ఆర్థిక వ్యవస్థల గమనాన్ని నిర్దేశిస్తున్నాయి. సామాజిక సంక్షేమం మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక స్థిరత్వం కోసం దేశాలు చేస్తున్న అప్పులు అతి భారీ స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి వెల్లడించిన గణాంకాల ప్రకారం 2025-26 నాటికి ప్రపంచ దేశాల మొత్తం అప్పు 110.9 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ అప్పులో ఎక్కువ భాగం ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాల్లోనే ఉండటం గమనార్హం. దేశంలోని 147 కోట్ల మంది జనాభాలో ప్రతి ఒక్కరిపై ఈ ఏడాది మార్చి నాటికి రూ.1.34 లక్షల అప్పుంది. ఇది వ్యక్తులు చేసిన అప్పు కాదు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రుణం. అయినప్పటికీ ఈ సంవత్సరం (2026-27) కూడా భారీ స్థాయిలో అప్పులుచేయాల్సి వస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14.61 లక్షల కోట్ల అప్పులు చేసిన కేంద్రం రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ.17.2 లక్షల కోట్ల రుణాలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రుణానికి 17 శాతం ఎక్కువ కావడం గమనార్హం. 2026 27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ.53.47 లక్షల కోట్లకు బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇందులో మార్కెట్ నుంచి మొత్తం రూ.17.2 లక్షల కోట్లు సేకరించాల్సి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల వెల్లడించారు. 2025-26 సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం మొత్తం అప్పులు రూ.1,97,18,016 కోట్లు కాగా మార్చి 2027 నాటికి ఇది 2,14,82,050 కోట్లకు చేరనుంది. ఇక జీడీపీలో రుణ నిష్పత్తిని 55.6 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ నిష్పత్తి 2019లో 50 శాతంలోపే ఉంది. ఇక తాజా బడ్జెట్‌లో జీడీపీలో ద్రవ్యలోటును 4.3 శాతంగా అంచనా వేశారు. 2026 మార్చి 31నాటికి భారత కేంద్ర ప్రభుత్వం మొత్తం అప్పులు రూ. 197.18 లక్షల కోట్లకు (సుమారు ట్రిలియన్ డాలర్లు) చేరుకుంటాయని అంచనా వేశారు. ఇది 2026-27 ఆర్థిక సంవత్సరంలో మరింత పెరిగి రూ.214.82 లక్షల కోట్లకు చేరవచ్చని

మొత్తం అప్పు సుమారు 85శాతంగా ఉంది. 2026లో 2025-26 ఆర్థిక సంవత్సరంలోకేంద్ర ప్రభుత్వ అప్పులు రూ. 197.18 లక్షల కోట్ల నుండి 2026-27 నాటికి రూ.214.82 లక్షల కోట్లకు పెరుగుతాయని అంచనా. వ్యక్తిగత భారం:2026 ప్రారంభానికి, దేశంలోని ప్రతి పౌరుడిపై సుమారు రూ. 1.34 లక్షల అప్పు (కేంద్రం చేసిన రుణాల ప్రకారం)ఉంది. ద్రవ్యలోటు: 2025-26లో 4.4 శాతం, 2026-27 నాటికి 4.3 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2025-26 నాటికి 56.1శాతంగా



ఉన్న అప్పు జీడీపీ నిష్పత్తిని, 2026-27 నాటికి 55.6 శాతంకి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2026 మార్చి నాటికి అప్పులు రూ.7.46 లక్షల కోట్లకు చేరవచ్చని అంచనా వేశారు. 2026-27 బడ్జెట్‌లో గ్రాస్ మార్కెట్ బోరోయింగ్ (మొత్తం అప్పులు) సుమారు రూ. 17.2 లక్షల కోట్లుగా అంచనా వేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి తాజా గణాంకాల ప్రకారం ప్రపంచ దేశాల మొత్తం అప్పు 2025 నాటికి 110.9 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. అత్యధిక అప్పులు ఉన్న దేశాల జాబితాలో అమెరికా తొలి స్థానంలో ఉండగా, భారతదేశం 3.36 ట్రిలియన్ డాలర్లతో ఏడవ స్థానంలో ఉంది. ప్రభుత్వం తన రుణ నిష్పత్తిని 56.1 శాతం నుండి 55.6 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచంలోనే అత్యధిక ప్రభుత్వ అప్పులు ఉన్న దేశంగా అగ్రరాజ్యం అమెరికా తొలి స్థానంలో నిలిచింది. అమెరికా మొత్తం అప్పు 38.27 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ప్రపంచ మొత్తం అప్పులో మూడో వంతు కంటే ఎక్కువ కావడం గమనార్హం. నిరంతర బడ్జెట్ లోటు, పెరుగుతున్న వడ్డీ చెల్లింపులే ఇందుకు ప్రధాన కారణమని ఐఎంఎఫ్ పేర్కొంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా ఈ విషయంలో రెండో స్థానంలో నిలిచింది. ఈ డ్రాగన్ దేశం 18.68 ట్రిలియన్ డాలర్ల అప్పుల ఊబిలో ఉంది. చైనా అప్పులు 2025లో 13.6 శాతం వృద్ధితో అత్యంత వేగంగా పెరుగుతున్నట్లు ఐఎంఎఫ్ నివేదిక పేర్కొంది. రుణాల ఊబి జాబితాలో జపాన్ కూడా ఉంది. ఈ దేశం 9.83 ట్రిలియన్ డాలర్ల అప్పుతో 3వ స్థానంలో నిలిచింది. జపాన్ అప్పు దాని జీడీపీలో దాదాపు 230 శాతంగా ఉండటం ఆ దేశ ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతోంది. ఇక యూరప్ దేశాల్లోని యునైటెడ్ కింగ్‌డమ్ 4.09 ట్రిలియన్ డాలర్లతో 4వ స్థానం, ఫ్రాన్స్ 3.92 ట్రిలియన్ డాలర్లతో 5వ స్థానం, ఇటలీ 3.48 ట్రిలియన్ డాలర్లతో 6వ స్థానంలో నిలిచాయి. ఆయా దేశాల్లో సామాజిక సంక్షేమం, పింఛన్ల కోసం కోసం ఇబ్బడిముబ్బడిగా ఖర్చు చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఐఎంఎఫ్ నివేదికలో పేర్కొంది. అన్ని దేశాల మాదిరిగానే భారత్ కూడా అప్పులు ఇబ్బడిముబ్బడిగా తీసుకుంటోంది. అత్యధిక అప్పులు ఉన్న దేశాల జాబితాలో భారతదేశం 3.36 ట్రిలియన్ డాలర్లతో 7వ స్థానంలో నిలిచింది. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. దీంతో అభివృద్ధి పనుల కోసం చేసే ఈ అప్పు సాధారణమేనని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం ఒక సానుకూల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దేశ అప్పుల నిష్పత్తిని జీడీపీలో 56.1 శాతం నుండి 55.6 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇండియా తర్వాత స్థానాల్లో జర్మనీ 3.23 ట్రిలియన్ డాలర్లు, కెనడా 2.60 ట్రి.డా, బ్రెజిల్ 2.06 ట్రిలియన్ డాలర్ల అప్పులతో టాప్ 10 జాబితాలో నిలిచాయి. జర్మనీ ఆర్థిక క్రమశిక్షణ మారుపేరు. అయినప్పటికీ ఇంధన ఖర్చులు తదితర కారణాలతో అప్పులపాలైంది. కెనడా, బ్రెజిల్ బడ్జెట్ లోటు, ప్రాంతీయ రుణాల కారణంగా అప్పుల ఊబిలో చిక్కుకున్నాయి. ●

# యుద్ధ విరమణకు పాక్ ఆర్మీచీఫ్ మధ్యవర్తిత్వం

## ట్రంప్, ఇతర ఉన్నతాధికారులతో మునీర్ చర్చలు

## దౌత్యపరమైన పరిష్కారానికి యత్నాలు



**న్యూఢిల్లీ, మార్చి 24:** అమెరికా, ఇరాన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్, అమెరికా మధ్య ఉన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్తాన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు బ్రిటన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ ప్రత్యేక వ్యాసం రాసింది. ఇటీవల ట్రంప్‌తో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరిపారని, అమెరికా ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌లో జరుగుతున్న దాడుల్ని నివారించే ఉద్దేశంతో ఆసిమ్ మునీర్ ఆ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ట్రంప్ సర్కారులోని ఉన్నతాధికారులు, ఇరాన్ ఉన్నతాధికారులతో మునీర్ చర్చలు నిర్వహించారని, శాంతి నెలకొల్పే ఉద్దేశంతో ఆ చర్చలు జరిగినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొన్నది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇరాన్ సంక్షోభానికి దౌత్యపరమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ కథనంలో వెల్లడించారు. పాకిస్తాన్‌తో పాటు టర్కీ, ఈజిప్ట్ కూడా దౌత్యపరమైన మార్గాన్ని అనుసరిస్తున్నాయని ఆ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. అమెరికా తరపున పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీకూడా ఆ చర్చల్లో పాల్గొన్నారు. టెహ్రాన్‌తో పాటు అమెరికా కీలక నేతల మధ్య పరోక్షంగా చర్చలు నిర్వహిస్తున్నట్లు, దీని కోసం పాకిస్తాన్ అధికారులు చర్చలు చేపడుతున్నారని ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించింది. ఈ చర్చల్లో విట్‌కాఫ్‌తో పాటు జారెడ్ కుష్నర్ కూడా పాల్గొన్నారు. మరో వైపు రెండు రోజుల నుంచి చర్చలు జరుగుతున్నట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. కాని మిత్ర దేశాల నుంచి చర్చల సమాచారం అందుతున్నట్లు ఇరాన్ ఒప్పుకున్నది. తమతో సంప్రదింపులు జరుపుతున్న వారితో తమ విధానాన్ని వెల్లడిస్తున్నామని ఇరాన్ చెప్పింది. పాకిస్థాన్‌లో అమెరికా మిలిటరీ స్థావరాలు లేవని, దాని వల్లే ఇరాన్‌తో ఆ దేశం నేరుగా మధ్యవర్తిత్వ చర్చలు నిర్వహిస్తున్నదని కూడా మీడియా రిపోర్ట్‌లో వెల్లడించారు. అమెరికా దౌత్యవేత్తలు స్టీవ్ విట్‌కాఫ్, జేర్డ్ కుష్నర్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈ వారంలో పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌కు పర్యటించే అవకాశాలు ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొన్నది. ఇరాన్ అధికారులతో ఇస్లామాబాద్‌లో చర్చలు జరిగే అవకాశం ఉందని ఆ రిపోర్ట్‌లో తెలిపారు. అయితే శ్వేతసౌధం మాత్రం ఆ వార్తలపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. చాలా సున్నితమైన దౌత్య చర్చలు జరిగే అవకాశం ఉందని, మీడియా ద్వారానే అమెరికా చర్చలు జరిపే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. చర్చల గురించి అధికారిక ప్రకటన చేసే వరకు దేన్ని విశ్వసించరాదు అని వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లివిట్ పేర్కొన్నారు.

# అద్భుత అమెరికన్ గాయకుడు రోనీబోమాన్ కన్నుమూత



**న్యూయార్కు, మార్చి 24:** దశాబ్దాల పాటు అద్భుతమైన గాత్రంతో, భావోద్వేగపూరితమైన పాటలతో అలరించిన ప్రముఖ అమెరికన్ గాయకుడు రోనీ బోమాన్ (64) తుదిశ్వాస విడిచారు. గత శనివారం మధ్యాహ్నం టెన్నెస్సీలోని ఆష్‌ల్యాండ్ సిటీ సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్ ప్రమాదానికి గురైంది. తీవ్ర గాయాలైన ఆయన్ను వెంటనే నాష్‌విల్లేలోని వాండర్‌బిల్ట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇంటర్నేషనల్ బ్లూగ్రాస్ మ్యూజిక్ అసోసియేషన్ నుంచి మూడుసార్లు మేల్ వోకలిస్ట్ ఆఫ్ ది ఇయర్ (1995, 1998, 1999) అవార్డులను అందుకుని తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1990 నుంచి 2001 వరకు ఈ ప్రముఖ బ్యాండ్‌లో వోకలిస్ట్, బేస్ ప్లేయర్‌గా ఉండి, 90వ దశకంలో బ్లూగ్రాస్ మ్యూజిక్ కొత్త పుంతలు తొక్కేలా చేశారు. కేవలం గాయకుడిగానే కాకుండా, అద్భుతమైన పాటల రచయితగా కూడా రోనీ రాణించారు. ఆయన రాసిన పాటలను హాలీవుడ్ అగ్రశ్రేణి కంట్రీ మ్యూజిక్ స్టార్లు క్రిస్ స్టేపుల్టన్, కెన్నీ చెస్నీ, జార్జ్ స్ట్రెయిట్ వంటి వారు ఆలపించడం విశేషం. ముఖ్యంగా కెన్నీ చెస్నీ పాడిన నెవర్ వాంటెడ్ నథింగ్ మోర్ వంటి చార్ట్‌బస్టర్ సాంగ్ వెనుక రోనీ కలం ఉంది. రోనీ మృతి వార్త తెలియగానే బిలీ స్ట్రింగ్స్, జాన్ కార్టర్ క్యాష్, డీర్క్స్ బెంట్లీ వంటి ప్రముఖ సంగీతకారులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేశారు. ఆయన గదిలోకి వస్తే వెలుగు నిండేది.. బ్లూగ్రాస్ లోకంలో ఒక గొప్ప శకం ముగిసిందంటూ అభిమానులు నివాళులర్పిస్తున్నారు.

# ప్రపంచ కాలుష్య దేశాల్లో పాక్ నం.1

## ఆరోస్థానంలో భారత్

**ఇస్లామాబాద్, మార్చి 24:** ప్రపంచంలోని అత్యంత కాలుష్య కారక దేశంగా 2025లో పాకిస్థాన్ నిలిచింది. వాయు నాణ్యతను పర్యవేక్షించే స్విట్జర్లాండ్ సంస్థ ఐక్యూఎయిర్ మంగళవారం ఈ మేరకు ప్రకటన చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన పరిమితి కంటే ప్రమాదకమైన



పిఎం (పార్టిక్యులేట్ మ్యాటర్) 2.5 కణాల స్థాయిలు పాకిస్థాన్‌లో 13 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. ఆ దేశంలో గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉండడం వల్ల.. అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని వెల్లడించింది. అత్యంత కలుషితమైన దేశాల జాబితాలో బంగ్లాదేశ్, మధ్య ఆసియా దేశమైన తజికిస్థాన్ వరుసగా రెండు, మూడో స్థానాల్లో నిలిచాయి. ఈ జాబితాలో భారత్ ఆరో స్థానంలో ఉంది. మొత్తం 143 దేశాల్లో వాయ నాణ్యత పరీక్షలు నిర్వహించగా.. వాటిలో 130 దేశాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన వాయు నాణ్యత ప్రమాణాల అమల్లో విఫలమయ్యాయి. మరోవైపు ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలవడే నగరాల జాబితా-2025లో ఢిల్లీ సమీపంలోని 'లోని' నగరం మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ సగటు పిఎం 2.5 సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 112.5 మైక్రోగ్రాములుగా ఉంది. దీని తర్వాతి స్థానంలో చైనాలోని హోటాన్ (109.6 మైక్రోగ్రాములు) ఉంది. ప్రపంచంలో అత్యదికంగా కాలుష్యం వెలువడే 25 నగరాల్లో అన్నీ భారత్, పాకిస్థాన్, చైనాలోనే ఉండడం గమనార్హం. ప్రపంచ వ్యాప్తంగా కేవలం 14 శాతం నగరాలు మాత్రమే డబ్ల్యుహెచ్ఒ ప్రమాణాలను అందుకున్నాయి. వాటిలో ఆస్ట్రేలియా, ఐస్‌లాండ్, ఎస్టోనియా, పనామాలోని నగరాలు ఉన్నాయి.

# పెర్మనెంట్ కమిషన్‌కు మహిళా మిలిటరీ ఆఫీసర్లు అర్హులే: సుప్రీం తీర్పు




**న్యూఢిల్లీ, మార్చి 24:** సైనిక దళాల్లోని పర్మనెంట్ కమిషన్ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. మహిళా మిలిటరీ ఆఫీసర్లు పర్మనెంట్ కమిషన్‌కు అర్హులు అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు అసాధారణ అధికారులను వినియోగించుకున్నది. షార్ట్ సర్వీస్ కమీషన్(ఎస్ఎస్సీ) కింద రిక్రూట్ అయిన మహిళా ఆఫీసర్లు పర్మనెంట్ కమిషన్ పొందేందుకు అర్హులని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. మిలిటరీ ప్రమోషన్ల విధానంలో ఉన్న వ్యవస్థీకృత లోపాలను కోర్టు ఎత్తి చూపింది. మహిళా ఎస్ఎస్‌సీ ఆఫీసర్లకు పర్మనెంట్ కమిషన్‌ను ఇవ్వకపోవడం విధాన నిర్ణయం లోపమని కోర్టు చెప్పింది. ప్రతి ఏడాదికి కేవలం 250 మంది మహిళా ఆఫీసర్లకు పర్మనెంట్ కమిషన్ ఇవ్వాలన్న నిబంధనను కూడా కోర్టు కొట్టిపారేసింది. ఆ నిర్ణయం ఏకపక్షంగా ఉందని, దాంట్లో పవిత్రత లేదని కోర్టు పేర్కొన్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మిలిటరీలో లింగ సమానత్వాన్ని సూచిస్తున్నది. పర్మనెంట్ కమిషన్ పొందినవారు రిటైర్మెంట్ వయసు వరకు విధులు నిర్వర్తించవచ్చు. సైన్యంలో ఉన్నత పదువులను గతంలో కేవలం పురుషులకు మాత్రమే ఇచ్చేవారు.

అయితే తాజా తీర్పుతో మహిళలకు కూడా అత్యున్నత హోదా దక్కే అవకాశాలు ఉన్నాయి. పర్మనెంట్ కమిషన్ అనేది తమకే ఉంటుందన్న భావనలో మేల్ షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్లు ఉండరాదు అని కోర్టు చెప్పింది. మహిళా ఆఫీసర్ల పట్ల ఉన్న వివక్ష.. అది విధాన రూపకల్పన లోపమని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మహిళా ఆఫీసర్లకు చెందిన వార్షిక విశ్వసనీయ నివేదిక(ఏసీఆర్)లను మిలిటరీ ఆఫీసర్లు చాలా తేలికగా తీసుకుంటున్నట్లు కోర్టు చెప్పింది.

# 53 లక్షల మెట్రిక్‌టన్నుల రిజర్వు ఇంధనం సిద్ధం

## రాజ్యసభలో ప్రధాని మోడీ.. నేడు అఖిలపక్షం భేటీ



**న్యూఢిల్లీ, మార్చి 24:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోడీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమ మంగళవారాల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో ఆయన ప్రసంగించారు. ఇరాన్ సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు మోడీ అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ధీటుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్‌ను ఎదుర్కొన్న రీతిలో రాబోయే రోజులకు సిద్ధం అయి ఉండాలన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల ఆ సంఖ్యను 65 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం సుమారు 70 వేల కోట్లు కేటాయించి నట్లు చెప్పారు. ఇవాళ రాజ్యసభలో కూడా మోదీ ఈ అంశాలనే ప్రస్తావించారు. అన్ని వనరుల నుంచి గ్యాస్‌ను, క్రూడ్ ఆయిల్‌ను సమీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోడీతెలిపారు. పశ్చిమా సియాలో యు ద్ధం వల్ల తీవ్ర ఎనర్జీ సంక్షోభం ఏర్పడిందని, ఆ సంక్షోభాన్ని తట్టుకునే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. చర్చలు, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేయాలని ఆయన కోరారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఒకవేళ పశ్చిమాసియా పరిస్థితులు సుదీర్ఘ కాలం కొనసాగితే అప్పుడు పరిస్థితులు భయానకంగా ఉంటాయన్నారు.

# అమెరికా నిలిపివేసినా మేం దాడులు ఆపం!


## ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**జెరూసలెం, మార్చి 24:** ఇరాన్ పై దాడులు ఆపేదిలేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తేల్చిచెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో సుదీర్ఘ ఫోన్ కాల్ సంభాషణ తర్వాత నెతన్యాహు ఈ పకటన చేశారు. ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నామని, హిజ్బుల్లాపై బలమైన దాడులు కొనసాగిస్తున్నామని వివరించారు. ఇరాన్ తో చర్చలు సానుకూలంగా కొనసాగుతున్న క్రమంలో ఆ దేశంపై 5 రోజుల పాటు దాడులు జరపబోమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికా దాడులు ఆపినప్పటికీ తాము మాత్రం ఆపబోమని నెతన్యాహు స్పష్టం చేశారు. ఇరాన్ నుంచి వస్తున్న క్షిపణి దాడులను ఎదుర్కోవడం, లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడుల వ్యూహంపై ట్రంప్, నెతన్యాహు ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో, శాంతి ఒప్పందం దిశగా కూడా ఇరువురు నేతలు చర్చలు జరిపినట్లు సమాచారం. లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలను తగ్గించి, బందీల విడుదలకు మార్గం సుగమం చేసే ప్రణాళికపై దృష్టి సారించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ భద్రతకు అమెరికా పూర్తి మద్దతు కొనసాగుతుందని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఈ చర్చల్లో కేవలం సైనిక, దౌత్యపరమైన అంశాలే కాకుండా ఇరాన్ సాగిస్తున్న సమాచార యుద్ధం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది.

అమెరికా, ఇజ్రాయెల్ నాయకులను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ విడుదల చేస్తున్న ఏఐ వీడియోలు, మీమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని అమెరికా నిర్ణయించినట్లు సమాచారం.

కాగా, ఒకవైపు శాంతి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, మరోవైపు ఇరాన్ తన వైఖరి మార్చుకోకపోవడం, ఇజ్రాయెల్ సైనిక చర్యలు కొనసాగించడం వంటి పరిణామాలతో పశ్చిమాసియాలో ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఎయిర్ కెనడా ప్రమాదంలో 100 మీటర్లు ఎగిరిపడిన ఫ్లైట్ అటెండెంట్!



**న్యూయార్క్, మార్చి 24:** న్యూయార్క్‌లోని లార్గ్వార్డియా విమానాశ్రయంలో ఎయిర్ కెనడా ఎక్స్‌ప్రెస్ విమానం రన్‌వేపై ఫైర్ ట్రక్కును ఢీకొన్న సమయంలో ఒక విమాన సిబ్బంది సీటుతో సహా విమానం నుంచి ఏకంగా 330 అడుగుల దూరం ఎగిరి పడ్డారు. అంత ఎత్తు నుంచి, అత్యంత వేగంతో పడిపోయినప్పటికీ సిబ్బంది ప్రాణాలతో బయటపడటం విశేషం. ఎయిర్ కెనడాలో లీడ్ ఫ్లైట్ అటెండెంట్‌గా పని చేస్తున్న సోలెంజ్ ట్రెంబ్లే ఈ ప్రమాదంలో మృత్యుంజయురాలిగా నిలిచారు. విమానం ఫైర్ ఇంజిన్‌ను ఢీకొన్న తీవ్రతకు విమానం వెనుక భాగం దెబ్బతిని ఆమె కూర్చున్న జంప్ సీటు ఊడి బయటకు పడింది. రన్‌వేపై సుమారు 100 మీటర్ల దూరంలో ఆమె ఎగిరి పడ్డారు. అయితే రెస్క్యూ టీమ్ అక్కడికి చేరుకునే సమయానికి ఆమె ఇంకా తన సీటుకే అంటుకుని ఉండటం చూసి అధికారులు విస్మయానికి గురయ్యారు. ఈ ఘటనలో ఆమె కాలు విరిగినప్పటికీ ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం నిజమైన అద్భుతం అని ఆమె కుమార్తె సారా లెపైన్ వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోలెంజ్ ట్రెంబ్లేకు శస్త్రచికిత్స చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో జరిగిన పొరపాటే కారణమని ప్రాథమికంగా తేలింది. రన్‌వేపై వేరొక విమానంలో వింత వాసన వస్తోందన్న ఫిర్యాదుతో ఫైర్ ట్రక్కుకు అనుమతి ఇచ్చిన కంట్రోలర్ అదే సమయంలో ల్యాండ్ అవుతున్న ఎయిర్ కెనడా విమానాన్ని గమనించలేక పోయారు. ఈ ఘోర ప్రమాదంలో విమానాన్ని నడుపుతున్న పైలట్లు ఇద్దరూ ప్రాణాలు కోల్పోగా మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతులు ఇద్దరూ ఆంటోయిన్ ఫారెస్ట్, మాకెంజీ గుంతర్‌లుగా అధికారులు గుర్తించారు. కెనడాకు చెందిన వీరిద్దరూ తమ కెరీర్‌ను ఇప్పుడిప్పుడే ప్రారంభించగా తొలి నాళ్లలోనే ప్రాణాలు కోల్పోవడాన్ని వారి కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. అమెరికాలో ప్రస్తుతం నెలకొన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల కొరత. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఏర్పడిన సిబ్బంది కొరత కూడా ఈ ప్రమాదానికి పరోక్ష కారణాలని నిపుణులు భావిస్తున్నారు.

# పర్షియన్ గల్ఫ్‌లో సిద్ధంగా ఎల్పీజి ట్యాంకర్లు - ఇరాన్‌తో కేంద్రం చర్చలు!



**న్యూఢిల్లీ, మార్చి 24:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో ఉండటంతో ఎల్పీజి కొరత రాకుండా చూసుకునేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. పర్షియన్ గల్ఫ్‌లో నిలిచిన మరికొన్ని ట్యాంకర్లను హోర్మూజ్ జలసంధి దాటించేందుకు ఇరాన్ అధికారులతో కేంద్రం చర్చలు జరుపుతోంది. అవి ఒకే అయితే ఆరు ట్యాంకర్లు భారత్‌కు చేరుకుంటాయి. 3,00,000 టన్నుల ఎల్పీజి అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత్ నౌకలకు దీర్ఘకాలిక గ్యారెంటీ లేకపోవడంతో ఎప్పటికప్పుడు ఇరాన్‌తో చర్చలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే అంతర్గత పరిస్థితుల దృష్ట్యా నౌకల అనుమతుల విషయంలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ నిర్ణయం తీసుకోవడం ఆలస్యమవుతోంది. ఇదిలా ఉంటే ఎల్పీజిని మోసుకొస్తోన్న జగ్ వాసంత్, పైన్ గ్యాస్ ట్యాంకర్లు హోర్మూజ్‌ను దాటి, ఇప్పటికే అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అవి కొన్ని రోజుల్లో భారత్‌కు చేరుకోనున్నాయి. కాగా తమ అధికారులతో సమన్వయం చేసుకొంటూ తటస్థ దేశాల నౌకలు హార్మూజ్ మీదుగా వెళ్లవచ్చని ఇరానియన్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్ అధికారులు సహకార వైఖరిని అవలంబిస్తున్నారని భారత ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వ్యాఖ్యల నేపథ్యంలో హార్మూజ్ నుంచి నౌకల రాకపోకల విషయంలో కాస్త సానుకూలత కనిపిస్తోంది.



# 297 హామీలతో అన్నాడిఎంకె మేనిఫెస్టో

## - అమ్మస్కూటీకి రూ.25వేలు సబ్సిడీ - ప్రతి ఇంటికి ఉచిత రిఫ్రిజిరేటర్ - రేషన్‌కార్డు ఉన్న కుటుంబానికి ప్రతినెల రూ.2వేలు బదలీ

**చెన్నై, మార్చి 24:** తమిళనాడులో ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఉచిత పథకాల వేలం షురూచేసాయి. ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే తన ఎన్నికల మేనిఫెస్టోను మంగళవారం ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి ఉచితంగా రిఫ్రిజిరేటర్, మహిళలకు అమ్మ టూవీలర్ పథకం కింద స్కూటీ కోసం రూ.25 వేలు సబ్సిడీ అందజేస్తామని హామీ ఇచ్చింది. అన్నాడిఎంకె మేనిఫెస్టోలో మొత్తం 297 హామీలు కుమ్మరించింది. అమ్మ స్కూటీతో ఏటా 5 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొంది. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి నెలకు రూ.2,000 నేరుగా ఖతాలకు బదిలీ చేస్తామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి తెలిపారు. పేదలకు అమ్మ ఇల్లును నిర్మించనున్నట్టు తెలిపారు. రేషన్‌తో పాటు కిలో కంది పప్పు, లీటర్ వంట నూనె కూడా ఇస్తామని తెలిపింది. మహిళలతో పాటు పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్టు అన్నాడీఎంకే పేర్కొంది. తొలిసారి ఎన్నికల్లో పోటీచేస్తున్న నటుడు విజయ్ పార్టీ ఉచిత హామీల్లో పోటీ పడుతున్న సంగతి తెలిసిందే.

# మంటల్లో పశ్చిమాసియా

## ఉద్దేశపూర్వకంగానే వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు!



**టెహ్రాన్, మార్చి 24:** అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారం గా.. హార్మూజ్ జల సంధి, దాని పరిసర ప్రాంతాల్లో ప్రయాణించే నౌకలే లక్ష్యంగా ఇరాన్ ఇటీవల భీకర దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ దళాలు ఉద్దేశ పూర్వకంగానే ఈ దాడులు చేశాయని తాజాగా హ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. ఇది యుద్ధ చట్టాలను ఉల్లంఘించడమేనని అభిప్రాయపడింది. ఈ నెల 11న అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, థాయ్‌లాండ్‌లోని షిప్పింగ్ కంపెనీకి చెందిన మయూరీ నారీ అనే రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ దళాలు చేసిన దాడుల గురించి ప్రస్తావించింది. ఇది తమ పనేనని ఆ దేశ అధికారులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసింది. దాడికి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోలు కూడా పోస్టు చేసినట్లు తెలిపింది. ఈ నెల 1 నుంచి 17 మధ్య హార్మూజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లలో మొత్తం 16 సార్లు దాడులు జరిగినట్లు తెలిపింది. దీంతో మొత్తం 17 వాణిజ్య నౌకలకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. ఈ ఘటనల్లో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 10 మంది గాయపడ్డారని తెలిపింది. నలుగురు గల్లంతైనట్లు పేర్కొంది. ఇరాన్ ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్న ఈ నౌకలు పౌర వాణిజ్య నౌకలుగా గుర్తించినట్లు తెలిపింది. యుద్ధంలో పౌరులు, వారి మౌలిక సదుపాయాలపై ప్రత్యక్ష దాడులు చేయడం అంతర్జాతీయ మానవతా చట్టాలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. నిర్లక్ష్యంగా ఇలా యుద్ధ చట్టాలను ఉల్లంఘించిన వారు విచారణను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

# 'ఇరాన్‌పై దాడి చేయమని చెప్పింది నువ్వేగా'..

## పీట్ హెగ్సెత్‌పై నెట్టేసిన ట్రంప్!



**వాషింగ్టన్, మార్చి 24:** ఇరాన్‌పై యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న విభిన్న ప్రకటనలు గందరగోళానికి దారితీస్తున్నాయి. యుద్ధం నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శల నుంచి తప్పించుకునేందుకు.. పక్కవారిపై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కన్పిస్తోంది. తాజాగా ఇరాన్‌పై దాడి చేయమని తొలుత యుద్ధ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ పేర్కొన్నట్లు ట్రంప్ తెలిపారు. టెన్నెసీలో జరిగిన ఓ రౌండ్‌టేబుల్ సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేముందు కొందరు అధికారులతో తాను జరిపిన చర్చల గురించి వివరించారు. 'నేను పీట్‌తో సహా అనేకమంది యుఎస్ అధికారులకు ఫోన్ చేశాను. పశ్చిమాసియాలో నెలకొన్న సమస్య గురించి వివరించా. కొన్ని రోజులపాటు సైన్యంతో అక్కడ పోరాడి.. ఆ సమస్యను పరిష్కరించే విషయాన్ని ప్రస్తావించా' అని ట్రంప్ వెల్లడించారు. టెహ్రాన్‌పై దాడికి తొలుత పీట్ హెగ్సెతే మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. తన పక్కన కూర్చున్న హెగ్సెత్‌ను ప్రస్తావిస్తూ.. 'పీట్.. ఈ విషయంపై మొదటగా మాట్లాడింది మీరే అను కుంటున్నా. 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు. కాబట్టి.. మనం దాడి చేద్దాం' అని మీరే అన్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన వ్యా ఖ్యలు ప్రస్తుతం నెట్టింట తీవ్ర చర్చకు దారితీశాయి. కాగా.. దీనిపై హెగ్సెత్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇక, ఇరాన్‌తో యుద్ధంపై ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అంత ఆసక్తిగా లేరని స్పష్టం చేశారు. ఇరాన్‌పై తమ దాడులకు ప్రతీకారంగా.. గల్ఫ్ దేశాలన్నింటినీ ఆ దేశం లక్ష్యంగా చేసుకోవడం తమను ఆశ్చర్యపరిచిందన్నారు. దీని గురించి తాము ఆలోచించలేదన్నారు.

# అమెరికాతో చర్చలకు ఇరాన్ సుముఖమే!

## ఇరాన్ సుప్రీం కమాండర్‌స్థాయిలోనే నిర్ణయం



**టెహ్రాన్, మార్చి 24:** అమెరికా, ఇజ్రాయెల్‌లతో శత్రుత్వం కొనసాగిస్తున్న ఇరాన్ వైఖరిలో అనూహ్య మార్పు చోటుచేసుకున్నట్టు కనిపిస్తోంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికాతో ప్రత్యక్ష చర్చలకు సిద్ధమని ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు ఇజ్రాయెల్, అరబ్ నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ పరిణామం ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ స్వయంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ, సైనిక శక్తి తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భారీ వినాశనం నుంచి దేశాన్ని కాపాడటంతో పాటు, తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు మొజ్తబా ఈ శాంతియుత మార్గాన్ని ఎంచుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ఆంక్షలు, ఇజ్రాయెల్ దాడుల నుంచి బయటపడాలంటే చర్చలే సరైన మార్గమని ఆయన నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ నిర్ణయానికి ఇరాన్‌లోని సంప్రదాయవాద శక్తులు, ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్ జీసీ) నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చర్చలు సఫలమైతే, పశ్చిమాసియాలో నెలలుగా సాగుతున్న రక్తపాతం ఆగిపోతుంది. లెబనాన్, గాజా, యెమెన్‌లలోని ఘర్షణలు కూడా సద్దుమణిగే వీలుంది. ఈ పరిణామం ప్రపంచ ఇంధన మార్కెట్లపై కూడా సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# యుద్ధచట్టాలను ఉల్లంఘించిన ఇరాన్!

## హ్యూమన్‌రైట్స్ వాచ్ వెల్లడి

**న్యూయార్క్, మార్చి 24:** హర్మూజ్ జలసంధి, దాని పరిసర ప్రాంతాల్లో ప్రయాణించే నౌకలపై ఇరాన్ ఉద్దేశపూర్వకంగా దాడులు చేసి యుద్ధ చట్టాలను ఉల్లంఘించిందని హ్యూమన్‌రైట్స్ వాచ్ తెలిపింది. గత నెల 28న ఇరాన్, ఇజ్రాయెల్ అమెరికా యుద్ధం ప్రారంభమైంది. ఆ తర్వాత హార్మూజ్ జలసంధి, సమీపంలోని నౌకలు లక్ష్యంగా ఇరాన్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడులు చేసింది తామేనని ఇరాన్ అధికారులు కూడా ప్రకటించిన విషయాన్ని హ్యూమన్ రైట్స్ వాచ్ గుర్తు చేసింది. వీటిని పౌర వాణిజ్య నౌకలుగా గుర్తించినట్లు వెల్లడించింది. యుద్ధంలో పౌరులు, వారి మౌలిక సదుపాయాలపై ప్రత్యక్ష దాడులు చేయడం అంతర్జాతీయ మానవతా హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఉల్లంఘనలకు పాల్పడిన వారు విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, థాయ్‌లాండ్‌లోని షిప్పింగ్ కంపెనీకి చెందిన మయూరి నారీ అనే రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ దళాలు మార్చి 11వ తేదీన దాడి చేసిన విషయం తెలిసిందే. దాడులకు పాల్పడింది తామేనని ఇరాన్ అధికారులు ప్రకటించారు. ఇందుకు సంబంధించి వీడియోలు, ఫొటోలను కూడా పోస్టు చేశారు. ఈ విషయాలను గుర్తు చేసిన హ్యూమన్ రైట్స్ వాచ్, ఇరాన్ యుద్ధ చట్టాలను ఉల్లంఘించిందని ఆరోపించింది. ఈ నెల 1 నుంచి 17వ తేదీ మధ్య కాలంలో హార్మూజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లలో మొత్తం 16సార్లు దాడులు జరిగినట్లు తెలిపింది. దీనితో మొత్తం 17 వాణిజ్య నౌకలకు నష్టం వాటిల్లినట్లు తెలిపింది. ఈ ఘటనల్లో మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, పదిమంది గాయపడ్డారని, నలుగురు గల్లంతయ్యారని తెలిపింది. ఇరాన్ ఉద్దేశపూర్వకంగా ఈ దాడులు చేసిందని, కానీ ఇవి పౌర వాణిజ్య నౌకలుగా గుర్తించినట్లు తెలిపింది.

25-3Pg6exHMNWJQE.qxd:25-3Pg6exHMNWJQE.qxd 25/03/26 11:57 PM Page 1





## శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని ఉత్తమ ప్రయోగశాలగా తీర్చిదిద్దాలి

### టిటిడి జెఇఒ డాక్టర్ శరత్

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని ఉత్తమమైన ప్రయోగశాలగా అభివృద్ధి చేయాలని టిటిడి జెఇఒ డాక్టర్.ఎ. శరత్ అధికారులను సూచించారు. చంద్రగిరి నియోజకవర్గం శ్రీనివాస మంగాపురం సమీపంలోని నరసింగాపురంలో ఉన్న ఫార్మసీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మసీ 19 ఎకరాల విస్తీర్ణంలో ఉందని తెలిపారు. ఇందులో సమగ్రంగా హెర్బల్ మెడిసిన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు, వాటికి అవసరమైన మొక్కలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులు, అలాగే బయట నుంచి తీసుకొస్తున్న ఔషధ మొక్కల వివరాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బయట నుంచి ఔషధ మొక్కలపై ఆధారపడే విధానాన్ని తగ్గించి, ఫార్మసీ భూమిలోనే ప్రణాళికాబద్ధంగా మొక్కలను పెంచి, అవసరమైన ముడి పదార్థాలను ఇక్కడే మరింత నాణ్యంగా ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మసీ భూమిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి, హెర్బల్ మెడిసిన్ ప్లాంట్‌గా అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రస్తుతం పెంచుతున్న మొక్కలు, బయట నుంచి తెచ్చే మొక్కల వివరాలు సేకరించి, వాటిని ఎంతవరకు తగ్గించవచ్చో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ భూమిని ప్రయోగశాలలా అభివృద్ధి చేసి, ఆకులు, వేర్లు, చెక్కలు వంటి ఔషధ భాగాలకు అవసరమైన మొక్కలను ఇక్కడే పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్ష అనంతరం ఫార్మసీలో తయారు చేస్తున్న ఉత్పత్తులను, యంత్రాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.

## తిరుపతిలో సచివాలయం ఉద్యోగి పై దాడి



**తిరుపతి,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** పన్ను చెల్లించమని అడిగినందుకు సచివాలయ ఉద్యోగిపై యాజమాన్యం దాడికి దిగినట్లు పోలీసులకు ఫిర్యాదు. తిరుపతిలోని ప్రకాశం రోడ్‌లో ఉన్న సచివాలయం వద్ద మంగళవారం ఉదయం జరిగిన ఘటన. సచివాలయం అడ్మిన్ సెక్రటరీ నాగార్జునసి.ఎన్ ప్రింటర్ యాజమాన్యం పన్ను చెల్లించాలని వెళ్ళి అడిగారు. దీంతో అక్కడ సిబ్బంది. సి.ఎన్. ప్రింటర్స్‌కు సంబంధించిన వాళ్లు నాగార్జునపై దాడి చేసినట్లు తెలిపారు. మునిసిపల్ పన్ను 1.48 లక్షలు రూపాయలు కట్టాలని నాగార్జున అడిగాడు. దీంతో అతనిపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు. కార్పొరేషన్ సచివాలయం సిబ్బంది షాప్ ముందు నిరసనకు దిగారు. బాధితుడు నాగార్జున వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో ఎస్ఎన్ ప్రింటర్స్ యజమాని వసంత కుమార్ మరియు సిబ్బందిపై వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎయిమ్స్‌కు కేన్సర్‌ను కనిపెట్టే కొత్త యంత్రాలు

### న్యూక్లియర్ మెడిసిన్ విభాగంలో అధునాతన స్పెక్ట్‌సిటి సౌకర్యం, హైడోస్ థెరపీ వార్డు

**విజయవాడ, మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎయిమ్స్ న్యూక్లియర్ మెడిసిన్ విభాగంలో అధునాతన స్పెక్ట్‌సిటి సౌకర్యం, హైడోస్ థెరపీ వార్డు అందుబాటులోకి వచ్చాయి. ఎయిమ్స్ (మంగళగిరి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతేమ్ శాంతా సింగ్ చేతుల మీదుగా ఇవి ప్రారంభమయ్యాయి. దీంతో రోగుల సంరక్షణను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన ఎయిమ్స్ మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా, డాక్టర్ అహంతేమ్ శాంతా సింగ్ మాట్లాడుతూ, ఈ అధునాతన సౌకర్యాలు రోగులకు అందుబాటులో ఉండే ధరలతో ఉంటాయన్నారు. ఇది నాణ్యమైన తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని నొక్కి చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని వెనుకబడిన వర్గాల ప్రజల కోసం, అధునాతన రోగ నిర్ధారణ మరియు చికిత్సలో ఉన్న అంతరాలను పూడ్చడానికి సంస్థ యొక్క నిబద్ధతను ఈ చొరవ ప్రతిబింబిస్తుందని ఆయన హైలైట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో, న్యూక్లియర్ మెడిసిన్ విభాగం ఇప్పుడు పెట్ సిటీ, స్పెక్ట్రసిటీ అధికమోతాదు రేడియో న్యూక్లైడ్ థెరపీతో సహా సమగ్ర రోగ నిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందించడానికి పూర్తిగా సన్నద్ధమైంది. ఈ ప్రారంభోత్సవం తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో మరియు ఈ ప్రాంతంలో అధునాతన న్యూక్లియర్ మెడిసిన్ సేవలకు ప్రాప్యతను విస్తరించడంలో ఒక పెద్ద ముందడుగును సూచిస్తుంది. కొత్తగా ఏర్పాటు చేసిన గామా కెమెరా (స్పెక్ట్‌సిటి) ఉన్నత స్థాయి డయాగ్నస్టిక్ ఇమేజింగ్ సిస్టమ్. ఇది వివిధ అవయవాల ఫంక్షనల్ ఇమేజింగ్‌ను గుర్తిస్తుంది. ఈ అత్యాధునిక సాంకేతికత 30కి



పైగా రకాల స్కాన్‌ల ద్వారా వ్యాధిని ముందుగానే, కచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతుంది. తద్వారా సకాలంలో వైద్య జోక్యం చేసుకోవడానికి మరియు మెరుగైన క్లినికల్ ఫలితాలను సాధించడానికి వీలవుతుంది. సుమారు 10 కోట్ల వ్యయంతో సమకూర్చుకున్న అధునాతన పరికరాలు ఉన్నప్పటికీ, ఈ సంస్థ సమానమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి దృఢంగా కట్టుబడి ఉంది. అన్ని సామాజిక ఆర్థిక నేపథ్యాల రోగులకు అందుబాటులో ఉండేలా, డయాగ్నస్టిక్ స్కాన్‌ల ధరను సాధారణంగా రూ.150 నుండి రూ.1500 వరకు అత్యంత అందుబాటులో ఉంచారు. దీనికి అదనంగా, ముఖ్యంగా థైరాయిడ్ క్యాన్సర్ ఉన్న రోగుల కోసం అధునాతన రేడియోన్యూక్లైడ్ థెరపీని అందించడానికి ఒక హైడోస్ థెరపీ వార్డును ప్రారంభించారు. ఈ సౌకర్యం వ్యాధి తిరోగమన రేట్లను తగ్గించడంలోను,దీర్ఘకాలిక రోగ నివారణను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.



## 27న శ్రీరామనవమి ఆస్థానం

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో ఉగాది పర్వదినం ముగిసిన వారంరోజులకు 27వ తేదీ శ్రీరామనవమి పర్వదినం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గరుడాళ్వార్ సన్నిధిలో శుక్రవారం రాత్రి 9 గంటల నుండి 10 గంటల వరకు ఆస్థానం నిర్వహిస్తారు. అంతకు ముందు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. ఆస్థానం సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ జనన ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు.

**పట్టాభిషేక ఆస్థానం:**
శ్రీరామనవమి మరుసటిరోజు 28వతేదీ శనివారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు తిరుమల ఆలయంలో పట్టాభిషేక ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామచంద్రుని పట్టాభిషేక ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఫల,పుష్పాలతో,వివిధ రకాల కూరగాయలతో అలంకరిస్తారు.

## వైభవంగా కోదండరాముని రథోత్సవం

### రామనామ స్మరణతో మార్మోగిన తిరువీధులు



**తిరుపతి, మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి శ్రీకోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం ఉదయం స్వామి వారి రథోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ఉదయం 8.30 గంటలకు సీతా-లక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. భక్తుల రామనామ స్మరణతో తిరుపతి తిరువీధులు మార్మోగాయి. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన అనంతరం ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులుగా భావిస్తారు. ఈ విధంగా శరీరాన్ని రథంతో పోల్చడం ద్వారా శరీరం వేరని, ఆత్మ భిన్నమని తెలియజేసే ఆత్మ-అనాత్మ వివేకం కలుగుతుంది. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరిగింది. శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు.

### అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులకు

# యావజ్జీవ కారాగార శిక్ష

**అమలాపురం, మార్చి 24 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి:** డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓ యువతిపై చేసిన సామూహిక అత్యాచారం కేసులో ముగ్గురు నిందితులకు న్యాయస్థానం యావజ్జీవ కారాగారశిక్ష విధించింది. ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి.అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పర్యవేక్షణలో అల్లవరం పోలీసులు ఈకేసు విచారణ చేపట్టగా,విచారణ తరువాత నిందితులకు జీవిత ఖైదుతో పాటు మొత్తం అయిదులక్షల ఎనభై వేలు రూపాయలు జరిమానా విధించినట్లు అమలాపురం డిఎస్పీ టి.వి.ఎస్.కె.ప్రసాద్ వెల్లడించారు. 2021, ఏప్రిల్ 25న ఉప్పలగుప్తం మండలం గ్రామానికి చెందిన 21ఏళ్ల యువతి ఓడలరేవు బీచ్‌కు వెళ్లి వస్తుండగా, అల్లవరం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బొమ్మిడి వీరాబాబు, కొప్పనాతి వెంకటేశ్వర్లు, మల్లాడి తాతారావు అనే ముగ్గురు యువకులు ఆమెను అడ్డగించారు. ఆమెను చంపుతామని బెదిరించి,ఒకరి తర్వాత ఒకరు సామూహిక అత్యాచారానికి పాల్పడి, సెల్‌ఫోన్‌తో వీడియోలు,ఫోటోలు తీసి బాధితురాలిని వేధించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు అల్లవరం పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ సెక్షన్లు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది.అప్పటి ఎస్ఐ జి.ప్రభాకరరావు కేసు నమోదు చేయగా, డీఎస్పీ వై.మాధవరెడ్డి లోతైన దర్యాప్తు జరిపి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు పక్కా సాక్ష్యాధారాలను సేకరించి, ప్రాసిక్యూషన్ తరపున చార్జ్‌షీట్‌ను న్యాయస్థానానికి సమర్పించారు.10వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎస్.ఉమా సునందా, ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాలు పరిగణనలోకి తీసుకొని ముగ్గురు నిందితులకు యావజ్జీవ శిక్ష వేశారు. ఈకేసులో శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్ఐ జి.ప్రభాకరరావు,సి.ఐ వీరాబాబు,డీఎస్పీ వై.మాధవరెడ్డితోపాటు ప్రస్తుత అమలాపురం ఎస్.డి.పి.ఒ, టి.ఎస్.ఆర్.కే.ప్రసాద్,సి.ఐ డి.ప్రశాంత్ కుమార్,అల్లవరం ఎస్ఐ బి.సంపత్ కుమార్,కోర్టు లైజన్ సిబ్బంది హెచ్.సి డి.మురళి,కానిస్టేబుల్ సురేష్‌లను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు. మహిళలు, చిన్నారులపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని, కఠిన చర్యలు,కఠినశిక్షలు తప్పవని ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు.

# నకిలీ సర్టిఫికెట్ల రాకెట్ బట్టబయలు

### ఐదుగురు అరెస్ట్



**పులిచెర్ల, మార్చి 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా, పులిచెర్ల మండలంలో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి కోర్టుల్లో షూరిటీలుగా వినియోగిస్తున్న ముఠాను పోలీసులు బయటపెట్టారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పులిచెర్ల ఎంపీడీవో రాజశేఖర్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న కేసు నమోదు చేశారు. డీఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో కల్లూరు సీఐ ఎం. జయరామయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు దర్యాప్తు నిర్వహించారు. విచారణలో నిందితులు ఎంపీడీవో కార్యాలయం, చిన్నగొట్టిగల్లు పంచాయతీ కార్యదర్శి పేర్లతో నకిలీ సీలు తయారు చేసి, వాటితో నకిలీ సర్టిఫికెట్లు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడైంది. ఈ నకిలీ పత్రాలను ఉపయోగించి తిరుపతి, పాకాల, పీలేరు, పుంగనూరు, చిత్తూరు కోర్టుల్లో వివిధ కేసుల్లో సుమారు 200 మందికి పైగా నిందితులకు షూరిటీలను సమకూర్చినట్టు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి నకిలీ సీలు, ఇంక్‌ప్యాడ్లు, పెన్నులు, వాల్యుయేషన్ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులు పులిచెర్ల మండలం 106 రామిరెడ్డి గారిపల్లి డి. ఆంజనేయులు, సి. రవి, చిన్నగొట్టిగల్లు మండలం, జంగావాండ్లపల్లి నీల వెంకటరమణ, తిరుపతి, గాంధీపురం బ్రహ్మయ్య, తిరుపతి యాదవ కాలనీ బాలసుబ్రమణ్యంలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ ఆనందు, నాగరాజు, కానిస్టేబుల్స్ బావాజీ, మహేష్, వాసు, శ్రీనివాసులు విశేషంగా కృషి చేసినందుకు డీఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### ఏపూరు వద్ద 13 ఎర్రచందనం

# దుంగలు స్వాధీనం

### టాస్క్ ఫోర్స్ ఆదుపులో ఇద్దరు నిందితులు

**రాపూరు (నెల్లూరు), మార్చి 24, ప్రభాతవార్త :** మండలంలోని ఏపూరు గ్రామ హరిజనవాడ వద్ద మంగళవారం రైల్వే కోడూరు టాస్క్‌ఫోర్స్ వారు అక్రమ రవాణాకు సిద్దంగా వున్న 13 ఎర్రచందనం దుంగలను పట్టుకోని, ఇద్దరు నిందుతులను ఆదుపులోకి తీసుకున్నారు. ఎఆర్ఎస్ఐ చెన్నయ్య తన సిబ్బందితో కలసి దాడులు నిర్వహించి ఈ 13 ఎర్రచందనం దుంగలు పట్టుకోవడంతో పాటు సైదాదుపల్లి గ్రామానికి చెందిన గుంజి రమేష్, అంకయ్య అనే నిందితులను పట్టుకున్నట్లు సమాచారం, ఇందుకు సంబందించి మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.





## ఎస్సీల సమస్యలపై వెంటనే స్పందించాలి: జవహార్

**విజయవాడ, మార్చి 24 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహార్ సూచించారు. విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధికారులతో జవహార్ సమీక్షాసమావేశం నిర్వహించారు. రూల్‌ఆఫ్ రిజర్వేషన్, 23 ప్రభుత్వశాఖల సంబందించిన సంక్షేమపథకాల అమలు తీరును సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అట్రాసిటీ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా 51 అట్రాసిటీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ల్యాండ్‌కు సంబందించి 33, సర్వీస్ మేటర్‌కు 29, జనరల్ 45కేసులు పెండింగ్‌లో ఉన్నాయని జవహార్ తెలిపారు. విజయవాడ డివిజన్‌లోనే 27 అట్రాసిటీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మతం మారితే రిజర్వేషన్‌లు వర్తించవు అన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు గెడ్డాలు చేయకుండా వివక్షత పాటిస్తున్నారని, అటువంటి సంఘటనలు దృష్టికి వచ్చిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీలకు సమాజంలో గౌరవం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్యులకు కులపరమైన ఇబ్బందులు వస్తే వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మన దేశంలో ఎన్నో చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయని, ఇందులో అట్రాసిటీ చట్టంకూడా కొన్ని సందర్భాలలో దుర్వినియోగం చేసేవాళ్ళకు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు జవహార్ పేర్కొన్నారు. అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు.

### ఒంటిమిట్ట కోదండ రామాలయంలో

## వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**రాజంపేట, మార్చి24 ప్రభాతవార్త:** కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ఒంటిమిట్టలో నిర్వహించే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలోసంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుత్మంతుని సన్నిధులు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. కాగా ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాలు హరిద్రా ఘటనం (పసుపు దంచే కార్యక్రమం)తో బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోళ్ళు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పసుపు కొమ్ములను పోసి సాంప్రదాయ బద్దంగా రోలులో దంచనున్నారు. తద్వారా శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభమవుతాయి.

## కూటమి ప్రభుత్వం చెబుతున్నది ఒకటి చేస్తున్నది ఒకటి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ

**అనంతపురం, మార్చి 24 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ఇళ్ల పట్టాలు, పింఛన్ల విషయంలో ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరలేదని, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చెబుతున్నది ఒకటి వాస్తవంగా జరుగుతున్నది ఒకటని, పేదల సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్లకు ఆంధ్రాలో కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. పోరాటాల ఫలితంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డీటీకి ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ మంజూరు చేశాయని ఆయన వెల్లడించారు. మంగళవారం అనంతపురం ఆర్ డి ఒ కార్యాలయం ఎదుట నిర్వహించిన మహాధర్నాలో పాల్గొని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని రామకృష్ణ అన్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులు లక్షలాది మంది పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని, భర్త చనిపోయి రెండేళ్లు అయినా పింఛను రాని కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు లేని పేదలు రోడ్లపైకి వస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కనీసం ఒక సెంటు స్థలం ఇచ్చి కాలనీలు నిర్మించినప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇప్పటివరకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అమరావతిలో వేల ఎకరాలు భూమి సేకరిస్తున్న ప్రభుత్వం పేదలకు నివేశ స్థలాలు ఇవ్వడంలో విఫలమైందన్నారు. ఏపి మాజీ ప్రస్తుత సిఎంలకు ఎకరాలలో పెద్ద పెద్ద భవంతులు ఉంటే, పేదలకు కనీస స్థలం కూడా దక్కడం లేదని విమర్శించారు.

## ఇళ్ల ముంగిటే క్షయవ్యాధి

# నిర్ధారణ పరీక్షలు : మంత్రి సత్యకుమార్

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** ప్రజల ఇళ్ళముంగిటే క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి క్షణాల్లో ఫలితాలు వెల్లడించేలా ఏఐ అనుసంధానంతో పనిచేసే అత్యాధునిక హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే మిషన్‌లు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం అధికారులతో వర్చువల్‌గా క్షయవ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలను అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.20కోట్ల ఖర్చుతో 100 హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే మిషన్‌లను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రప్రభుత్వం గుర్తించిన 4,126 హాట్‌స్పాట్ గ్రామాల్లో వీటిని వినియోగిస్తామని తెలిపారు. ఈగ్రామాల్లో 14 ఎళ్ళు నిండిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. చేతితో తీసుకువెళ్ళే ఈయంత్రాలను జిల్లాకు 6నుండి 8 కేటాయిస్తామన్నారు. ఈయంత్రం సహాయంతో వ్యక్తుల ఛాతిని ఎక్స్‌రే తీస్తారని, దానిని కంప్యూటర్‌కు అనుసంధానించిన వెంటనే ఏఐ సహాయంతో సెకన్‌లలోనే రిపోర్టు వస్తుందన్నారు. ఈప్రక్రియలో ఒక్కో పరీక్షకు రెండునిముషాల సమయం పడుతుందని వివరించారు. ఈరిపోర్టు ఆధారంగా అవసరమైన వారికి కళ్ళెపరీక్షలు చేసి క్షయవ్యాధి నిర్ధారిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం వైద్యశాలలకు వచ్చిన వారికి పరీక్షలు చేసి టిబిని గుర్తిస్తున్నారని, దీనివల్ల ప్రాథమికస్థాయిలో క్షయవ్యాధి సోకినవారికి గుర్తించటంలో జాప్యం జరుగుతుందన్నారు. ఇంటర్నేట్ సదుపాయం లేకపోయినా ఈయంత్రాలు పనిచేస్తాయని మంత్రి వివరించారు. రాష్ట్రంలో 2025లో 78,416 టిబి కేసులు గుర్తించగా ఈఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 16,727 టిబి కేసులు గుర్తించామన్నారు. ప్రస్తుతం పాత కొత్తకేసులు కలిపి 40వేల మంది చికిత్స పొందుతున్నట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో టిబికేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. రాష్ట్రంలో 1,118 గ్రామాలను టిబి ముక్త్ పంచాయతీలుగా కేంద్రప్రభుత్వం ఎంపికచేసినట్లు ఆయన వివరించారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏమయ్యాయి?

### ఆర్‌వైఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర

**విజయవాడ, మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజురోజుకు శాంతి భద్రతలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని రైట్స్ ఫర్ యూత్ అండ్ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు కూటమి ప్రభుత్వంలో మొన్న ఒక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళను వేధించారని,నిన్న తెలుగుదేశం పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ డ్రగ్స్ తీసుకొని అడ్డంగా దొరికిపోయారన్నారు. నేడు కైకలూరు జనసేన పార్టీకి సంబంధించిన ఏఎన్ బాబు తల్లి అమ్మిశెట్టి వీరమ్మ ఐదుగురు పిల్లల్ని విక్రయించి అడ్డంగా దొరికిందనీ గతంలో వాలంటీర్ల ద్వారా 30 వేల మంది మహిళలు ఆడపిల్లలు చిన్నారులు అదృశ్యమయ్యారన్న ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏమయ్యారనీ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే డ్రగ్స్ మత్తు పదార్థాలు గంజాయిని నిర్మూలిస్తామన్న లోకేష్ గారు ఎక్కడున్నారన్నారు. రాష్ట్ర హోం మంత్రి అనితమ్మ గారు జన్మదిన వేడుకలు కాదమ్మా ప్రజల ప్రాణాలు మానాలు కాపాడాలని ఆర్‌వైఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ మత్స్యకారుల పక్షమే

### మంత్రి కొల్లు రవీంద్ర

**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ మత్స్యకారుల పక్షమేనని, వారు ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వం పూర్తిగా వారికి అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ గనులుశాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. తీరంలో చేపలవేటకు అక్రమంగా తమిళనాడు, పాండిచ్చేరి బోట్ల ప్రవేశాన్ని పూర్తిగా అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, మత్స్యకారుల భద్రత, భరోసా మొదలైన అంశాలపై కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులతో చర్చించారు. సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు అంశాలను ప్రజాప్రతినిధులు కమిటీ సభ్యులు, మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రాష్ట్ర ఎక్సైజ్ గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో 8 నెలలుగా మత్స్యకారుల ఆధీనంలో వున్న పాండిచ్చేరికి చెందిన నాలుగు బోట్లను గుర్తుతెలియని వారు తీసుకెళ్లారని, దీంతో మత్స్యకారులు ఆవేదనతో వున్నట్లు చెప్పారు. గత 20 సంవత్సరాలుగా తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఈ బోట్ల సమస్య వుందని చెప్పారు.

06ATP24_06ATP24.qxd 24-03-2026 PM 11:38 Page 1



# ఈ దారిలో పోవాలంటే నరకయాతనే...

ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ దారి చూడండి

కనేకల్లు మార్చి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని హనకనహాళ్ గ్రామం వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు ఆ దారి గుంతలను కంకర రోడ్డును చూసి గ్రామం దగ్గర నుండి కిలోమీటర్ వరకు గుంతల మయం దారి అంతా కంకరాలతో దర్శనమిస్తోంది. ఐదేకరా గ్రామంలో మూడు వంకల ప్రభావం కూడా అంతంత మాత్రమే ఉంది వాన వంక వస్తే ప్రజలు సొల్లాపురం గ్రామ వైపున ఉండాలి లేదంటే బెలుగుప్ప గ్రామం వక్క అయినా ఉండాలి . ఎక్కడి వారు అక్కడే సరైన బ్రిడ్జిలు లేవని ప్రజల ఆగ్రహం నెలరోజుల కింద ఆర్ అండ్ బి రోడ్డు వారు తారు రోడ్డు వేసిన తలకిందులు అయ్యింది రోడ్డు సరిగా వేయలేదు అని గ్రామస్తుల ఆవేదన. ప్రభుత్వ నిధులు వెచ్చించి వేసిన పనులు నేల పాలవుతున్నాయి. సొల్లాపురం హనకనహాళ్ గ్రామాల మధ్య వేసిన ప్యాచ్ వర్క్ పనులు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. లక్షల ఖర్చు చేసి మరమ్మతులు చేసినా, కనీసం ఏడాది కూడా గడవకముందే రోడ్డు మళ్లీ గుంతలమయంగా మారడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు ఆర్ అండ్ బి రోడ్డు అధికారులు తారు రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులు చేపట్టారు. లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి వేసిన ఈ ప్యాచ్లు ప్రస్తుతం ఎక్కడికక్కడ ఊడిపోయి దర్శనమిస్తున్నాయి. ఊరికి ఒక కిలోమీటర్ వరకు దారి కంకరాళ్లతో తేలి ఉంది మరియు కాలువల పరిస్థితి కూడా అంతమాత్రంగానే ఉన్నది నాణ్యతను




కేవలం మమ అనిపించడానికే ఈ పనులు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లక్షలు వెచ్చించినా రోడ్డు పరిస్థితి మారకపోవడంతో, ఆ నిధులన్నీ వృధా అయ్యాయనే ఆవేదన వ్యక్తమవుతోంది. ప్యాచ్ వర్క్ వేసిన చోటే మళ్లీ పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు జరిగిన సమయంలో పర్యవేక్షణ లోపించడం వల్లే కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేశారని గ్రామస్తులు మండిపడుతున్నారు. మొక్కుబడి పనులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు" అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రజా ధనం దుర్వినియోగం అవుతోందని వారు వాపోతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని దీనిపై స్పందించి, ఈ పనులపై విచారణ జరిపి, నాణ్యమైన రీతిలో శాశ్వత రోడ్డు వంకలు నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.



మహిళా దినోత్సవం కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 24 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలపరిధిలోని బైరసముద్ర గ్రామమునందు ఆర్ డి టి వారి సౌజన్యం తో ఆర్ డి టి పాఠశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం నకు మండల పరిధిలోని ప ల్లుగ్రామా లనుండి మహిళ లు భారీగా హాజరయ్యారు ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా ఆర్ డి. సుబ్బారావు. ఏ టి యల్. నారాయణ స్వామి. సు శీలమ్మ. సి ఒ లు మాలోకున్న. రామకృష్ణ లు హాజరయ్యారు ఈ సందర్భంగా మహిళ ల ను ఉద్దేశించి ప్రసంగిస్తున్న క్రమంలో అన్నిరంగాల యందు రాణిస్తు ముందుకు సా గాలని స్త్రీ లులేనిదే సృష్టి లేదని. సృష్టి మూలం స్త్రీ అని ఒక భార్యగా ఒక తల్లిగా ఒక అధికారి గా అన్నిరంగాల లో రాణిస్తు ముందుకు వచ్చినందుకు వీటన్నిటికీ మూలం. విద్య అని ప్రతి గృ హిణి మీయొక్క పిల్లలను సక్రమంగా చదివించి ప్రయోజకులుగా తీర్చి దిద్దాల న్నారు మీకే ఉన్నది ని ప్రతిఒక్కరు మీయొక్క పిల్లల బవి ష్యత్తును సక్రమ పదంలొ తెలియ చేసారు

## గ్యాస్ కొరత లేకుండా సక్రమంగా అందించండి

బ్రహ్మసముద్రం మార్చి 24 ప్రభాతవార్త



గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ

మండల పరిధి లో ఉన్న శ్రీ సిద్ధ లింగేశ్వర ఇండేన్ సర్వీస్ గ్యాస్ ఏజెన్సీ ను మంగళవారం కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో అక్కడకు విచ్చేసిన కస్టమర్ తో మాట్లాడి, గ్యాస్ సిలిండర్ లు సరైన సమయానికి అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రస్తుతానికి గ్యాస్ సిలిండర్ ల సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేవని, సరైన సమయానికి ప్రజలకు అందుతున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఆశౌకర్యం కలుగకుండా సిలిండర్ లు డెలివరీ చేయవలెను, ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయవలెను గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది కి తెలియజేశారు.

## అభివృద్ధి పథంలో దుర్గం మార్కెట్ యార్డ్ కమిటీ

- పన్ను వసూళ్లలో లక్ష్యానికి మించి ఆదాయం
- దుర్గం మార్కెట్ యార్డ్ కమిటీకే జిల్లాలో ప్రథమ స్థానం



మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి

రాయదుర్గం మార్చి 24 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు సహకారంతో రాయదుర్గం మార్కెట్ యార్డ్ అభివృద్ధి పథకంలో దూసుకుపోతుందని ఏఎంసి మార్కెట్ యార్డ్ పన్ను వసూళ్లలో 20 25 26 సంవత్సరానికి ప్రభుత్వ నిర్దేశించిన 1.76 (ఒక కోటి 76 )లక్షల లక్ష్యాన్ని అధిగమించినట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత రెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ సమావేశ హాల్లో విలేకరుల సమావేశ నిర్వహించి ఈ విషయాన్ని వెల్లడించారు గత సంవత్సరం కూడా ఒక కోటి 20 లక్షలు లక్ష్యం కాగా ఒక కోటి 32 లక్షలు వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు ఎమ్మెల్యే సహకారంతో మార్కెట్ యార్డ్ సర్వేంగా అభివృద్ధి చెందుతుందని ఆదే విషయాన్ని కనేకల్ మండలం పరిధిలో సబ్ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సిఫారస్ చేసిన వెంటనే సానుకూలంగా స్పందించారని మార్కెట్ కమిషనర్ కు రికమెండ్ చేసినట్లు ఆయన తెలిపారు దీంతోపాటు రాయదుర్గం మార్కెట్ ఆధ్వర్యంలో పశువుల శిబిరాలు అవసరమైన చోట నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దానవేంద్ర కమిటీ సభ్యులు చిన్న కృష్ణ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగేల్ల రాజు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 27న డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రథమ వర్ధంతి

కంబదూరు, మార్చి 24, ప్రభాతవార్త

దివంగత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రథమ వర్ధంతిని కంబదూరు మండలం తిమ్మాపురం స్వగ్రామం నందు ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆమె భర్త రిటైర్డ్ ఎస్పీ రాజేంద్ర నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. అదే రోజు శ్రీరామనవమి సందర్భంగా గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో రాత్రి 9:30 గంటలకు లవకుశ నాటకాన్ని ప్రదర్శింపజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కావున బంధు మిత్రులు, గ్రామస్తులు, అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## శ్రీరామనవమి ప్రజలకు ప్రత్యేక ఆహ్వానం

బ్రహ్మసముద్రం మార్చి 24 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామంలో వెలసిన సీతారాముల దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారాములకు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు సీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించడానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సీతారాములవారిని దర్శించుకోవాలని గ్రామస్తులు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు సీతారాముల కళ్యాణం తిలకించడానికి వచ్చిన ప్రజలకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు

## కేంద్ర ప్రభుత్వం చేతకానితనం వల్లే గ్యాస్ కొరత

- గ్యాస్ ధర తగ్గించి వినియోగదారులకు వెంటనే అందజేయాలని ఏపీ మహిళ సమైక్య డిమాండ్




గ్యాస్ కొరతపై మహిళలు నిరసన చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 24, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేతగాని తనం వల్లనే గ్యాస్ కొరత ఏర్పడిందని, గ్యాస్ ధరలను తగ్గించి వినియోగదారులు అందరికీ తక్షణం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ నియోజకవర్గ కార్యదర్శి కవిత గౌరవ అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. గ్యాస్ కొరతపై ముందస్తు చర్యలు తీసుకోకుండా అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం బూచిగా చూపి గ్యాస్ ధరలను పెంచడం సిగ్గుచేటు ఉన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గంలోని టి సర్కిల్ నందు ఖాళీ సిలిండర్ లు ఉంచి సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధర, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1000 కి పైగా పెంచడం దారుణం అన్నారు. వినియోగదారుల తో కోట్ల రూపాయలు కొల్లగొట్టడమే బిజెపి దేశభక్తి అన్నారు. సిలిండర్ బుక్ చేసి 20 రోజులైనా రాకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. మరోవైపు గ్యాస్ డీలర్లు సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న రని వారు మండిపడ్డారు. బుక్ చేసిన తర్వాత సర్వీస్ ఛార్జీల పేరుతో అధిక మొత్తం వసూలు చేయడం దుర్మార్గం అన్నారు. అధికారులు గ్యాస్ సక్రమంగా అందిస్తున్నామని చెప్పే అబద్ధపు మాటలు మానుకోవాలని హితవ పలికారు. మోడీ పాలనలో మహిళలకు కట్టెల పొయ్యి దిక్కైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు తగ్గించి వినియోగదారులకు తక్షణం అందజేయాలని, లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుమలత, హసీనా, గౌరీ, అనిత, రామాంజనమ్మ, మంగమ్మ, చంద్రకళ, ఈరక్క, కవిత, షమీం, రాధా, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆయురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




ఆర్థిక సాయం అందజేస్తున్న ఆయురా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 23, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులు చదువుకు ఆటంకం కాకూడదనే లక్ష్యంతో ఆయురా చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కంసల హాసిని అనే విద్యార్థినికి బి.ఫార్మసీ చదువు నిమిత్తం ట్రస్ట్ తరపున రూ. 20 వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. కంసల హాసిని తండ్రిని కోల్పోయి ఉన్నప్పటికీ , పట్టుదలతో చదివి తిరుపతిలోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో బీఫార్మసీ సీటు సాధించింది. అయితే, కళాశాల ఫీజు చెల్లించడం ఆ కుటుంబానికి భారం కావడంతో, ఆయురా టీం ప్రతినిధులు స్పందించారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అయిన చల్లా శ్రీకాంత్ , రమ్య మాట్లాడుతూ విద్యార్థిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఆయురా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కళాశాల పేరు మీద తీసిన రూ. 20 వేల చెక్కును నేరుగా విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయురా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గంగిరెడ్డి చైర్మన్ లోకేష్ , వైస్ చైర్మన్ డాక్టర్, రాజేష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరణ్ , చల్లా శ్రీకాంత్, రమ్య దంపతులు ,ట్రస్ట్ సభ్యులు పాల్గొని, హాసిని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## రాయదుర్గం పట్టణంలో ఎలుగుబంటి

రాయదుర్గం మార్చి 24 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఎలుగుబంటి హల్చల్ చేసింది ఉదయాన్నే వాకింగ్ వెళ్లిన పట్టణ వాసులు, వాచ్మెన్ గమనించి వెంటనే పోలీసులకు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వచ్చి చా క చ క్యం గా బంధించి అడవిలో వదిలి పెట్టారు ప్రజలు ఒక్కసారిగా ఎలుగుబంటి వెళ్లి బాత్రూం లో నక్కింది దీంతో ఫారెస్ట్ అధికారులు సిబ్బందితో చాకచక్యంగా బోన్లో బంధించి అనంతరం పంపనూరు వద్ద నగరవనంలో వదిలేసినట్లు తెలిపారు ఎలుగుబంటి కి ఏ ప్రమాదము లేదని అధికారులు తెలిపారు




ఎలుగుబంటిని అడవిలో వదులుతున్న దృశ్యం

## 26న బుగ్గసంగమేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు

గుంతకల్లు, మార్చి 24 ప్రభాతవార్త

ఈ నెల 26 గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని బుగ్గసంగమేశ్వరస్వామి దేవాలయం హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణ అధికారి కృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ, భక్తులు, గ్రామపెద్దలు, దేవాదాయశాఖ, అనంత గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు. లెక్కింపుకు హాజరయ్యే భక్తులు పంచ, పై పంచ ధరించి పాల్గొనాలన్నారు. అలాగే దేవాలయంలో అన్నదానానికి ఉపయోగం లేని బియ్యాన్ని అదేరోజు మధ్యాహ్నం 1 గంటకు బహిరంగ వేలంలో విక్రయించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు 5 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

## అద్దె బకాయిలు చెల్లించకపోతే దుకాణాలు సీజ్ చేస్తాం

- మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి



దుకాణదారులతో మాట్లాడుతున్న కమిషనర్ లక్ష్మీదేవి

గుంతకల్లు, మార్చి 24 ప్రభాతవార్త

అద్దె బకాయిలు చెల్లించకపోతే దుకాణాలు సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి హెచ్చరించారు. మున్సిపల్ కాంప్లెక్స్ లో 3లక్షల వరకు అద్దె పెండింగ్ ఉన్న దుకాణాలను మంగళవారం ఆమె పరిశీలించారు. బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఆమె వెంట రెవెన్యూ ఆఫీసర్ జయరాం, ఆర్ఐలు ఎర్రిస్వామి, రామాంజనేయులు ఉన్నారు. అంతకుముందు కమిషనర్ 60 అడుగుల రోడ్డు, రవీంద్రనాథ్ ఠాగూర్ పాఠశాల, తిలక్ నగర్, ట్రావెల్స్ బంగ్లా తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అలాగే 35వ వార్డు పోర్టల్ లైన్ ప్రాంతంలో నూతనంగా వేసిన సిసి రోడ్డును పరిశీలించారు. పాత గుంతకల్లు వాల్మీకి సర్కిల్ నుండి వినాయక ఘాట్ వరకు జరుగుతున్న పూడికతీత పనులను ప్రత్యేక అధికారి ఆర్డీవో శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మీదేవి, డిఈ రవిప్రకాష్నాయుడు, ఏఈ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 24 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో మంగళవారం వరిగడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ సర్కిల్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.. ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ జబ్బార్మియా, ఎస్ఐ అమీర్ఖాన్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో షెక్షావలి సోదరులు ఈ కేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడాన్ని వారు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి పట్టణంలో విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రయాణీకులు, పాదాచారుల దాహార్తి తీర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి మాబు, గౌస్, నూర్భాషా సంఘం అధ్యక్షుడు చాంద్బాషా, హుస్సేన్, రామాంజనేయులు, బాలరాజు, పుల్లయ్య, పీరామొద్దీన్, రఫీ, రామకృష్ణ, రంగస్వామి, రమేష్ పాల్గొన్నారు.

## రైలులో ప్రయాణీకురాలు మృతి




రైలులో ప్రయాణీకురాలు మృతి చెందిన దృశ్యం

గుత్తి, మార్చి 24 ప్రభాతవార్త

గుత్తి రైల్వేస్టేషన్ పరిధిలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. నాగర్కోయిల్ నుండి చెన్నైకి వెళ్లే ఎక్స్ప్రెస్ రైలు (16004) ఏసి కోచ్లో ప్రయాణిస్తున్న ఆర్.విజయరమణి అని ప్రయాణీకురాలు అనారోగ్య కారణంగా మృతి చెందింది. తమిళనాడుకు చెందిన ఆమె కుటుంబసభ్యులతో కలిసి నాగర్కోయిల్ నుండి తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురైంది. సమాచారం అందుకున్న రైల్వేస్టేషన్ మేనేజర్ సురేష్బాబు సిబ్బందిని అప్రమత్తం చేశారు. రైలు గుత్తి చేరగానే వైద్య సిబ్బంది ఆమెను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## క్షయ వ్యాధి నివారణ సులభతరం





ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 24 ప్రభాతవార్త

ప్రస్తుతమున్న ఆధునిక వైద్య సేవలతో క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప పేర్కొన్నారు. గుత్తిలో మంగళవారం స్థానిక టీబీ నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు.. క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటరమణ, షేక్షావలి, రమ్య, ఆయేషా, అమరనాథ్, టీబి విభాగం అధికారులు దేవదాస్, మన్సూర్ అలీ, ఖాజాబీ, హెడ్ నర్స్ నాగమణి, రమేష్, వెంకటేష్, చెన్నకేశవులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్బోర్డు దుకాణాలు సీజ్



దుకాణాలను సీజ్ చేసిన దృశ్యం

గుత్తి, మార్చి 24 ప్రభాతవార్త

పట్టణంలోని కర్నూల్ రోడ్డులో జామియా మసీద్, మరియు వక్ఫ్బోర్డు సంబంధిత దుకాణాలకు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో మంగళవారం మున్సిపల్ కమిషనర్ జబ్బార్మియా ఆధ్వర్యంలో మున్సిపల్ రెవిన్యూ సిబ్బంది సీజ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఎనిమిది దుకాణాలకు సంబంధించి నిర్వాహకులు 1.90 లక్షల ఆస్తిపన్నులు బకాయి పడ్డారు. పలుమార్లు నోటీసు జారీ చేసినప్పటికీ ఫలితం శూన్యమైంది. తాము వక్ఫ్బోర్డుకు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించినామని అందులో అద్దెకు ఉంటున్న దుకాణదారులు అధికారులకు తెలిపారు. అయితే మున్సిపాలిటీకి ఆస్తిపన్ను చెల్లించని కారణంగా షాపింగ్ కాంప్లెక్స్ సీజ్ చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ మేరకు 8 దుకాణాలకు సీలు వేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పన్ను చెల్లించని మరికొన్ని షాపింగ్ కాంప్లెక్స్లకు నోటీసులు జారీ చేశామన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, ఆర్ఓ దాశరథి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఫయాజ్, నాగార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్సీ కమీషన్ ఛైర్మెన్ను నియమించి సమస్యలు పరిష్కరించాలి

-యుటీఎఫ్ రణభేరి 3.0లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ముందు నిరాహారదీక్ష




నిరాహార దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న యుటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్వివి రమణయ్య

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమీషన్ ఛైర్మెన్ను వెంటనే నియమించి ఉద్యోగ, ఉపాధ్యాయుల వివిధ సమస్యలను పరిష్కరించాలని యుటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.వి.వి.రమణయ్య, జిల్లా అధ్యక్షులు వి.కోటేశ్వరప్ప, జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి తదితరులు డిమాండ్ చేశారు. యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రణభేరి 3.0 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు యుటీఎఫ్ నిరాహార దీక్ష చేపట్టింది. దీక్షా శిబిరానికి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సంజీవకుమార్ అధ్యక్షత వహించగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, సీసీఎం నాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి, ఎం.కృష్ణమూర్తి శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం 29శాతం ఐఆర్ను వెంటనే ప్రకటించి పెండింగ్ డీఏలు విడుదల చేయాలన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిలు చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. హెల్త్కార్డుల, మెడికల్ బిల్లుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కోవిడ్ సమయంలో మరణించిన 953 మంది పంచాయతీరాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. నిరాహార దీక్షలో రామప్ప చౌదరి సంజీవకుమార్, శేఖర్, బండయ్య, శ్రీనివాసులు, ఉమాపతి, జయరాములు, చంద్రమోహన్, రాంబాబు, శ్రీనివాసగుప్త, సుధాకర్, శ్రీధర్, మధుబాబు, రఘు, లక్ష్మినారాయణ, ఆంజనేయులు, మల్లికార్జున, ఇస్లాంబాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ పరిరక్షణకు జరిగిన ఉద్యమాల ఫలితమే ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణ



విలేఖరుల సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్సీపీ, సీపీఐ, వివిధ ప్రజా, దళిత, విద్యార్థి సంఘాల నాయకులు

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

ఆర్డీటీ పరిరక్షణకుగాను జిల్లాలో అనేక రకాలుగా జరిగిన ఉద్యమాల ఫలితంగానే కేంద్రం ప్రభుత్వం సంస్థకు ఎఫ్సీఆర్ఏను పునరుద్ధరించిందని వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్కుమార్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు తదితరులు అన్నారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు సీపీఐ, వివిధ ప్రజా, దళిత, విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటీకు ఎఫ్ఆర్సీఏ పునరుద్ధరించాలని కోరుతూ తొలుత కూడేరు మండలం బ్రాహ్మణపల్లి తండా నుండి మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో పాదయాత్ర జరిగిందన్నారు. ఉరవకొండ పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో దీక్షలు, ర్యాలీలు, అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నేతృత్వంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ మొదలు పెడుతున్న క్రమంలో కేంద్రంలో కదలిక వచ్చిందన్నారు. పార్లమెంటులో సైతం వైఎస్సార్సీపీకు చెందిన ఎంపీలు కేంద్ర వైఖరిపై నిరసన తెలియజేయగా ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణకు అన్ని పార్టీలు కృషి చేశాయన్నారు. ఆర్డీటీ సంస్థ దాదాపు 60 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ పేదవర్గాలకు అండగా ఉంటూ వారికి ఉచిత వైద్యం, విద్య, క్రీడల్లో ప్రోత్సాహం, మహిళా సాధికారత, రైతులకు చేయూత ఇస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపునందుకొని ఎయిడ్స్, కోవిడ్ లాంటి అంశాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన లాంటి అనేక కార్యక్రమాలకు సామాజిక బాధ్యతగా నిర్వహించిందన్నారు. అలాంటి సంస్థకు ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణ లేకపోవడంతో దాదాపు ఏడాది కాలంగా సేవలు దాదాపు నిలిచిపోయి నిధుల కొరతతో ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణతో ఆర్డీటీ సేవలు యధాతథంగా కొనసాగనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు, వైఎసా ్సర్సీపీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, కౌడికి గోవిందు, డిష్ సురేష్, చిన్నభీమ, వన్నూరుసాబ్, ఆసీఫ్, షమ్ము, మహానంది, దళిత, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు మధుకర్, రాము, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్యం తగదు

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.కోటేశ్వరప్ప




మాట్లాడుతున్న కోటేశ్వరప్ప

గుంతకల్లు, మార్చి 24 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్యం తగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.కోటేశ్వరప్ప పేర్కొన్నారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. పట్టణ, రూరల్ అధ్యక్షులు ఎల్లన్న, గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తయినా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పీఆర్సీ ఏర్పాటు చేసి పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ కమిషన్ ఛైర్మన్ను నియమించి 29 శాతం ఐ.ఆర్ ప్రకటించాలన్నారు. అలాగే సీపీఎస్ రద్దుచేసి మెమో 57 ప్రకారం 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంపూర్ణ, చాంద్బాషా, ఎర్రిస్వామి, రామాంజనేయులు, రాముడు, రామారావు, వీరాంజనేయులు, శంకరయ్య, రామాంజనేయులు, రవిప్రసాద్, జయదుర్గ, కస్తూరి, లీలావతి, విశాలాక్షి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ నీటి భద్రతపై అవగాహన కార్యక్రమంకు హాజరుకండి

బ్రహ్మసముద్రం మార్చి 24 ప్రభాతవార్త

ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, అనంతపురం ఉత్తర్వుల మేరకు బుధవారం తేదీ 25 ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం, బ్రహ్మసముద్రం నందు గ్రామీణ నీటి భద్రత సమాజ భాగస్వామ్యం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున మండలంలోని గౌరవ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు హాజరై ఈ కార్యక్రమము విజయవంతం చేయవలసినదిగా ఎంపీడీవో కార్యాలయ అధికారులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు




## సన్ రైజర్స్ జట్టులోకి కొత్త ముఖం

**హైదరాబాద్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ దగ్గరికొచ్చింది. ఈ నెల 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌కు బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా నిలవనుంది. 10 జట్లు తమ స్క్వాడ్‌లతో సన్నద్ధం అవుతున్నాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక మార్పు చేసింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ గాయం కారణంగా ఈ సీజన్‌కు దూరం కావడంతో... అతని స్థానంలో ఇంగ్లండ్ బౌలర్ డేవిడ్ పేయిన్‌ను జట్టులోకి తీసుకుంది. ఎడ్వర్డ్స్‌ను వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ మూడు కోట్ల రూపాయలకు దక్కించుకోగా.. 35 సంవత్సరాల డేవిడ్ పేయిన్‌ను అందులో సగం మొత్తానికి అంటే కోటిన్నరకు కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్ అధికారికంగా ప్రకటించింది.

ఇంగ్లండ్ లెఫ్టార్మ్ పేసర్ డేవిడ్ పేయిన్...ఇంగ్లండ్ తరఫున ఒక వన్డే మాత్రమే ఆడాడు. టీ20 మ్యాచ్ లపై అతనికి పట్టు ఉంది. 233 టీ20 మ్యాచుల్లో 21.16 సగటుతో 304 వికెట్లు పడగొట్టాడు. గ్లౌసెస్టర్‌షైర్‌కు టీ20 క్రికెట్‌లో టాప్ వికెట్ టేకర్ అయిన పేయిన్ 2024 టీ20 బ్లాస్ట్ టోర్నమెంట్‌లో 17 ఇన్నింగ్స్‌లలో 33 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. బిగ్ బాష్ లీగ్, ది హండ్రెడ్, ఇంటర్నేషనల్ టీ20 లీగ్, సౌతాఫ్రికా టీ20 వంటి ఫ్రాంఛైజీ క్రికెట్ లీగ్స్‌లో ఆడిన అనుభవం అతడికి ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఆరెంజ్ ఆర్మీ జట్టులోకి తీసుకుంది.డేవిడ్ పేయిన్‌కు ఇది తొలి ఐపీఎల్.భారత్‌కు తొలిసారి వస్తున్నాడు.అతడి రాకతో ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం పటిష్టం కానుంది. ఎషాన్ మలింగ, జయదేవ్ ఉనద్కట్ తో పేయిన్ బంతిని పంచుకోను న్నాడు.కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ కూడా ఫిట్‌నెస్ సాధిస్తే ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్‌కు ఇక తిరుగులేనట్లే.



# కోహ్లీ దండయాత్రకు పరీక్ష

## టాప్ క్లాస్ బ్యాటింగ్ ▯ బౌలింగ్ యావరేజ్ ▯ఆర్సీబీ కప్ నిలబెట్టుకునేనా?

ఇండియన్ కాసుల క్రికెట్-ఐపీఎల్ అనగానే ముందుగా గర్తొచ్చేది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. టాప్ త్రీ మేటి జట్లలో ఒకటి. ఛేజింగ్ కింగ్ విరాట్ కోహ్లీ స్టార్ డమ్.. ఆర్సీబీకి పెద్ద ప్లస్. ఐపీఎల్ ఆరంభం నుంచి స్టార్ ప్లేయర్లతో కూడిన ఆర్సీబీ భారీ అంచనాలతో బరిలోకి దిగినా స్థిరమైన ఆటతీరు లేకపోవడంతో ఐపీఎల్ కప్ కొట్టేందుకు 2025కు ఆగాల్సి వచ్చింది. ఈ సారి డిపెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్న ఆర్సీబీపై భారీ అంచనాలు ఉన్నాయి. రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్సీబీ కోర్ ప్లేయర్లతో బరిలోకి దిగుతోంది. విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, టిమ్ డేవిడ్, దేవ్‌దత్ పడిక్కల్ రూపంలో బలమైన బ్యాటింగ్... భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ వంటి అనుభవజ్ఞులైన పేసర్లు ప్రధాన బలాలు.ఛాంపియన్ హోదా వల్ల వచ్చే ఒత్తిడికి తోడు కొంతమంది కీలక ఆటగాళ్ల ఫిట్ నెస్ సమస్యలు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌కు సవాళ్లుగా మారాయి.

(వార్త క్రీడా విభాగం)

ఆర్సీబీ.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు స్టార్ హంగులు ఉన్నాయి. ప్రతి సీజన్‌లో హాట్ ఫేవరేట్ అయిన ఆర్సీబీ గత ఏడాదే కప్ అందుకుంది. 2009, 2011, 2016లో ఫైనల్ చేరి నా రన్నరప్‌తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఎట్టకేలకు కప్ కొరత తీర్చు కున్న ఆర్సీబీ..డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్నది. ఈసారి కూడా టైటిల్ నిలుపుకోవాలని పట్టుదలతో ఉంది. అయితే, ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే కీలక ఆటగాళ్ల గాయాల పాలవడం ఆర్సీబీని కలవరపెడుతోంది.

### విధ్వంసక బ్యాటర్లు

2025 విజేత జట్టులోని 17 మంది ఆట గాళ్లను అట్టిపెట్టుకోవడం వల్ల జట్టులో ఐక్యత, విశ్వాసం, అవగాహన ఎక్కువ. కింగ్ కాంగ్ విరాట్ కోహ్లీతో పాటు ఫిల్ సాల్ట్, రజత్ పాటిదార్, టిమ్ డేవిడ్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉన్నారు. ఓపెనర్లుగా విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉన్నారు. మిడి ల్ ఆర్డర్‌లో రజత్ పాటిదార్, దేవదత్ పడిక్కల్, వెంకటేష్ అయ్యర్ వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉండటం జట్టుకు కొండంత అండ. వికెట్ కీపర్ కమ్ మ్యాచ్ ఫినిషర్ జితేష్ శర్మ అందుబాటులో ఉండగా.. టీమ్ డేవిడ్, రోమారియో షెఫర్డ్ వంటి పవర్ హిట్టర్లు లోయర్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపించగలరు.

బౌలింగ్‌లో ఫిట్‌నెస్ కష్టాలుబ్యాటింగ్ పరంగా ఆర్సీబీ పటిష్టంగా ఉన్నా... బౌలింగ్ విభాగం కలవరపరుస్తోంది. భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్‌వుడ్ రూపంలో మంచి ఫేస్ అటాక్ ఉన్నా... గాయంతో హాజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్ నువాన్ తుషారా, యష్ దయాల్ వ్యక్తిగత కారణాల వల్ల జట్టుకు దూరం కావడం పెద్ద లోటు. దీంతో పేస్ విభాగం మొత్తం భువనేశ్వర్ కుమార్, జాకబ్ డఫీ చుట్టూ తిరుగుతోంది.

### టాప్ స్పిన్నర్ లేని లోటు

కృనాల్ పాండ్యా, టిమ్ డేవిడ్, జాకబ్ బెథెల్, రొమారియో షెఫర్డ్ రూపంలో బెస్ట్ ఆల్‌రౌండర్లు ఆర్సీబీ సొంతం. వీరు కొంతవరకు బౌలింగ్ డిపార్ట్‌మెంట్ లోటును భర్తీ చేయగలరు. స్పెషలిస్ట్ స్పిన్నర్ల లేకపోవడమే ఆర్సీబీ లోటుగా మారింది. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయగల వరల్డ్‌క్లాస్ స్పెషలిస్ట్ స్పిన్నర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. కృణాల్‌పాండ్యా, సుయాష్ శర్మ ఉన్నప్పటికీ, వారు ఎంతవరకు ప్రభావం చూపుతా రనేది ప్రశ్నార్థకం. దేశవాళీ సంచలనం మంగేష్ యాదవ్ పై భారీ ఆశలు ఉన్నా, ఐపీఎల్ ఒత్తిడిని అతను ఎలా తట్టుకుంటాడనేది వేచి చూడాలి.దేశీయ యువ ఆటగాళ్లకు తమ ప్రతిభ నిరూపిం చుకునే గొప్ప అవకాశం ఉంది. గత సీజన్ ఫామ్‌ను కొనసాగిం చడం, గాయాల నుంచి బయట పడి వేగంగా కోలుకోవడంపైనే విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. ఒత్తిడిని అధిగమిం చడం కీలకం. మార్చి 28న ఆరంభ మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. మొత్తానికి ఆర్సీబీ బ్యాటింగ్ విభాగంలో టాప్ క్లాస్‌గా ఉన్నా, బౌలింగ్ పరంగా యావరేజ్ గా కనిపిస్తోంది. ఈ బలహీనతలను అధిగమించి రజత్ భాటియా సేన మరోసారి మ్యాజిక్ చేస్తుందో లేదో చూడాలి.

## భారత్ టెన్నిస్ జట్టుకు సహజ, రష్మిక ఎంపిక

**హైదరాబాద్:** బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసి యానియా గ్రూప్–1 టోర్నీలో పోటీపడే భారత మహిళల టెన్నిస్ జట్టును ప్రకటించారు. తెలంగాణకు చెందిన భారత నంబర్‌వన్ సహజ యామలపల్లి, భారత ఐదో ర్యాంకర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. ఐటీఎఫ్ బెంగళూరులో జరిగిన ఐటీఎఫ్–100 టోర్నీలో ఫైనల్‌కు చేరి రన్నరప్‌గా నిలిచిన మహారాష్ట్ర ప్లేయర్ వైష్ణవి అడ్కర్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది.391వ ర్యాంక్‌తో సహజ భారత నంబర్‌వన్ ప్లేయర్‌గా కొనసాగుతుండగా... వైష్ణవి 397వ ర్యాంక్‌తో రెండో ర్యాంకర్‌గా నిలిచింది. వీరితో పాటు రుతుజా భోస్లే, అంకిత రైనా కూడా భారత జట్టులో ఉన్నారు. వైదేహి చౌధరీని రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపిక చేశారు. కెప్టెన్‌గా విశాల్ ఉప్పల్, కోచ్‌గా రాధిక కనిట్కర్ ఏప్రిల్ 7 నుంచి 11వ తేదీ వరకు ఢిల్లీలో ఈ టోర్నీ జరుగుతుంది.

## రాజస్థాన్ రాయల్స్‌కు భారీ డీల్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ చరిత్రలో భారీ డీల్ కుదిరింది. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీని అమెరికా వ్యాపారవేత్త కల్ సోమానీ నేతృత్వంలోని కన్సార్టియం రూ.15 వేల కోట్లకు దక్కించుకున్నారు. ఇప్పటికే ఇరువర్గాల మధ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయని, 2026 ఐపీఎల్ సీజన్ తర్వాత కొత్త యజమానులకు ఈ ఫ్రాంఛైజీ అప్పగించనున్నారని తెలుస్తోంది.వివిధరకా పోటీపడిన టైమ్స్ గ్రూపుకంటే ఎక్కువ ధరతో సోమానీ... రాజస్థాన్ రాయల్స్‌ను దక్కించుకున్నారు. ఫ్రాంఛైజీకి చెందిన వంద శాతం షేర్లు కొన్న సోమానీ 19వ సీజన్ నుంచి రాజస్థాన్ యజమాని హోదాలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.ఈ సోమానీ.. ఇంట్రా ఎడ్జ్, ట్రుయెరా, ట్రుయో ఏఐ, అకాడెమియన్ సంస్థల వ్యవస్థాపకుడు. ఇక కన్సార్టియంలో అమెరికా వ్యాపారవేత్త రాబ్ వాల్టన్ కూడా ఉన్నారు. ప్రముఖ రిటైల్ సంస్థ వాల్‌మార్ట్‌కు ఆయన ఛైర్మన్‌గా వ్యవహరించారు. అగ్రరాజ్యానికే చెందిన మరో వ్యాపార కుటుంబం హాంప్ ఫ్యామిలీ కూడా ఈ గ్రూప్‌లో భాగం. కాగా.. ఫ్రాంఛైజీలను అమ్మాలని రాయల్స్, ఆర్సీబీ కొంతకాలం క్రితం నిర్ణయించాయి.

## యశ్ దయాళ్‌ను ఈ సీజన్‌లో ఆడించబోం: ఆర్సీబీ

**బెంగళూరు:** రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు కీలక ప్రకటన చేసింది. ఐపీఎల్2026లో తమ పేసర్ యశ్ దయాళ్ పాల్గొనడం లేదని తెలిపింది. వ్యక్తిగత కారణాల వల్ల అతడిని పక్కన పెట్టామని.. అయితే, కాంట్రాక్టు మాత్రం కొనసాగిస్తామని వెల్లడించింది. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గఇంది. ఆ సీజన్‌లో 13 వికెట్లు తీసి ఆర్సీబీకి కప్ అందించడంలో యశ్ దయాళ్ తన వంతు పాత్ర పోషించాడు. అనూహ్య రీతిలో యశ్ దయాళ్‌పై లైంగిక ఆరోపణలు వచ్చాయి. ఘజియాబాద్ ఎఫ్ఐఆర్ నమోదు కాగా, పోక్సో చట్టం కింద జైపూర్‌లో మరో కేసు నమోదైంది. ఐపీఎల్ 2025 సందర్భంగానూ హోటల్ గదిలో దయాళ్ తనపై అత్యాచారానికి ఒడిగట్టాడని సదరు టీనేజర్ ఆరోపించింది. కాగా యశ్ దయాళ్‌ను కొనసాగించడంపై ఆర్సీబీపై విమర్శలు రాగా.. ఆర్సీబీ క్రికెట్ డైరెక్టర్ మొ బొబాట్ తాజాగా స్పందించాడు. యశ్ ఈసారి జట్టుతో చేరడం లేదు. వ్యక్తిగతంగా అతడు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నాడు. ఇప్పటి వరకు మేము అతడికి మద్దతుగానే నిలబడ్డామన్నాడు.



## మొదటి మ్యాచ్‌లో 11 నంబర్ జర్సీలతో ఆర్సీబీ

**బెంగళూర్:** చిన్నస్వామి స్టేడియం వేదికగా మార్చి 28న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మొదటి మ్యాచ్‌లో ఆర్సీబీ ఆటగాళ్లు 11వ నంబర్ జెర్సీలు ధరించనున్నారు. ఈ విషయాన్ని ఫ్రాంఛైజీ సీఈఓ రాజేశ్ మేనన్ వెల్లడించాడు. గత సంవత్సరం ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వారికి నివాళిగా ఆర్సీబీ ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే స్టేడియంలో 11 సీట్లను వారికి గుర్తుగా రిజర్వ్ చేసి పెట్టారు.అంతర్జాతీయ మ్యాచ్‌లతో సహా, ఈ వేదికపై జరిగే అన్ని కార్యక్రమాల సమయంలో ఆ సీట్లు ఇకపై ఖాళీగా ఉంటాయని తెలుస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగే మ్యాచ్‌కు ముందు స్టేడియం లోపల ప్రవేశ ద్వారం దగ్గర ఒక స్మారక ఫలకాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ సీజన్‌లో ఆర్సీబీ గ్రూప్ స్టేజిలో బెంగళూరులో 5, రాయ్‌పుర్‌లో 2 మ్యాచ్‌లు ఆడనుంది. గత ఏడాది ఐపీఎల్‌లో విజేతగా నిలిచిన ఆర్సీబీ జట్టుకు విజయోత్సవ సభ నిర్వహించారు.స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో పలువురు మృతిచెందారు.

# నష్టాల నుంచి స్టాక్ మార్కెట్ల రికవరీ

**ముంబయి, మార్చి 24:** స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలనుంచి మంగళవారం రికవరీ అయ్యాయి. గ్లోబల్‌సెంటిమెంట్ సానుకూలంగా మారడం, ట్రంప్ ఇరాన్‌వార్‌పై తాత్కాలిక బ్రేక్ ప్రకటించడం వంటిపరిణామాలు సూచీలను ర్యాలీ తీయించాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న విశ్వాసం ఇన్వెస్టర్లలోపెరిగింది ముడిచమురు దరలు కూడా కొంతమేర నెమ్మదించాయి. రూపాయి కూడా రికార్డు కనిష్టం నుంచి కోలుకుంది. బిఎస్ఇ సెన్సెక్స్ 1372.06పాయింట్లు పెరిగి 74,068 పాయింట్లకు చేరింది.

నిఫ్టీ 50 సూచీ కూడా 399.75 పాయింట్లు పెరిగి 22,912.40పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. ఒక్కరోజు మార్కెట్ల ర్యాలీలోనే సూచీలు ఆరు లక్షల కోట్ల రూపాయల మేర మార్కెట్ టర్నోవర్ పెరిగినట్లు అంచనా.




ఎల్అండ్‌టి 5.19శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 2.88శాతం,ఐసిఐసిబ్యాంకు2.38శాతంచొప్పున పెరిగాయి. బిఎస్ఇ150 మిడ్‌క్యాప్‌సూచీ 2.48 శాతం, బిఎస్ఇ 250 స్మాల్‌క్యాప్‌సూచీ 2.24 శాతం చొప్పున లాభపడ్డాయి. మార్కెట్ల పరంగా బిఎస్ఇలో 2968 కంపెనీలషేర్లుపెరిగితే 1295 షేర్లు క్షీణించగా 180 కంపెనీల షేర్లు మాత్రం యధాతథంగా కొనసాగాయి. ఇక స్టాక్స్ పరంగా విప్రో 0.67శాతంపెరిగింది. టిబిఒ టెక్ 3.87 శాతం, గోదావరి పవర్ అండ్ ఇస్పాత్ 4.71, కల్పతరు ప్రాజెక్ట్స ఇంటర్నేషనల్ 3.15 శాతం, డిసిఎక్స్‌సిస్టమ్స్ 2.14శాతం, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ 3.91శాతం పెరిగాయి.కోల్ ఇడియా 2.96శాతం క్షీణిస్తే సుజ్లాన్ ఎనర్జీ 2.73శాతం, ఎస్ఇసిపి 9.89శాతం, పెరిగాయి.

ఇక యూరోప్, ఆసియా మార్కెట్లుకూడా ముందుకు సాగడం కనిపించింది. జపాన్‌నిక్కీ 225 టాపిక్స్ సూచీలు లాభాల్లో కొనసాగాయి. అమెరికా స్టాక్స్ రాత్రికిరాత్రే ర్యాలీ తీసాయి. డౌజోన్సన పార్శిఆమిక సగటు 631 పాయింట్లు పెరిగింది. ఎస్అండ్‌పి 500 1.15శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 1.38శాతం పెరిగాయి.

# ఫోరెక్స్ మార్కెట్‌లో రూపీ స్వల్ప రికవరీ



**ముంబయి, మార్చి 24:** అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా రికార్డు స్థాయికి పతనమైన భారత రూపాయికి ఈరోజు స్వల్ప ఊరట లభించింది. ఇరాన్‌కు చెందిన విద్యుత్, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో రూపాయి విలువ పుంజుకుంది. సోమవారం నాటి చారిత్రాత్మక కనిష్ఠ స్థాయి నుంచి కోలుకుని, డాలర్‌తో పోలిస్తే 93.64 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. ముందురోజు ట్రేడింగ్‌లో రూపాయి విలువ 0.37 శాతం క్షీణించి, డాలర్‌తో 94.12 వద్ద రికార్డు కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే.పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముడిచమురు ధరలు ఎగబాకడమే ఈ పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది. భారత్ నికర దిగుమతిదారు కావడంతో అధిక ముడిచమురు ధరల వల్ల దిగుమతుల బిల్లు పెరిగిపోయి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి పడుతోంది.

ట్రంప్ ప్రకటనను మార్కెట్ వర్గాలు స్వాగతించినప్పటికీ, ఈ రికవరీపై పూర్తి విశ్వాసంతో లేవని నిపుణులు చెబుతున్నారు. ఉద్రిక్తతలు తగ్గే దిశగా మరిన్ని సానుకూల సంకేతాలు వస్తేనే రూపాయి మరింత బలపడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన ధరలు అధికంగా ఉన్నంతకాలం రూపాయి బలహీనంగానే కొనసాగుతుందని తెలిపారు. సమీప భవిష్యత్తులో రూపాయి విలువ డాలర్‌తో 93.25 నుంచి 94.25 మధ్య బలహీనంగా ట్రేడ్ అయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఇరాన్‌తో ఫలప్రదమైన చర్చలు జరిగాయని ట్రంప్ చెప్పడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను కొంత మెరుగుపరిచింది. అయితే, ట్రంప్ ప్రకటనను ఇరాన్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ ఖండించారు. అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని ఆయన స్పష్టం చేయడంతో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో రూపాయి రికవరీ ఎంతకాలం నిలుస్తుందనేది అంతర్జాతీయ పరిణామాలు, ముడిచమురు ధరల గమనంపైనే ఆధారపడి ఉంటుందని ఫోరెక్స్ మార్కెట్ నిపుణులు అంచనావేసారు.

## భీమ్ యుపిఐ కొత్త ఫీచర్




**న్యూఢిల్లీ, మార్చి 24:** యూపీఐ చెల్లింపులను మరింత సులభతరం, వేగవంతం చేసే దిశగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక ముందడుగు వేసింది.ఎన్‌పీసీఐకు చెందిన ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ మంగళవారం భీమ్ పేమెంట్స్ యాప్‌లో సరికొత్త బయోమెట్రిక్ అథెంటికేషన్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ కొత్త అప్‌డేట్ ద్వారా వినియోగదారులు రూ. 5,000 వరకు జరిపే లావాదేవీలకు తమ స్మార్ట్‌ఫోన్‌లోని వేలిముద్ర (ఫింగర్‌ప్రింట్) లేదా ఫేషియల్ రికగ్నిషన్ ఉపయోగించి సులభంగా ఆమోదం తెలపవచ్చు. ఈ ఫీచర్‌తో ప్రతి చిన్న లావాదేవీకి యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం ఉండదు. చాలా సందర్భాల్లో పిన్ మర్చిపోవడం లేదా తప్పుగా నమోదు చేయడం వల్ల చెల్లింపులు విఫలమవుతుంటాయి.ఈ కొత్త విధానం ద్వారా అలాంటి ఇబ్బందులకు తెరపడుతుందని, చెల్లింపుల ప్రక్రియ మరింత సౌకర్యవంతంగా మారుతుందని ఎన్‌బీఎస్ఎల్ విశ్వాసం వ్యక్తం చేసింది. స్నేహితులు, కుటుంబ సభ్యులకు డబ్బు పంపడం, షాపుల్లో క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం,ఆన్‌లైన్ చెల్లింపులు వంటి రోజువారీ లావాదేవీలన్నింటికీ ఈ బయోమెట్రిక్ ఆప్షన్‌ను ఉపయోగించుకోవచ్చు. ఎన్‌బీఎస్ఎల్ ఎండీ, సీఈవో లలితా నటరాజ్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపులను సులభంగా, సురక్షితంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. వినియోగదారులు వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ద్వారా లావాదేవీలను నిర్ధారించడం వల్ల పిన్‌పై ఆధారపడటంతగ్గుతుంది.చెల్లింపులు యూజర్ బయోమెట్రిక్‌తో ముడిపడి ఉండటం వల్ల బలమైన భద్రత కూడా పెరుగుతుందని ఆమె వివరించారు. బయోమెట్రిక్ డేటా వినియోగదారుడి ఫోన్‌లోనే సురక్షితంగా నిల్వ ఉండటం వల్ల పిన్ షేరింగ్ వంటి ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. భద్రత దృష్ట్యా రూ.5,000కంటే ఎక్కువ విలువైన లావాదేవీలకు మాత్రం వినియోగదారులు తప్పనిసరిగా యూపీఐ పిన్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇది పెద్ద మొత్తంలో జరిగే చెల్లింపులకు అదనపు రక్షణ కల్పిస్తుంది. ఫేషియల్ రికగ్నిషన్ సపోర్ట్ చేసే ఆండ్రాయిడ్, ఐఓఎస్ స్మార్ట్‌ఫోన్లలో అందుబాటులోకి వచ్చింది.

## రూ.8 వేల కోట్లకు మణిపాల్ ఐపిఒ సెబీకి డిఆర్‌హెచ్‌పి దాఖలు

**ముంబయి,మార్చి 24:** మణిపాల్ హెల్త్ ఎంటర్‌ప్రైజెస్ ఐపిఒ జారీ కోసం ఎబీకి డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది.ఐపిఒద్వారా రూ.8 వేలకోట్లు నిధులు సమీకరించే లక్ష్యంతో ఉంది. ఇంపెరియస్ హెల్త్‌కేర్ ఇన్వెస్ట్‌మెంట్స్, మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్‌గ్రూప్ ఇండియాలు ప్రమోటర్లుగా ఉన్నారు. వీరే ఆఫర్‌ఫర్‌సేల్ పద్ధతిలో షేర్లను విక్రయించనున్నారు. మొత్తం 4.32 కోట్ల వాటాలను విక్రయించనున్నట్లు తేలింది. ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లోకూడా లిస్టింగచేస్తాయి. ప్రీ ఐపిఒ ప్లేస్‌మెంట్ కిందరూ.1600 కోట్లు సమీకరించాలన్న నిర్ణయం ఉంది. కోటక్ మహీంద్రకేపిటల్; యాక్సిస్ క్యాపిటల్, గోల్డ్‌మాన్‌శాక్స్ సెక్యూయరిటీస్, జెఫరీస్ ఇండియా, జెపిమోర్గాన్ ఇండియా, యుబిఎస్ సెక్యూరిటీస్ ఇండియా, డిబిఎస్‌బ్యాంక్ ఇండియాలు బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్లుగా ఉన్నారు. కెఫిన్‌టెక్నాలజీస్ ఇష్యూ రిజిస్ట్రార్‌గా ఉంది. తాజా ఇష్యూ ద్వారా వచ్చే 5378 కోట్లు రుణాల చెల్లింపులకు వడ్డీ చెల్లింపులకు వినియోగిస్తారు. మణిపాల్ హాస్పిటల్స్ ఇతర అనుబంధ సంస్థల బకాయిలు చెల్లించాలని నిర్ణయించారు. 574 కోట్ల రూపాయలు షహ్యాద్రి ఆసుపత్రిలో వాటా కొనుగోలుకు వినియోగిస్తారు. ఇతర మొత్తాన్ని సాధారణ పాలనాపరమైన ఖర్చులకు వినియోగిస్తారు. మణిపాల్ ఆసుపత్రి 38 ఆసుపత్రులను నిర్వహిస్తోంది. 10,761 పడకలు 14రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో విస్తరించింది. కార్యకలాపాలద్వారా 2025 ఆర్థిక సంవత్సరంలో రాబడులు 8242.2 కోట్లుగా ఉన్నాయి. గడచిన ఆరు నెలల్లో అంటే సెప్టెంబరుతో ముగిసిన ఆరునెలలకు గాను 4713.05 కోట్లుగా ఉంది. గత ఏడాది లాభాలు కూడా 1081.67 కోట్లుగా ఉంది.







## జొమాటో బాటలోనే స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు హెచ్చింపు

**ముంబయి, మార్చి 24:** ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో బాటలోనే స్విగ్గీ కూడా నడిచింది. తన ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కో ఆర్డర్‌పై వసూలు చేసే ఈ రుసుమును రూ. 14.99 నుంచి రూ. 17.58కి పెంచింది. జీఎస్టీతో కలిపి దాదాపు 17 శాతం మేర ఛార్జీలు పెరిగాయి. పెరిగిన ఈ ఛార్జీలు స్విగ్గీ యాప్‌లో వినియోగదారులకు ఇప్పటికే కనిపిస్తున్నాయి. జొమాటో ఇప్పటికే తన ప్లాట్‌ఫామ్ ఫీజును 19 శాతం పెంచిన విషయం తెలిసిందే. దీంతో ఒక్కో ఆర్డర్‌పై రూ.2 అదనపు భారం పడింది.తాజా పెంపుతో స్విగ్గీ, జొమాటో రెండుయాప్‌లలోనూ ప్లాట్‌ఫామ్ ఫీజు జీఎస్టీతో కలిపి దాదాపు రూ.17.58కి చేరింది. ప్లాట్‌ఫామ్‌ను నిర్వహించడానికి, మెరుగైన సేవలు అందించడానికి ఈ పెంపు దోహదపడుతుందని స్విగ్గీ తమ వినియోగదారులకు తెలియజేసింది. నిర్వహణ ఖర్చులు పెరగడమే ఈ పెంపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎల్పీజీ, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో రెస్టారెంట్లు, డెలివరీ భాగస్వాములపై ఖర్చుల భారం ఎక్కువైంది.ఈ నేపథ్యంలోనే ఫుడ్ డెలివరీ సంస్థలు తమ మార్జిన్లను కాపాడుకోవడానికి ప్లాట్‌ఫామ్ ఫీజులను సవరిస్తున్నాయి. జొమాటో 2023 ఆగస్టులో రూ. 2తో ఈ ఫీజును ప్రారంభించి, దశలవారీగా పెంచుకుంటూ వచ్చింది. మంగళవారం ట్రేడింగ్‌లో స్విగ్గీ షేర్లు 0.33 శాతం లాభంతో రూ. 273.40 వద్ద ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్నాయి. గత నెలలో ఈ స్టాక్ 10 శాతానికి పైగా నష్టపోయింది. మరోవైపు ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు తర్వాత జొమాటో షేర్లు 2 శాతం మేర లాభపడటం గమనార్హం.

## 30 రోజుల వ్యాలిడిటీకి మార్చాలి రాజ్యసభలో ఎంపి రాఘవ్‌ఛద్దా

**న్యూఢిల్లీ, మార్చి 24:** టెలికాం ప్లాన్‌లలో 28రోజుల ప్లాన్లవల్ల ఎక్కువ సార్లు రీఛార్జిచేయాల్సివస్తోందని, అందుకే టెల్కోలు 30 రోజుల వాలిడిటీ ప్యాక్‌లు తీసుకురావాలని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా రాజ్యసభలో లేవనెత్తారు. టెలికాం కంపెనీలు 28 రోజుల వ్యాలిడిటీతోనే ఎక్కువగా మంత్లీ ప్లాన్స్ తీసుకొస్తుండటం వల్ల ఏడాదికి వినియోగదారులు 13 సార్లు రీఛార్జ్ చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. 28 రోజుల వ్యవధితో ఉండే ప్లాన్స్ నిలిపివేసి 30 రోజుల వ్యాలిడిటీ ప్లాన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. టెలికాం ఆపరేటర్లకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.కస్టమర్లకు లబ్ధి చేకూర్చేలా వీలైనన్ని ఎక్కువ ప్లాన్లు 30 రోజుల వ్యవధితో తీసుకొచ్చేందుకు ప్లాన్ చేయాలని టెలికాం కంపెనీలకు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి జ్యోతిరాధిత్య సిందియా స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని కంపెనీలు ఒకటో, రెండో ఇలా 30 రోజుల వ్యవధితో తీసుకొచ్చినా మరిన్ని ప్లాన్స్ తీసుకురావాలని ఆదేశించారు. ఇక్కడ వన్ టైమ్ ప్లాన్, కస్టమ్ ప్లాన్, అన్ని 3 రకాల కేటగిరీల ప్లాన్స్ 30 రోజుల గడువుతో ఉండేలా తీసుకురావాలని కోరారు. ఇదే సమయంలో రాఘవ్ చద్దా డేటా పరిమితులపైనా కేంద్రాన్ని, టెలికాం కంపెనీల్ని ప్రశ్నించారు. చద్దా ప్రధానంగా వినియోగదారులు చెల్లించిన డబ్బులపై తీసుకున్న డేటా వృథా అవుతుందని ఇలా కాకుండా ఉండేందుకు 3 కొత్త డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం, టెలికాం కంపెనీల ముందు ఉంచారు. ఈ మేరకు రాజ్యసభలో వ్యాఖ్యానించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.